జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | ఆదివారం 25 జనవరి 2026 | సంపుటి: 18 | సంచిక: 320 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , మాఘ మాసము , ఉత్తరాయణము , శిశిర రుతువు, సూర్యోదయం : 06:45 AM , సూర్యాస్తమయం : 06:18 PM. దిన ఆనందాది యోగము : వర్ధమాన యోగము , ఫలితము: ఉద్యోగము దైవ దర్శనం తీర్థయాత్రలకు మంచిది

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## 31 నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు

**27న ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం ఏర్పాటు**

న్యూఢిల్లీ,జనవరి24 (ప్రజాజ్యోతి): పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలను పురస్కరించుకుని పరభుత్వం ఈనెల 27న అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసింది. పార్లమెంటు బ్జడెట్ సమావేశాలకు ముందు సంప్రదాయం ప్రకారం

మిగతా1 2లో..

## యధాతథంగా టీహబ్ కార్యాలయం

- ప్రభుత్వ కార్యాలయాల మార్చవద్దన్న సీఎం
- అమెరికా నుంచి సీఎస్‌కు రేవంత్ ఆదేశాలు

హైదరాబాద్,జనవరి24(ప్రజాజ్యోతి): టీహబ్‌ను స్టార్టప్‌ల కేంద్రంగానే కొనసాగించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఈ అంశంపై సీఎస్

మిగతా 2లో..

# అంతా అవాస్తవం..

## సింగరేణిపై దుష్ప్రచారం, కట్టుకథలు

- సైట్ విజిట్ నిబంధన గతంలో ఉన్నదే
- ఎవరి ప్రయోజనం కోసం.. ఎవరు చేస్తున్నారు?
- ఒకరు కథనం.. మరోకరు లేఖ.. ఇంకొకరు విచారణ
- వీరికి ఉన్న సబంధం ఏమిటో ప్రజలకు తెలియాలి
- సింగరేణిపై కిషన్ రెడ్డి విచారణను స్వాగతిస్తున్నాం
- సమగ్ర విచారణ జరగాలన్నదే తన అభిప్రాయం
- మీడియా సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి



హైదరాబాద్,జనవరి24(ప్రజాజ్యోతి): హైదరాబాద్, జనవరి 24: సింగరేణి పై జరుగుతున్న దుష్ప్రచారాన్ని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తీవ్రంగా ఖండించారు. సింగరేణి ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా కొందరు రాతలు రాస్తున్నారని, ఈ నినాదాల వెనుక ఎవరి ప్రయోజనాలు దాగున్నాయి? అంటూ ప్రశ్నలు సంధించారు. అతిపెద్ద ప్రభుత్వ రంగ సంస్థపై నిందలు మోపుతూ, కార్మికుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీస్తున్నారని డిప్యూటీ సీఎం ఆగ్రహించారు. శనివారం నాడు ప్రజాభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సింగరేణిపై కట్టుకథలు ప్రచారం

మిగతా 2లో..

## టెండర్లు రద్దు చేయడమంటే.. అవినీతి జరిగినట్లే

- అసలు విషయాలు భట్టి ఎందుకు దాస్తున్నారు
- సీఎం రేవంత్ బావమరిది విషయంలోనూ దాపరికాలు
- ఎక్స్ వేదికగా మండిపడ్డ బీఆర్ఎస్ నేత హరీష్ రావు



హైదరాబాద్,జనవరి24 (ప్రజాజ్యోతి): బొగ్గు కుంభకోణం విషయంలో అవినీతి ఆరోపణలు రావడంతో నైనీ టెండర్ రద్దు చేశారంటే, స్కాం జరిగినట్లేనని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి హరీష్‌రావు ఆరోపించారు. నైనీ వ్యవహారంలో మంత్రి భట్టి మసిబూసి మారేడు కాయ చేస్తున్నారని ఆరోపించారు. సింగరేణిలో సోలార్ స్కాం చేసిన ఆరోపణలపై

మిగతా 2లో..



## దేశవ్యాప్తంగా 18వ రోజ్‌గార్ మేళా

**61,000 మందికి నియామక పత్రాలు అందించిన మోడీ**

న్యూఢిల్లీ,జనవరి24 (ప్రజాజ్యోతి): దేశవ్యాప్తంగా శనివారం జరిగిన 18వ రోజ్‌గార్ మేళా కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ 61,000 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందించారు. కొత్తగా వివిధ శాఖల్లో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు వచ్చిన వారికి నియామక పత్రాలను మోదీ వర్చువల్‌గా అందజేశారు. ఈ కార్యక్రమాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా దేశవ్యాప్తంగా 45 కేంద్రాల నుంచి నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. మొత్తం నియామకాల్లో 49,200.. హోంమంత్రిత్వ శాఖ, పారామిలిటరీ దళాలకు సంబంధించినవని తెలిపారు. మహిళా కానిస్టేబుల్స్ భారీగా నియమితులవుతున్నారని, గత 11 సంవత్సరాల్లో ప్రభుత్వం

మిగతా 12లో..

## నైనీ బ్లాక్ టెండర్లపై విచారణ

రంగంలోకి దిగిన ఇద్దరు కేంద్ర బృందం సభ్యులు

హైదరాబాద్,జనవరి24(ప్రజాజ్యోతి): నైనీ బొగ్గు బ్లాక్ టెండర్ల వివాదంపై కేంద్ర ప్రభుత్వం దర్యాప్తు చేపట్టింది. కేంద్ర బొగ్గు

మిగతా 12లో..

## సింగరేణిపై శ్వేతపత్రం విడుదల చేయాలి



- కాంగ్రెస్, బీఆర్ఎస్ ఇద్దరూ దోపిడీ దారులే
- ఉమ్మడి ఏపీని మించి సింగరేణి గనుల దోపిడీ
- మీడియాతో కేంద్రమంత్రి బండి సంజయ్

హైదరాబాద్,జనవరి24 (ప్రజాజ్యోతి): కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కలిసి సింగరేణిని దోచుకుంటున్నాయని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఆరోపించారు. ఈ రెండు పార్టీలు ఇప్పుడు నీతులు వల్లిస్తున్నాయని

మిగతా 2లో..

## గణతంత్ర వేడుకల్లో తెలంగాణ ప్రత్యేకత

- పరేడ్‌లో ఒగ్గుడోలు ప్రదర్శనకు అనుమతి
- ఢిల్లీ వేదికగా ప్రాక్టీస్ చేస్తున్న కళాకారులు



న్యూఢిల్లీ,జనవరి24(ప్రజాజ్యోతి): దేశ రాజధాని ఢిల్లీలో ఈ ఏడాది జరిగే 77వ గణతంత్ర వేడుకుల్లో ఈసారి తెలంగాణ బిడ్డలు ప్రత్యేకంగా నిలవబోతున్నారు. రాష్ట్రపతి, ప్రధాని, ఇతర దేశాధిపతుల ముందు తెలంగాణకే సొంతమైన కళారూపాన్ని ప్రదర్శించనున్నారు. ఇప్పటి వరకు ఎన్నో కళారూపాలు రిపబ్లికే డేలో పాల్గొన్నా, తొలిసారి ఒగ్గుడోలు

మిగతా 12లో..

## అందరి బాగోతాలను బయటపెడతాం

- ఫోరెన్సిక్ ఆడిట్‌తో సిద్దిపేట, సిరిసిల్లల్లో అక్రమాల గుర్తింపు
- త్వరలో 31 జిల్లాల్లో కూడా ఫోరెన్సిక్ ఆడిట్
- ధరణి పోర్టల్ లోసుగుల వల్లే రిజిస్ట్రేషన్‌లలో అక్రమాలు
- జిల్లాల్లోని 35 మండలాల్లో 48 మందిపై క్రిమినల్ కేసులు
- ధరణి పోర్టల్ అక్రమాలపై ఉన్నతస్థాయి కమిటీ నివేదిక
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి

హైదరాబాద్,జనవరి24 (ప్రజాజ్యోతి): ధరణి పోర్టల్‌లోని లొసుగులను ఆసరాగా చేసుకొని ప్రభుత్వ భూములను కొల్లగొట్టినవారిని, రిజిస్ట్రేషన్‌ల చలానా సొమ్మును కాజేసినవారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.

మిగతా 12లో..



# జనసంద్రమైన జాతర

- మేడారం జాతరకు తరలుతున్న జనం
- తెలంగాణలో అతి ముఖ్యమైన జాతర
- కులమతాలకు అతీతంగా గిరిజన జాతర
- 50కోట్లతో భక్తుల కోసం స్నానఘట్టాల ఏర్పాటు
- మేడారం దర్శించిన మంత్రి పొన్నం ప్రభాకర్





ములుగు,జనవరి24(ప్రజాజ్యోతి): ములుగు జిల్లా మేడారం జాతరకు ప్రజలు తరలి వెళుతున్నారు. గద్దెలను దర్శించుకుని, అమ్మవారికి బంగారం సమర్పించుకోవడం ఆనవాయితీ. గిరిజన జాతర అయినప్పటికీ కులమతాలకు అతీతంగా అంతా ఇక్కడి రావడం ఆనవాయితీ. తెలంగాణ జతారలో కొన్ని మాత్రమే ప్రముఖంగా కనిపిస్తాయి. సమ్మక్క సారక్క జాతర అనేది ములుగు జిల్లా తాడ్వాయి మండలానికి చెందిన మేడారంలో జరిగే ఒక గిరిజన జాతర. ఈ జాతర తెలంగాణ రాష్ట్ర పండుగగా గుర్తింపు పొందింది. వివిధ రాష్ట్రాల నుంచి పది కోట్ల మందికి పైగా హాజరవుతారని అంచనా. ములుగు జిల్లా కేంద్రం నుండి 44 కిలోమీటర్ల దూరంలో తాడ్వాయి మండలంలో ఉన్న మారుమూల అటవీ ప్రాంతమైన మేడారంలో దట్టమైన అడవులు, కొండ కోనల మధ్య ఈ చారిత్రాత్మకమైన జాతర

మిగతా 12లో..

## బండి, ధర్మపురిలకు కేటీఆర్ లీగల్ నోటీసులు

**పరువు తీసినందుకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్**

హైదరాబాద్,జనవరి24 (ప్రజాజ్యోతి): కేంద్ర మంత్రి బండి సంజయ్, ఎంపీ ధర్మపురి అర్వింద్‌కు బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ లీగల్ నోటీసులు పంపించారు. తనపై, తన కుటుంబంపై నిరాధారమైన, పరువు నష్టం

మిగతా 12లో..

## మున్సిపల్ ఎన్నికలకు బీఆర్ఎస్ ఇన్‌ఛార్జ్‌లు

**మున్సిపాలిటీల వారీగా సమన్వయకర్తల నియామకం**

హైదరాబాద్,జనవరి24 (ప్రజాజ్యోతి): పురపాలక ఎన్నికల కోసం బిఆర్ఎస్ ఇన్‌ఛార్జిలను నియమించింది. త్వరలో ఎన్నికలు జరగనున్న కార్పొరేషన్లు, మున్సిపాలిటీల వారీగా సమన్వయకర్తల జాబితాను ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విడుదల చేశారు.రాష్ట్ర

మిగతా 12లో..

## నాంపల్లి ఫర్నీచర్ షాపులో అగ్నిప్రమాదం

- తక్షణమే మంటలను ఆర్పిన అగ్నిమాపక సిబ్బంది
- భారీగా పొగ, మంటలు చెలరేగడంతో ట్రాఫిక్ జామ్
- నుమాయిష్‌కు రాకండి: సజ్జనార్ సూచన



హైదరాబాద్,జనవరి24: హైదరాబాద్ నగరంలోని రద్దీ ప్రాంతమైన నాంపల్లిలో శనివారం భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఒక ఫర్నిచర్ షోరూమ్‌లో ఒక్కసారిగా చెలరేగిన మంటలు నిమిషాల వ్యవధిలోనే భవనం మొత్తానికి వ్యాపించాయి. దీంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. నాంపల్లి ప్రధాన రహదారిపై ఉన్న ఒక నాలుగు అంతస్తుల కమర్షియల్ భవనంలో ఈ ప్రమాదం సంభవించింది. భవనం కింద ఉన్న సెల్లార్‌లోని హోల్‌సేల్ ఫర్నిచర్ షాపులో మొదట మంటలు ప్రారంభమయ్యాయి. లోపల ఫర్నిచర్ సామాగ్రి అధికంగా ఉండటంతో మంటలు వేగంగా పై

మిగతా 12లో..

# సంపాదకీయం

## తల్లిదండ్రులూ.. తస్మాత్ జాగ్రత్త !

భారతీయ విద్యావిధానం మనిషి మేధావిని భాషించేలా..ప్రపంచాన్ని శాసించేలా ఉండేది. అన్నిరంగాల్లో విద్యార్థులను ఆరితేరేలా చేసే మన విద్యావిధానం పాతపడి పోయింది. ఎందుకంటే దానిని పాతరేశారు. బ్రిటిషర్ల హయాంలో మెకాలే విద్యావిధానంతో మన విద్యావ్యవస్థ భ్రష్టుపట్టిపోయింది. అందుకే సమాజం లో నైపుణ్యత, నాణ్యత లేని విద్యను గడిస్తున్న విద్యార్థులు కోకొల్లలుగా పుట్టుకు వస్తున్నారు. వారికి నైపుణ్యాలు లేక ఎక్కడా రాణించడం లేదు. ఒళ్లు వంచి పనిచేసేందుకు ముందుకు రావడం లేదు. దీంతో మనదేశంలో కోటళల్లో నిరుద్యోగులు పెరిగి పోతున్నారు. వ్యవసాయం, దాని అనుబంధ రంగాల్లో అవకాశాలు దండిగా ఉన్నా..బిటెక్, ఎంటెక్‌లు చదివిన వారంతా ఇలాంటి పనులకు రాలేకపోతున్నారు. చదువు వేరు వృత్తి వేరు అన్న విధంగా ఆలోచించే ధోరణి కానరావడం లేదు. భారతీయుల మేధస్సు అమోఘం, అద్భుత మని ప్రపంచం ఎప్పుడో గుర్తించింది. ఇప్పటికీ విదేశాల్లో రాణిస్తున్నది కూడా మనవారే. ముఖ్యంగా ఇంగ్లీష్, మ్యాథ్, సైన్స్ తదితర రంగాల్లో అద్భుత ప్రదర్శనను కనబరుస్తున్నాం. అయితే ఈ దిశగా మానవనరులను అభివృద్ధి చేసుకునేలా విద్యావిధానం రావడం లేదు. సమాజంలో విలువలు పడిపోవడానికి, యువతలో నైపుణ్యాలు లేకపోవడం కూడా విద్యావిధాన లోపంగానే గుర్తించాలి. అత్యాధునిక ఫోన్లు, ఇంటర్నెట్, సోషల్ మీడియా ప్రభావంతో విద్యార్థుల్లో నైపుణ్యత కొరవడింది. ప్రతిదానికి గూగుల్‌లో వెతికేస్తున్నారు. అలాగే గంటలతరబడి సెల్ ఫోన్లకు అతుక్కు పోతున్నారు. అలవాట్లో భాగంగా యువత పోర్న్ వీడియోలు తిలకి స్తున్నారు. జూదాలకు బానిసలు అవుతున్నారు. అర్థాంతరంగా తనువులు చాలిస్తున్నారు. నిజానికి ఇదో సామాజిక రుగ్మత. దీనిని మార్చాలంటే అక్షరాభ్యాసం నుంచే క్రమశిక్షణ అలవర్చాలి. విద్యారంగాన్ని బలోపేతం చేయాలి. విలువలతో కూడిన విద్యను నేర్పాలి. లేకుంటే మరింతగా సమాజం దెబ్బతినగలదు. ఎందుకంటే ప్రస్తుతం పిల్లలంతా సెల్ ఫోన్లకు అలవాటు పడ్డారు. చిన్న పిల్లవాడిని బుజ్జగించడానికి, అన్నం పెట్టడానికి కూడా సెల్ ఫోన్ వాడేస్తున్నాం. దీంతో పిల్లల్లో మానసిక పరిపక్వత లోపించి, తరగతి గదిలో పరధ్యానంగా వుండిపోతున్నారు. ఆటస్థలంలోనూ నిశ్శబ్దంగా వుంటున్నారు. చురుకుగా, రాటులేదలే కపోతున్నారు. పాఠాలు ఇప్పుడు చాలా చోట్ల స్క్రీన్ల మీద చెబుతు న్నారు. పిల్లలు వీటిని చూస్తూ టీచర్ల వైపు చూడ్డమే మానేశారు. వారితో సంభాషించడం లేదు. పరస్పర అవగాహన లోపిస్తోంది. దీంతో పిల్లలు టీచర్లు ఒకరికి ఒకరు దూరమైపోతున్నారు. తీరిక సమయాల్లో పిల్లలు వాళ్లలో వాళ్లు కూడా మాట్లాడు కోవడం మానేస్తున్నారు. ఇప్పటి పిల్లలది ఏదో ఒక కొత్త లోకమనిపిస్తోంది. మన కుర్రకారు యవ్వనమంతా అశాంతి, చిరాకు, ఆందోళన, ఒంటరి తనాలతో నిండిపోతోంది. తరగతి గది, బడి వాతావరణమంతా యాంత్రికంగా మారింది. పుస్తకాలూ చదవకుండా, గ్రంథపఠనం లేకుండా, పరిసరాల పై అవగాహన లకుండా, చుట్టూ ఏం జరుగుతుందో తెలియకుండా చదివేసి పట్టాలు పుచ్చుకుంటున్నారు. మన తినే అన్నం ఏ ధాన్యం ద్వారా వస్తుందో కూడా తెలియడం లేదు. పాలు ఎలా వస్తాయో తెలియడం లేదు. సెల్‌ఫోన్ పిచ్చిలో పడి మనిషికి మనిషికీ మధ్య అనుబంధాన్ని కోల్పోతున్నారు. నిజానికీ దేశంలోని పిల్లలందరికీ విజ్ఞానం దక్కాలి. వాళ్ల సామర్థ్యాలన్నీ వెలికి రావాలి. వారి మేధస్సుకు పదును పెట్టాలి. ఇవన్నీ కూడా పాఠశాలలో బోధనా తీరుతో..అదికూడా మన ప్రాచీన పద్ధతుల ద్వారానే సాధ్యం అవుతుంది. దీనికి ప్రభుత్వాలదే ప్రధాన బాధ్యత. పాలకుల ఓటు బ్యాంక్ రాజకీయాలకు విద్యావ్యవస్థ బలయిపోతోంది. చిన్ననాటి నుంచే కులాల కుంపట్లను రాజేస్తున్నాం. ఇక కులరహిత సమాజం ఎక్కడ పోతుందన్న ఆలోచన చేయడం లేదు. మనం మన పిల్లలకు కావలసిందంతా ఇస్తున్నామనుకుంటున్నాం. విస్తృత ప్రపంచాన్ని వారి ముందు తెరిచి పెడుతున్నామనుకుంటున్నాం.కానీ అది ఎలాంటి విపరిణామాలకు దారితీస్తున్నదో గ్రహిచడం లేదు. నగరాల్లో ఉన్న సెంట్రల్ సిలబస్, కేంబ్రిడ్జ్ వంటి స్కూళ్లతో పోల్చుకుంటే ఇప్పటికీ గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకే కొంత జనరలం నాలెడ్జ్ అబ్బుతోంది. సెల్‌ఫోన్ కారణంగా మన పిల్లలు మానసిక రుగ్మతకు లోనవుతున్నారు. దీనికితోడు పిజ్జాలు, బర్గర్లు, చిప్స్, కూల్ డ్రింక్స్ లాంటి చెత్త తిండి వల్ల ఊబకాయం పెరిగి అనేక రకాల రోగాలు చేరుతున్నాయి. టీనేజర్లలో ఆత్మహత్యా ప్రయత్నాలు పెరిగాయి. ఒక అధ్యయనం ప్రకారం ప్రతి ముగ్గురు బిడ్డల్లో ఒకరికి కంటి సమస్య తలెత్తు తోంది. ఒకరకంగా ఇదంతా మనం తెచ్చిపెట్టుకున్న సమస్య. ఎక్కువ కాలం ఫోన్లపై గడపడం, బ్లూ లైట్లు, నిద్ర లేమి, ఆటల కొరత ఇవన్నీ మనం కోరి తెచ్చుకొన్న ఉపద్రవాలు. కంటి జబ్బులతో ఇది ఆగడం లేదు. ఈ ఫోన్ల పుణ్యమా అని మన పిల్లలు డ్రగ్స్ బారిన పడుతున్నారు. హింసాత్మకంగా మారుతున్నారు. పోర్న్ వీడియోలకు బానిసలవుతున్నారు. వారి ప్రవర్తనలో తీవ్రమైన మార్పులొస్తున్నాయి. బస్సుల్లో, రైళ్లలో ప్రయాణించే మన చంటిపిల్లలు కూడా ఫోన్లకు అతుక్కుపోతున్నారు. కిటికీ లోంచి బయటికి చూడ్డం లేదు. అక్కడ వారికే కొత్త లోకమూ కనపడ్డం లేదు. విచిత్రంగా పసిబిడ్డలకు కూడా ప్రపంచం మూసుకుపోతోంది. ఇంతకంటే విషాదం మరోటి ఉండదు. కోవిడ్ రోజుల్లో మనం చెప్పిన ఆన్‌లైన్ పాఠాలు కూడా వారిని మరింతగా ఫోన్లకు బానిసల్ని చేశాయి. మనకు తెలియకుండానే మన పిల్లలు మానసికంగా బలహీనులై పోయారు. టెక్నాలజీ ఏదో గొప్పదనీ, దీన్ని చిన్నప్పటి నుంచే పిల్లలకందించాలనీ మనమనుకుంటే అది పిల్లల్ని బడికి, కుటుంబానికి, చివరకు స్వతంత్ర ఆలోచనలకు కూడా దూరం చేసింది. ఇప్పుడు కోవిడ్ లేదు. అయినా సెల్ ఫోన్ల జాడ్యం మాత్రం కొనసాగుతోంది. దీనికి దూరం చేయడం కోసం పిల్లల్లో మానసిక పరివర్తనకు అవసరమైన చర్యలు తీసుకోవాలి. సమతు ఆహారం ఇవ్వాలి. వ్యాయామం, నడకను ప్రోత్సహించాలి. ఇలా మనమంతా మన ప్రాచీన అలవాట్లను ముందుకు తెచ్చుకుంటే తప్ప మనుగడ సాగించడం కష్టం. తల్లిదండ్రులు ఈ బిజీ లైఫ్‌లో పిల్లల మనుగుడ గురించి ఆలోచించడం లేదు. ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. పాఠశాలల్లో వ్యాపారధోరణి పెరిగింది. అందుకే మనమే మారాలి. పిల్లల కోసం సమయం కేటాయించాలి. ఇంటినుంచే మార్పు రావాలి.

## యధాతథంగా టీహబ్ కార్యాలయం

మొదటిపేజీ తరువాయి..

రామకృష్ణారావుకు అమెరికా నుంచి ఫోన్ చేసి సీఎం మాట్లాడారు. అద్దె భవనాల్లోని ప్రభుత్వ కార్యాలయాలను టీహబ్‌కు మారుస్తున్నారనే వార్తలను ఖండించారు. టీహబ్‌లో ఇతర ఆఫీసులు ఉండకూడదని ఆదేశించారు. అలాంటి ఆలోచనలు అధికారులు విరమించుకోవాల న్నారు. అద్దె భవనాల్లోని ప్రభుత్వ ఆఫీసులను ఇతర ప్రభుత్వ భవనాల్లోకి మార్చాలని సీఎం సూచించారు. టీ హబ్ ను స్టార్టప్ కేంద్రంగా కొనసాగించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆఫీసులను టీ హబ్‌కు మారుస్తున్నట్లు వస్తున్న వార్తలపై ముఖ్యమంత్రి స్పందించారు. అమెరికా పర్యటనలో ఉన్న రేవంత్ రెడ్డి.. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావుకు ఫోన్ చేసి మాట్లాడారు. అద్దె భవనాల్లో ఉన్న ప్రభుత్వ ఆఫీసులను అందుబాటులో ఉన్న ఇతర ప్రభుత్వ భవనాలకు మార్చాలని సూచించారు.

# అంతా అవాస్తవం..

మొదటిపేజీ తరువాయి..

చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ ప్రభుత్వంపై కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. 'ఒకరు కథనం రాశారు, మరొకరు లేఖ రాశారు, ఇంకొకరు విచారణకు ఆదేశించారు, ఈ ముగ్గురికీ ఉన్న సంబంధం ఏంటి' అని డిప్యూటీ సీఎం ప్రశ్నించారు. సింగరేణి అటానమస్ సంస్థ అని, అన్ని నిర్ణయాలు వారే తీసుకుంటారని భట్టి తెలిపారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి రావడం, విచారణ జరిపించడాన్న స్వాగతిస్తున్నామని చెప్పారు. సింగరేణిలో తాను వచ్చాకే సైట్ విజిట్ నిబంధన వచ్చిందని ప్రచారం చేస్తున్నారని, నిజాలు బయటకు రావాలని, ప్రజలకు తెలియాలని చెప్పుకొచ్చారు. 2018లోనే సైట్ విజిట్ నిబంధనను కోల్ ఇండియా తీసుకొచ్చిందని, 2021లో ఎన్‌ఎమ్‌డీసీ కూడా అమలు చేసిందని డిప్యూటీ సీఎం వెల్లడించారు. 2023లో సింగరేణిలోనూ సైట్ విజిట్ కండీషన్ అమల్లోకి వచ్చిందని, సీఎమ్‌పీడీఐ డాక్యుమెంట్‌లో సైట్ విజిట్ తప్పనిసరని ఉందని చెప్పారు. 2018, 2021లో డిప్యూటీ సీఎం భట్టి లేదని, కాంగ్రెస్ లేదని ఆయన గుర్తు చేశారు. దేశంలోని పలు కేంద్ర, రాష్ట్ర సంస్థలు సైట్ విజిట్ అమలు చేస్తున్నాయన్నారు. రైల్వే, హిందుస్థాన్ కాపర్స్, గుజరాత్ ఇండస్ట్రీస్ పవర్ కంపెనీ, మహారాష్ట్ర ప్రభుత్వ టెండర్లలోనూ ఈ నిబంధన ఉందని భట్టి పేర్కొన్నారు. సైట్ విజిట్ ఎక్కడా లేదన్నట్టు దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. దురుద్దేశంతో రాసిన ఓ కథనం ఆధారంగా ఒక నేత లేఖ రాశారని, అపోహలు పెరుగుతాయని వెంటనే టెండర్లు రద్దు చేశామని భట్టి తెలిపారు. నైనీ కోల్ బ్లాక్‌లకు బీఆర్ఎస్ హయాంలోనే టెండర్లు పిలిచారని, దేశంలో ఏ మైనింగ్ యాక్టివిటీలోనూ డీజిల్ సప్లయ్ చేసే పరిస్థితి లేదని చెప్పారు. 2022లో నైనీ బ్లాక్ టెండర్లలో డీజిల్ విధానం మార్చారని వెల్లడించారు. సింగరేణి 25 టెండర్లలో 20 బీఆర్ఎస్ హయాంలోనే జరిగాయని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 5 టెండర్లే జరిగాయని ఉపముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఇప్పటివరకు కాంగ్రెస్‌కు సంబంధించిన ఎవరికీ టెండర్లు రాలేదని అన్నారు. సృజన్‌రెడ్డితో సీఎంకు సంబంధాలున్నాయన్న వార్తల్లో నిజం లేదన్నారు. సృజన్‌రెడ్డి కంపెనీ శోధ కన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ అని, ఎండీ దీప్తి రెడ్డి కందాల కూతురు అని, సృజన్‌రెడ్డి బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే అల్లుడని భట్టి వివరించారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావుకు అసలు ఏం కావాలని, కేంద్రానికి ఎందుకు లేఖలు రాస్తున్నారని ఉపముఖ్యమంత్రి ప్రశ్నించారు. 2014 నుంచి ఇప్పటివరకు జరిగిన అన్ని టెండర్లపై విచారణ జరపాలని తనకు లేఖ రాయాలన్నారు. తాడిచర్ల నుంచి నైనీ వరకు అన్నింటిపై దర్యాప్తు చేద్దామని అన్నారు. సీఎం రేవంత్ రాగానే చర్చించి విచారణకు ఆదేశిస్తామని చెప్పారు. తాను ఆస్తులు కూడబెట్టుకోవడానికి రాజకీయాల్లో రాలేదని, బొగ్గు బావుల్లో ఏ రాబందులను వాలనివ్వనని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. తెలంగాణకు ఆత్మగా ఉన్న సింగరేణిపై కొన్ని కట్టుకథలు వస్తున్నాయని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆరోపించారు. సింగరేణి ఉద్యోగుల మానసిక స్థైర్యాన్ని దెబ్బతీసేందుకు యత్నిస్తున్నారని విమర్శించారు. సింగరేణిలో మొత్తం 25 కాంట్రాక్టులు జరిగితే.. 20 టెండర్లు బీఆర్ఎస్ హయాంలోనే జరిగాయని మంత్రి వివరించారు. తెలంగాణ కు ఆత్మ సింగరేణి అని అన్నారు. అలాంటి సింగరేణిపై కట్టుకథలు.. కొన్ని లేఖలు.. కొన్ని రివ్యూ లు వచ్చాయని మండిపడ్డారు. 42 వేల మంది సింగరేణి ఉద్యోగుల.. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు 20 వేల మంది నీ మానసికంగా దెబ్బతీసేలా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధానంగా పెట్టుబడులు రాకుండా.. కట్టుకథల విషపు రాతలు.. తొలిపలుకు రాతలు.. తప్పుడు ప్రచారం.. రాష్ట్ర ప్రభుత్వం పై కావాలని కథనాలు రాస్తున్నారు. రోజుకో కథ వండి వారిస్తున్నారని భట్టి ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా సింగరేణికి సంబంధించిన ఆస్తుల్ని కాపాడాల్సినటువంటి వ్యక్తిగా వీటన్నింటిని చూస్తూ ఉంటే ఏ రాబందులు ఏ గద్దలు ఏ దోపిడి దారుల ప్రయోజనాల కోసమో ఈ కథనాలన్నీ వస్తున్నట్లుగా కనిపిస్తుందన్నారు. ఇటువంటి రాతలతో తెలంగాణకు సంబంధించినటువంటి అతి పెద్ద ప్రభుత్వ రంగ సంస్థ పైన నిందలు మోపే క్రమంలో ఈ రాష్ట్రానికి సింగరేణికి నష్టం చేస్తున్నారన్న సంగతి మర్చిపోవద్దని గుర్తు చేశారు. సింగరేణి నిర్ణయం మంత్రుల దగ్గరికి రాదు.. అటానమస్ సంస్థ ఇది. మంత్రి మండలి దగ్గరకు కూడా రాదు.. ఇంగితం ఉన్న.. విజ్ఞానం ఉన్న వారు ఇలా రాయరు అని తెలిపారు. పారదర్శకంగా ఉండాలి అనుకోవడమే కాదు.. పారదర్శకంగా ఉండాలి అని వెంటనే టెండర్ రద్దు చేయాలి అని చెప్పానని అన్నారు. హరీష్ లేఖ రాయడం.. కిషన్ రెడ్డి విచారణ చేపట్టడం.. మంచిది అయ్యిందన్నారు. కిషన్ రెడ్డి చర్యలను స్వాగతిస్తున్నానని తెలిపారు. రాష్ట్ర ప్రయోజనాలు ముఖ్యం.. అడ్డగోలుగా ప్రచారం చేసే వాళ్ల బతుకు బయట పడాలని అనుకున్నానని అన్నారు.గత డాక్యుమెంట్ల ఆధారంగానే సింగరేణి టెండర్లు పిలిచింది.. నిజం ఇలా ఉంటే.. భట్టి విక్రమార్క చేసినట్టుగా కథనాన్ని వండి వార్చారని మండిపడ్డారు.

## టెండర్లు రద్దు చేయడమంటే.. అవినీతి జరిగినట్లే

మొదటిపేజీ తరువాయి..

మౌనం ఎందుకు వహిస్తున్నారని ఆరోపించారు. శనివారం హరీష్‌రావు ఎక్స్ వేదికగా స్పందించారు. రేవంత్ రెడ్డి బావమరిది కోసమే ఈ తతంగమంతానని విమర్శించారు. బొగ్గు కుంభకోణంలో అవినీతి జరగలేదని సూటిగా చెప్పలేక, విషయాలను పక్కదారి పట్టించే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. నైనీ టెండర్ రద్దు చేయడమే అవినీతికి నిదర్శనమని, అదే తరహాలో పిలిచిన మిగిలిన టెండర్లను ఎందుకు రద్దు చేయడం లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బొగ్గు కుంభకోణంలో అవినీతి జరగలేదని చెప్పకుండా బీటింగ్ అరౌండ్ ద బుష్ లా ఏదో చెప్పి, మసిబూసి మారేడు కాయ చేసారు. మీరెన్ని సాకులు చెప్పినా మీ కాంగ్రెస్ పాలనలో బొగ్గు కుంభకోణం జరిగింది నిజం.

అందులో రేవంత్ రెడ్డి బామ్మర్ది రింగ్ మెన్ గా పాత్ర పోషించింది నిజం. నేను సూటిగా అడుగుతున్నా. ఏ స్కాం జరగకుంటే నైనీ టెండర్లను రద్దు చేస్తున్నట్లు ఎందుకు ప్రకటించారు?నిన్న బయటపెట్టిన మరో కుంభకోణం.. సోలార్ పవర్ స్కాం గురించి ఎందుకు ఒక్క మాట కూడా ప్రెస్ మీట్ లో మాట్లాడలేదని నిలదీశారు. నైనీని రద్దు చేసినట్లే మిగతా అన్ని టెండర్లను ఎందుకు రద్దు చేయడం లేదు? సైట్ విజిట్ సర్టిఫికేట్ నిబంధనను బిఆర్ఎస్ మీద నెట్టే ప్రయత్నం చేయడం వల్ల నిజాలు అబద్దాలు అయిపోవు. జరిగిన స్కాంలు, స్కీంలుగా మారిపోవని స్పష్టం చేశారు. సైట్ విజిట్ నిబంధనను 2018లోనే మొదలైందని చెప్పి, దానికి కేంద్ర ప్రభుత్వ సంస్థలను ఉదాహరణలుగా చెప్పి ఏం చెప్పదలుచుకున్నారు? అది తప్పు కాకుంటే నైనీ ఎందుకు రద్దు చేసినట్లు? ఇదే సైట్ విజిట్ విధానం సింగరేణిలో కూడా అమలు చేసామని ఇప్పటికైనా ఒప్పుకున్నందుకు ధన్యవాదాలని అన్నారు. భట్టి గారూ. మీరంటే నాకు చాలా గౌరవం. ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తిపై విచారణ జరగాలంటే సిట్టింగ్ జడ్జీ లేదా కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన సీబీఐ మాత్రమే చేయగలవు అన్న ఉద్దేశ్యంతోనే లేఖ రాసాను. మీరు నిజంగా రేవంత్ రెడ్డి, అతని బావమరిది కుంభకోణం మీద నిష్పక్షపాతంగా విచారణ జరిపిస్తాను అని హామీ ఇస్తే మీకూ లేఖ రాయడానికి సిద్ధమని హరీష్‌రావు స్పష్టం చేశారు.

# సింగరేణిపై శ్వేతపత్రం విడుదల చేయాలి

మొదటిపేజీ తరువాయి..

మండిపడ్డారు. గతంలో కేసీఆర్ కుటుంబమే సింగరేణిని దోచుకుందని ఆరోపించారు. శనివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన.. మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు. 2014 నుంచి ఇప్పటివరకు సింగరేణిలో గనుల కేటాయింపు, జరిగిన దోపిడీపై శ్వేతపత్రం విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణలో జరిగిన దోపిడీపై మాట్లాడుతుంటే.. గుజరాత్‌ను ఎందుకు లాగుతున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో మంత్రులు, దళారులు దోచుకుంటున్నారని ఆరోపించారు. అందుకే ఒకరి అవినీతిపై మరొకరు ఆరోపణలు చేసుకుంటున్నారని విమర్శించారు. కాంగ్రెస్ అవినీతిపై బీఆర్ఎస్ లేఖ రాస్తే.. బీఆర్ఎస్ అవినీతిపై కూడా విచారణ జరుపుదామా? అని మంత్రి మల్లు భట్టి విక్రమార్క చెబుతున్నారని ప్రస్తావించారు. సింగరేణిలో రెండు పార్టీలు దోచుకున్న దోపిడీపై విచారణ జరపాలని బండి సంజయ్ కుమార్ డిమాండ్ చేశారు. సింగరేణి కార్మికులు పోరాటాలు చేసి తెలంగాణ సాధించుకుంటే.. ఉమ్మడి రాష్ట్రంలో కంటే ఎక్కువ గనుల దోపిడీ ఇప్పుడు కొనసాగుతోందని ఆరోపించారు. సింగరేణిపై ఆరోపణలు, ప్రత్యారోపణలతో టైంపాస్ చేయొద్దని బండి అన్నారు. సింగరేణి అవకతవకలకు సంబంధించిన రికార్డులన్నీ వెంటనే సీజ్ చేయాలని కోరారు. లేనిపక్షంలో అవి తారుమారు చేసే ప్రమాదముందని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే సింగరేణికి చెల్లించాల్సిన రూ.42 వేల కోట్లు తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. 'కేసీఆర్ పాలనలో సింగరేణిని దోచుకుంది ఆయన కుటుంబమేనని బండి సంజయ్ విమర్శించారు. ఆ సొమ్ముతోనే బీఆర్ఎస్‌ను ఇన్నాళ్లూ నడిపించారని ఆరోపించారు. 'రూ.42 వేల కోట్ల సింగరేణి సొమ్మును రాష్ట్ర ప్రభుత్వం దోచుకుంది. సింగరేణిని అప్పుల పాల్జేసింది. ఎన్నికలకు ముందు సింగరేణిని లాభాల్లోకి తెస్తామంటారు. అధికారంలోకి వచ్చాక ఆ సొమ్మునంతా దారి మళ్లించడం పరిపాటైంది. సింగరేణి ప్రజలు, కార్మికులు రెండు పార్టీల తీరును చూసి

# అందరి బాగోతాలను బయటపెడతాం

మొదటిపేజీ తరువాయి..

ధరణి పోర్టల్‌ను అడ్డుపెట్టుకొని గత ప్రభుత్వంలోని పెద్దలు ప్రభుత్వ భూములను కాజేశారని, దీనిపై సిద్దిపేట, సిరిసిల్ల జిల్లాల్లో కేంద్ర ప్రభుత్వ అనుబంధ సంస్థతో పైలట్ కింద ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహించడం జరిగిందని ఇందులో అనేక అవినీతి అక్రమాలు జరిగినట్లు ప్రాథమిక నివేదికలో స్పష్టమైందని ఆయన తెలిపారు.ఈ ఫోరెన్సిక్ నివేదికను పరిశీలించిన తర్వాత మిగిలిన 31 జిల్లాల్లో కూడా ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహిస్తామని ప్రకటించారు. శనివారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో ధరణి పోర్టల్‌ను అడ్డుపెట్టుకొని అక్రమాలకు పాల్పడిన సంఘటనలపై ఏర్పాటు చేసిన ఉన్నతస్థాయి కమిటీతో మంత్రి పొంగులేటి సమావేశం నిర్వహించారు. విచారణలో ఎదురైన అంశాలు,ఎవరి పాత్ర ఎంత? తెరవెనుక ఎవరైనా ఉన్నారా? రెవెన్యూ అధికారుల పాత్ర ఏమైనా ఉందా? వంటి అంశాలపై కమిటీ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. కమిటీ ప్రాథమిక నివేదికను పరిశీలించి మరికొన్ని సలహాలు సూచనలు చేస్తూ మరింత లోతైన విచారణ జరిపి తుది నివేదికను సమర్పించాలని సూచించారు. ధరణి పోర్టల్ ప్రారంభమైనప్పటినుంచి 35వేల లావాదేవీలు జరిగాయని ఇందులో ప్రాథమికంగా 4,848 లావాదేవీల్లో లోటుపాట్లు జరిగినట్లు గుర్తించడం జరిగిందని అయితే విచారణ తర్వాత 1109 డాక్యుమెంట్లకు సంబంధించి సుమారు నాలుగు కోట్ల రూపాయిలు ప్రభుత్వానికి చెల్లింపు జరగలేదని కమిటీ సభ్యులు మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆనాటి ప్రభుత్వం అనాలోచితంగా ఎలాంటి ముందుచూపు లేకుండా ఒక కుట్రపూరితంగా తీసుకువచ్చిన ధరణి పోర్టల్ లోని లొసుగులను ఆసరాగా చేసుకొని కొంతమంది అక్రమాలకు పాల్పడితే భూభారతి పోర్టల్ ద్వారా ఆడిట్ నిర్వహించి అక్రమాలను గుర్తించి తక్షణమే ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేసి విచారణ చేపట్టామని తెలిపారు. ఇందుకు సంబంధించి తొమ్మిది జిల్లాల్లోని 35 మండలాల్లో అక్రమాలకు పాల్పడిన 48 మందిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. వాస్తవ పరిస్థితి ఇలా ఉంటే ప్రతిపక్షంలో ఉన్న ఓ నాయకుడు వెయ్యి కోట్ల అవినీతి అని, మరో నాయకుడు పదివేల కోట్లు అని ఇంకొక్కరు భూభారతి పోర్టల్ అవినీతిమయమని నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని విమర్శించారు. ఇదిలావుంటే ఇప్పటికే మొదటి విడతలో నాలుగు వేల మంది శిక్షణ పొందిన సర్వేయర్లకు లైసెన్స్‌లు జారీ చేయగా ఆదివారం నాడు ఖమ్మం జిల్లా కలెక్టరేట్ లో మరో రెండు వేల మందికి లైసెన్స్‌లు జారీ చేయనున్నట్లు వెల్లడించారు. ఈ లైసెన్స్‌డ్ సర్వేయర్లతో రాష్ట్రంలో నక్షా లేని 373 గ్రామాల్లో రీసర్వే నిర్వహిస్తామని తెలిపారు.

## 31 నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు

మొదటిపేజీ తరువాయి..

అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహిస్తున్నట్టు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి 27వ తేదీన పార్లమెంట్‌లోని మెయిన్ కమిటీ రూమ్‌లో ఉదయం 11 గంటలకు సమావేశం ఉంటుందని అన్నారు. బడ్జెట్ సమావేశాల్లో చేపట్టనున్న లెజిస్లేటివ్, ఇతర అంశాలపై ఈ సమావేశంలో చర్చిస్తారు. జనవరి 28న ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగించడంతో పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు ప్రారంభమవుతాయి. జనవరి 28తో ప్రారంభమయ్యే తొలి విడత బడ్జెట్ సమావేశాలు ఫిబ్రవరి 13న ముగుస్తాయి. రెండో విడత బడ్జెట్ సమావేశాలు మార్చి 9న తిరిగి ప్రారంభమై ఏప్రిల్ 2న ముగుస్తాయి. ఫిబ్రవరి 1వ తేదీ ఆదివారంనాడు కేంద్ర బడ్జెట్



2026-27ను ఉభయసభల్లోనూ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెడతారు. సీతారామన్ వరుసగా ప్రవేశపెడుతున్న తొమ్మిదవ బడ్జెట్ ఇది. ఫిబ్రవరి 2 నుంచి 4వ తేదీ వరకూ రాష్ట్రపతి బడ్జెట్ ప్రసంగంపై ధన్యవాద తీర్మానం ఉంటుంది. దీనితో పాటు వికసిత్ భారత్ శిక్షా అధిష్టాన్ బిల్లు-2025, ది సెక్యూరిటీస్ మార్కెట్ కోడ్-2025, రాజ్యాంగ (129వ సవరణ) బిల్లు-2024పై సభలో చర్చ ఉంటుంది. ఈ బిల్లులను తదుపరి పరిశీలన కోసం పార్లమెంటరీ స్థాయీ సంఘానికి లేదా సెలెక్ట్ కమిటీలకు పంపనున్నారు. కాగా, గత శీతాకాల సమావేశాల్లో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో కేంద్రం తీసుకువచ్చిన వికసిత్ భారత్-గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవికా మిషన్(గ్రామీణ్) చట్టంపైనా పార్లమెంటులో చర్చ జరిగే అవకాశం ఉంది. ప్రభుత్వం చేసిన ఈ మార్పుపై కాంగ్రెస్ విమర్శలు గుప్పించడంతో పాటు కొత్త చట్టానికి వ్యతిరేకంగా దేశవ్యాప్త ప్రచారం సాగిస్తోంది.

తెలంగాణ ప్రభుత్వం
కలెక్టరు కార్యాలయము, నిర్మల్
రెవెన్యూ (భూసేకరణ) శాఖ
ఫారం -VII
(చూడుము సబ్ రూల్-౧, రూల్-25(1) సెక్షన్ 19(1) చట్టం 30/2013)
రూఢీ ప్రకటన

జిల్లా కలెక్టర్, నిర్మల్ ఉత్తర్వు నెం.జి1/319/2022 తేది: 31-12-2025
స్పెషల్ డిప్యూటీ కలెక్టరు (ఎల్.ఏ) ఉత్తర్వు నెం.ఎల్ఏ/సి/43/2025 తేది: 18-12-2025
గెజిట్ నెం. 14/2025 తేది: 31-12-2025

భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టం, 2013 (చట్టం 30/2013) సెక్షన్ 19(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 25(1) ప్రకారం నిర్మల్ జిల్లా నిర్మల్ (రూరల్) మండలం మంజాపూర్ గ్రామ పరిధిలో ఈ దిగువ చూపిన షెడ్యూల్ నందు చూపబడిన భూమి విస్తీర్ణము: ఎకరములు (1.13) గుంటల భూమి ప్రజా ప్రయోజనార్థమై, అనగా కాళేశ్వరం ప్రాజెక్ట్ "లక్ష్మీ నరసింహాస్వామి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం" ప్యాకేజీ నెం. 27 క్రింద 9.200 కి.మీ. నుండి 10.675 కి.మీ. వరకు మేజర్ మెయిన్ యూనిట్ ııı నిర్మాణం కొరకు అవసరమున్నదని తెలంగాణ ప్రభుత్వం / జిల్లా కలెక్టర్, నిర్మల్ గారు భావిస్తున్నారు. కావున ఇట్టి ప్రకటన జారీ చేయనైనది.

::షెడ్యూలు::
గ్రామము: మంజాపూర్ మండలము: నిర్మల్ (రూరల్) జిల్లా: నిర్మల్

| క్రమ సంఖ్య | సర్వే నెం. | వర్గీకరణ /భూస్వభావం | భూ ప్రతిపాదనకు ప్రతిపాదించిన విస్తీర్ణం | పహాణీ క్రమము పేర్లు | ఎంజాయ్‌మెంట్ క్రమము అనుభవదారులు | విస్తీర్ణం (ఎ. గుం) | ఇతర వివరములు (బావులు,నిర్మాణములు చెట్లు) | రిమార్కులు |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 50/ఆ | పట్టా | 0.03 | అప్తం లోకమన్య తండ్రి గంగారెడ్డి | అప్తం లోకమన్య తండ్రి గంగారెడ్డి | 0.03 | లేవు | |
| 2 | 50/అ/1/1 | పట్టా | 0.03 | గాల్వె శశికళ భర్త గాల్వె ధర్మరాజు | గాల్వె శశికళ భర్త గాల్వె ధర్మరాజు | 0.03 | లేవు | |
| 3 | 51/అ/1 | పట్టా | 0.04 | గల్వె లక్ష్మి భర్త రమేష్ | గల్వె లక్ష్మి భర్త రమేష్ | 0.04 | లేవు | |
| 4 | 54/1/1/2 | పట్టా | 0.05 | దాత్రిక సురేష్ తండ్రి దాత్రిక శంకర్ | దాత్రిక సురేష్ తండ్రి దాత్రిక శంకర్ | 0.05 | లేవు | |
| 5 | 55/ఏ | లావుని పట్టా | 0.05 | గాండ్ల చిన్న మల్లయ్య తండ్రి మల్లయ్య | గాండ్ల చిన్న మల్లయ్య తండ్రి మల్లయ్య | 0.05 | లేవు | |
| 6 | 55/ఏ/2 | లావుని పట్టా | 0.05 | కోట మమత భర్త కోట రాజ లింగం | కోట మమత భర్త కోట రాజ లింగం | 0.05 | లేవు | |
| 7 | 55/ఈ | లావుని పట్టా | 0.08 | దండు సత్యనారాయణ తండ్రి నారాయణ | దండు సత్యనారాయణ తండ్రి నారాయణ | 0.08 | లేవు | |
| 8 | 56 | అడవి | 0.04 | మహాసుర | మహాసుర | 0.04 | లేవు | |
| 9 | 68/ఎ | లావుని పట్టా | 0.02 | మడిపెల్లి సురేఖ భర్త శ్రీనివాస్ | మడిపెల్లి సురేఖ భర్త శ్రీనివాస్ | 0.02 | లేవు | |
| 10 | 68/చ/1 | లావుని పట్టా | 0.02 | మడిపెల్లి నర్సయ్య తండ్రి పెద్ద కిష్టన్న | మడిపెల్లి నర్సయ్య తండ్రి పెద్ద కిష్టన్న | 0.02 | లేవు | |
| 11 | 68/క1 | లావుని పట్టా | 0.02 | బంటు రాములు తండ్రి బక్కన్న | బంటు రాములు తండ్రి బక్కన్న | 0.02 | లేవు | |
| 12 | 68/ఐ | లావుని పట్టా | 0.02 | పిట్ల నర్సయ్య తండ్రి భీమన్న | పిట్ల నర్సయ్య తండ్రి భీమన్న | 0.02 | లేవు | |
| 13 | 68/ట | లావుని పట్టా | 0.02 | సుంచు భీమన్న తండ్రి గట్టన్న | సుంచు భీమన్న తండ్రి గట్టన్న | 0.02 | లేవు | |
| 14 | 68/ఓ | లావుని పట్టా | 0.02 | దాసరి సత్యనారాయణ తండ్రి దాసరి నారాయణ | దాసరి సత్యనారాయణ తండ్రి దాసరి నారాయణ | 0.02 | లేవు | |
| 15 | 68/బు/1 | లావుని పట్టా | 0.04 | దాసరి సత్యనారాయణ తండ్రి దాసరి నారాయణ | దాసరి సత్యనారాయణ తండ్రి దాసరి నారాయణ | 0.04 | లేవు | |
| మొత్తం | | | 1.13 | | | 1.13 | | |

(మొత్తం ఒక్క ఎకరం పదమూడు గుంటలు మాత్రమే)

చట్టం నెం.30 ఆఫ్ 2013 సెక్షన్ 15 ప్రకారం సంబంధిత భూ యజమానుల నుండి ఎటువంటి అభ్యంతరములు పరిష్కరింపబడినందున సెక్షను 19(1) ఇట్టి రూఢి ప్రకటన డిక్లరేషన్ జారీ చేయనైనది.

"లక్ష్మీ నరసింహ స్వామి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం" ప్యాకేజి నెంబరు 27 క్రింద 9.200 కి.మీ. నుండి 10.675 కి.మీ. వరకు మేజర్ మెయిన్ యూనిట్ ııı నిర్మాణం కొరకు నిర్మల్ జిల్లా (రూరల్) మండలము మంజాపూర్ గ్రామ పరిధిలో భూమి సేకరించబడుచున్నందున నిర్మాణ దశలో సదరు భూమి లేదా సదరు భూమి యొక్క ఏదైనా భాగం, ఇతర భాగాలలో ఉండే గనులు, ఖనిజాలను త్రవ్వు సమయంలో బొగ్గు, ఇనుమురాయి, నాపరాయి లేదా ఇతర ఖనిజాల నుండి ఖనిజాలు అవసరం లేదు.

పైన తెలుపబడిన భూమి సేకరణకు చేయు భూముల యొక్క నమూనా జిల్లా కలెక్టరు వారి కార్యాలయము, నిర్మల్ నందు లేదా ప్రత్యేక ఉప కలెక్టరు (భూసేకరణ), యూనిట్-ఐ, నిర్మల్ వారి కార్యాలయములో ఏదైనా పని దినమున పనివేళలలో తనిఖీ చేసుకోవచ్చు.

భూసేకరణ చేయు భూమిలో ఎటువంటి నివాస గృహములు లేవు. వ్యవసాయ భూమి భాగములు మాత్రమే సేకరించబడుచున్నవి. ఇట్టి భూసేకరణ ద్వారా ఏ యొక్క కుటుంబం కూడా భూ నిర్వాసితులు కావడం లేదు. ఏ ఒక్క వృత్తి కళాకారులు కానీ, చిరు వ్యాపారులు కానీ, వాణిజ్య సముదాయాలు కానీ, ప్రజల సామూహిక సౌకర్యములు అనగా నీటి ట్యాంకులు, పార్కులు సేకరించబడుట లేదు. అందువలన పునరుపాధి మరియు పునరావాస ప్యాకేజ్ ఇట్టి ప్రాజెక్టునకు వర్తించదు.

సం/- భూసేకరణ అధికారి మరియు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (ఎల్.ఏ) యూనిట్-1,నిర్మల్
సం/- అదనపు పాలనాధికారి, (రెవిన్యూ) నిర్మల్
సం/- జిల్లా పాలనాధికారి నిర్మల్

DIPR RO.No.1073/LA/PP/Advt/Pub/2025-26

## భక్తిశ్రద్ధలతో సిర్సన్నలో బాజీరావ్ బాబా సప్త ముగింపు వేడుకలు





**ఆదిలాబాద్ టౌన్ జనవరి 24 (ప్రజా జ్యోతి) :** బేల మండలం సిర్సన్న లో గత ఏడు రోజులుగా బాజీరావ్ బాబా సప్త వేడుకలు జరుగుతున్నాయి. గ్రామ ప్రజలు రోజు భక్తిశ్రద్ధలతో బాజీరావు బాబాను పూజించి భజన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. శనివారం చివరి ఏడవ రోజు కావడంతో సప్త ఉత్సవానికి వివిధ గ్రామాల నుండి భక్తులు వచ్చి భజన బృందంతో భజన చేసి, ఎడ్ల బండిలో బాజీరావు బాబా ఫోటోను పెట్టిన పల్లకి ఊరేగింపు లో పాల్గొన్నారు. బాజీరావు బాబాను పూజించారు. గ్రామస్తులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ గ్రామాల నుంచి భక్తులు వచ్చి అన్నదాన ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ క్యాతం సురేష్ రెడ్డి , గ్రామస్తులు, చుట్టుపక్క భక్తులు పాల్గొన్నారు.


## తెలంగాణ ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా చింతామణి శ్రీనివాస కృష్ణ



**ఖానాపూర్ జనవరి 24 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఎన్నికలు ఇటీవల జరిగాయి నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణానికి చెందిన కృష్ణ డిజిటల్ స్టూడియో చింతామణి కృష్ణ స్వామికి రాష్ట్ర సహాయ కార్యదర్శిగా పదవి లభించింది. ఈ మేరకు నిర్మల్ జిల్లాలోని ఫోటోగ్రాఫర్ల అసోసియేషన్ సంఘ సభ్యులు శ్రేయోభిలాషులు కృష్ణ స్వామికి పదవి రావటం పట్ల హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా కృష్ణ స్వామి మాట్లాడుతూ జిల్లాలో గల ఫోటో వీడియో గ్రాఫర్ల సంక్షేమానికి పాటుపడతానన్నారు.

## జనవరి 26 క్రికెట్ పోటీల్లో బంబర గ్రామానికి ఘన విజయం

– సర్పంచ్‌కు ఫస్ట్ ప్రైజ్, ఉపసర్పంచ్‌కు సెకండ్ ప్రైజ్



**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రజా జ్యోతి క్రైమ్ రిపోర్టర్ జనవరి 24 :** వాంకిడి మండలంలోని బంబర గ్రామ పంచాయతీ 26 జనవరి గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన క్రికెట్ పోటీల్లో ఘన విజయాన్ని సాధించింది. ఈ పోటీల్లో ప్రతిభ చాటినందుకు బంబర గ్రామ సర్పంచ్ బెండరే కృష్ణజికి ఫస్ట్ ప్రైజ్?గా రూ. 25,000 నగదు బహుమతి అందజేశారు. అలాగే అదే క్రికెట్ పోటీల్లో విశేష ప్రదర్శన కనబరిచిన బంబర ఉపసర్పంచ్?కు సెకండ్ ప్రైజ్?గా రూ. 15,000 నగదు బహుమతి లభించింది. క్రీడల ద్వారా యువతలో క్రమశిక్షణ, ఐక్యత పెంపొందించాలనే ఉద్దేశంతో నిర్వహించిన ఈ పోటీల్లో బంబర గ్రామం ఆదర్శంగా నిలిచిందని నిర్వాహకులు ప్రశంసించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు సర్పంచ్ బెండరే కృష్ణజి, ఝూడే సంతోష్ ఉపసర్పంచ్?లను అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు.


## జయంతి ఉత్సవాలకు నిధులు పెంచాలి



**జన్నారం, జనవరి 24 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వచ్చే నెల ఫిబ్రవరి 15 న జరిగే సంత్ సేవాలాల్ మహారాజు జయంతి ఉత్సవాలకు నిధులను పెంచాలని తెలంగాణ బంజారా యువజన సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాజేష్ నాయక్ డిమాండ్ చేశారు. శనివారం రోజు ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 33 జిల్లాలకు అరకురాగా నిధులు కేటాయిస్తున్నదని, ఉత్సవాల నిర్వహణకు ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నుంచి ప్రతి జిల్లాకు ఐదు లక్షల చొప్పున 33 జిల్లాలకు కేటాయించాలని ముఖ్యమంత్రి ని డిమాండ్ చేశారు. అదేవిధంగా అత్యధిక జనాభా ఉన్న గిరిజన లంబాడీల కొరకు మరియు ప్రభుత్వం ఆయా జిల్లా కేంద్రాలలో బంజారా బహు నిర్మించి బంజారుల యొక్క చరిత్రను మ్యూజియంల ద్వారా భవిష్యత్తు తరాలకు అందించే కార్యక్రమం ఏర్పాటు చేయాలని, సేవాలాల్ మహారాజ్ యొక్క జీవిత చరిత్రను పాఠ్య పుస్తకాలలో ముద్రించి రాబోయే తరాల బంజారా విద్యార్థులకు అందించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో బంజారా సంఘం మండల అధ్యక్షులు, ఉత్సవ కమిటీ అధ్యక్షులు నందు నాయక్, సర్పంచ్ సక్రు నాయక్, ధర్మ నాయక్, తిమ్మాపూర్ సర్పంచ్ సంగీత రవి నాయక్, సర్పంచ్ దినేష్ నాయక్, మండల నాయకులు రాములు నాయక్, బద్రీ నాయక్ ,మోహన్ నాయక్, నందు నాయక్, శ్రీనివాస్ నాయక్, తదితరులు పాల్గొన్నారు

# వినోద్ పాలనపై పెరుగుతున్న ప్రజా వ్యతిరేకత

– షాడో ఎమ్మెల్యేల ఆధిపత్యం – నెరవేరిన హామీలు – అభివృద్ధికి ఆమడ దూరంలో మౌలిక వసతులు
– సొంత పార్టీలోనే అసమ్మతి సెగలు



**బెల్లంపల్లి జనవరి 23 (ప్రజా జ్యోతి) :** గత ఎన్నికల్లో భారీ ఆశలతో గెలిపించిన ప్రజలకు బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ పాలన నిరాశనే మిగులుస్తుంది. నియోజకవర్గ అభివృద్ధిని గాలికి వదిలేసారని కేవలం రాజకీయ సమీకరణాలకే ప్రాధాన్యత ఇస్తున్నారని విమర్శలు సర్వత్ర వినిపిస్తున్నాయి ముఖ్యంగా యువత కార్మిక వర్గాల్లో ఎమ్మెల్యే పనితీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం అవుతుంది

**నియోజకవర్గానికి అతిథి ఎమ్మెల్యే..** గడ్డం వినోద్ నియోజకవర్గంలో ఉండడం కంటే హైదరాబాద్ నుండి ఎక్కువ కాలం గడుపుతున్నారని ప్రజల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు సమస్యల మీద విరాట్ చేద్దామని వెళ్తే ఆయన అందుబాటులో ఉండరని కేవలం పండుగలకు వచ్చి వెళ్తే పార్ట్ టైం ఎమ్మెల్యేగా ఆయన మారిపోయారని ప్రజలు విమర్శిస్తున్నారు.

**భూ కబ్జాలు మరియు సెటిల్మెంట్లలో అనుచరుల హవా.. :** ఎమ్మెల్యే అండదండలతో ఆయన ప్రధాన అనుచరులు బెల్లంపల్లి పరిసర ప్రాంతాల్లో భూదందాలకు పాల్పడుతున్నారని ఆరోపణలు తీవ్రంగా ఉన్నాయి సామాన్య ప్రజలు ఇందిరమ్మ ఇల్లు కట్టుకోవడానికి స్థలం లేకపోగా వారి అనుచరులు మాత్రం భూ దందాలు చేయడం వివాదాస్పద స్థలాల్లో జోక్యం చేసుకొని సెటిల్మెంట్ చేయడం నియోజకవర్గంలో నిత్య కృత్యమైంది వీటిని ఎమ్మెల్యేలకు ఫిర్యాదు చేసిన ఎమ్మెల్యే తన అనుచరులను వెనకేస్తున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు

**షాడో ఎమ్మెల్యేల ఆధిపత్యం... :** నియోజకవర్గంలో ఎమ్మెల్యే గడ్డం వినోద్ కంటే ఆయన అనుచరులు కొందరు షాడో ఎమ్మెల్యేల ఎక్కువ ఉంటని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి ప్రభుత్వ కార్యాలయాల్లో సామాన్యుల పనులు కావాలంటే ఎమ్మెల్యే అనుచరుల సిఫార్సు ఉండాల్సిందేనని ఇది అవినీతికి దారితీస్తుందని స్థానికులు వాపోతున్నారు

**విద్య వైద్య రంగాల నిర్లక్ష్యం...:** నియోజకవర్గంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సౌకర్యాలు లేక మందుల కొరత వైద్యుల కొరతతో పేదలు విలవిలలాడు తుంటే ఎమ్మెల్యే మాత్రం కార్పొరేట్ తరహా రాజకీయాల్లో మునిగి తేలుతున్నారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి నిధులు మంజూరు చేయడంలో ఎమ్మెల్యే పూర్తి విఫలమయ్యారు.

**సింగరేణి సమస్యలు నెరవేరిన హామీలు.. :** కార్మిక క్షేత్రమైన బెల్లంపల్లిలో సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పోరాడుతానని హామీ ఇచ్చి గెలిచిన వినోద్ ఇప్పుడు వారిని పట్టించుకోవడంలేదని విమర్శలు వస్తున్నాయి ముఖ్యంగా వారసత్వ ఉద్యోగాల విషయంలో కానీ గనుల విస్తరణవల్ల ప్రభావితం అవుతున్న నిర్వాసితులకు న్యాయం చేయడంలో గాని ఎమ్మెల్యే విఫలమయ్యారని కార్మిక సంఘాలు మండిపడుతున్నాయి

**నిరుద్యోగులకు దగా... :** నియోజకవర్గంలోని నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన చేస్తానని హామీ ఇచ్చిన వినోద్ ఒక అడుగు కూడా ముందుకు వేయలేదు.

**అభివృద్ధికి ఆమడ దూరంలో మౌలిక వసతులు.. :** నియోజకవర్గంలోని అంతర్గత రోడ్లు అధ్వాన్నంగా మారిన పట్టించుకునే నాధుడు కరువయ్యారు వర్షాకాలంలో రోడ్లు చెరువు తలపిస్తున్న పట్టణంలో మరమ్మత్తులకు నిధులు కేటాయించడంలో ఎమ్మెల్యే చొరవ చూపడం లేదని ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు తాగునీటి సమస్య మురుగునీటి కాలువల నిర్వహణ లోపం వల్ల పట్టణ ప్రజలు వ్యాధులబారిన పడుతున్నారు

**సొంత పార్టీలోనే అసమ్మతి సెగ.. :** ఎమ్మెల్యే పనితీరు కేవలం కొంతమందికి పరిమితమైందని సీనియర్ కార్యకర్తలను అవమానిస్తున్నారని కాంగ్రెస్ పార్టీలోనే విమర్శలు మొదలయ్యాయి గ్రూపు రాజకీయాలను ప్రోత్సహిస్తూ నియోజకవర్గం లో పార్టీ ప్రతిష్టను దిగజారుస్తున్నారని పలువురు సీనియర్ నేతలు బాహాటంగానే వ్యాఖ్యానిస్తున్నారు ప్రజా సమస్యల కంటే వ్యక్తిగత లాభాలకే ఆయన ప్రాధాన్యత ఇస్తున్నారని బెల్లంపల్లి నియోజకవర్గం ప్రజలు చర్చించుకుంటున్నారు. తన పనితీరు మార్చుకొని క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలు పరిష్కరించకపోతే రానున్న రోజుల్లో రాజకీయంగా తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# అలనాడు చెట్టు పొరల్లో కొలువైన స్వామీ!

నేడు రామ మందిరంలో కొలువుదీరిన అద్భుత ఘట్టం





**ఆసిఫాబాద్, జనవరి 24 (ప్రజాజ్యోతి) :** అలనాడు అలా ఇలానాడు ఆయన మదిలో నిలిచేను ఆయన ఇలా దైవా రూపం మరువ జాలమా ఏ జన్మలో నైనా మరువని రూపమే ఆ మహా రూపాయి..ఒక మామూలు రాగి చెట్టు పొరల్లో కొలువై నేడు అలనాటి నుంచి మానవవుల హృదయాల్లో పదిలంగా ఉండటమే అనేది ఇంతకంటే ఆయన మహిమలు మరేమీ కావాలి: ప్రాణం ఉన్న మనిషీ చనిపోతే మట్టిలో,బూడిత అవుతున్నాడు...కొన్నాళ్ళకు శాశ్వత కనుమరుగు అవుతున్నాడు. కానీ మనిషిలా ప్రాణం లేకున్నా.. ప్రాణాలున్నా.. మనుషుల్లో మనుషలతో పూజలు అందుకోవడం కొరినకోరికలను తీర్చడం ఎవరి వల్ల సాధ్యం అవుతుంది. ప్రాణం ఉన్న మనుషుల తో అవుతుందా కాదు.. అందుకని దైవమే దారి చూపును దైవమే ఈ మానవ లోకాన్ని నడిపించును అనేది భక్తితో తెలవును అనేది గమనార్హం. ఎన్నడూ చెక్కుచెదరని వాంకిడి మండలం సరండి గ్రామంలో అద్భుతమైన ఘట్టం చరితగా నిలిచిపోయింది. ఆనాటి కాలములో దైవాను రాగి చెట్టు పొరల్లో కొలువుదీరిన వీర హనుమాన్ పురాతనమైన కాలము నాటి అపురూప వీర హనుమాన్ శిలా పలక విగ్రహం ఇప్పుడు గ్రామంలోని నూతనంగా నిర్మిస్తున్న రామ మందిరంలో కొలువుదీరింది. లెక్కపెట్టని ఆనాటి కాలపు మనుషులు లేని నేటి కాలములో ఆనాటి దైవాను రూపంలో వీర హనుమాన్ శిలా పలక విగ్రహానికి చరిత్ర ఉంది. పొలాల అమావాస్యకు బసవన్నలను పూజించి వీర హనుమాన్ కొలువుదీరిన దైవాను చెట్టు చుట్టుపక్కల ప్రతియేటా బసవన్నలను పూజరితో పూజిస్తారు. ఇలా ప్రతి పండుగను పురస్కరించుకుని అక్కడికి వెళ్లి గ్రామస్తులు వీర హనుమాన్ దర్శనంతో మంత్ర ముక్తులు అవుతారు. కోరిన కోరికలు తీర్చే స్వామీ, వరలిచ్చే తండ్రీ గ్రామ శివారులోని ఓ దైవాను రాగి చెట్టు పొరల్లో ఉండగా గ్రామస్తులు ఆనాటి తరాల నుంచి వీర హనుమాన్ ప్రత్యేక పూజలు అందుకుంటున్నాడు. అనాటిదిగా ఆ దైవాను చెట్టు వద్దే వీర హనుమాన్ కి ప్రతియేటా గ్రామస్తులు అక్కడ కార్యక్రమం నిర్వహిస్తారు. జెండాను ఎత్తు తారు. ఇది తరాలుగా వస్తున్నా భక్తి అనే చెప్పటంలో సందేహం అక్కర్లేదు. నిత్యం గ్రామస్తులు ఎవరో ఒకరు ఆ కొలువైన వీర హనుమాన్ దైవాను చెట్టు వద్దకు పోయి మొక్కులు చెల్లించు కొనేవారు. ఇక ఇన్నాళ్లు అలనాటి నుంచి ఆ రూపానికి ఎనలేని కష్టాల కడలి అనే చెప్పాలి. ప్రాణం లేదుగాని గ్రామస్తుల ఊపిరి అక్కడ ఉంది. ఊపిరి లేదుగాని గ్రామస్తుల ప్రాణం అక్కడ భక్తితో దాగివుంది. తాను ఊరి శివారులో ఉండి గ్రామాన్ని,ప్రజలను ఆనాటి నుండి ఈనాటి దాకా ఆయన గ్రామాన్ని, ప్రజలను కాపాడుకున్నాడు. తాను ఎక్కడో అలనాటి కాలములో ఊరి శివారులోని రాగి చెట్టు పొరల్లో దైవాను చెట్టులో ఆయన రూపం దాల్చింది. ఇన్నాళ్లకు ఆయన రూపాన్ని గ్రామ రామ మందిరంలో కొలువు ఉంచేందుకు గ్రామస్తులు తలుచుకున్నారు. ఆయన అలనాటి రూపంలో అలనాడు మొదలుకొని ఇలానాడు గ్రామాన్ని కళ్లారా చూస్తూ రామ మందిరానికి చేరుకోవడం అపురూపమైన గ్రామానికి చరితగా నిలిచింది..ఆ సన్నివేశాలు, ఆ దృశ్య కావ్యం. ఇక మళ్ళీ దొరకని అలనాటి స్వామి కొలువైన దైవాను రాగి చెట్టు పొరల్లో స్వామి రూపమని చివరిగా గ్రామస్తులు అక్కడ చివరిగా రోజంతా భక్తిపాటలతో ఆయనను అబ్బురపరిచారు. ఇక ఊరి శివారులో ఒక్కడివే ఎందుకని గ్రామంలోనే రామ మందిరంలో కొలువై చల్లని చూపులతో దీవెనలు అంధించాలని, గ్రామాన్ని చల్లగా గ్రామంలో కొలువై తమను కాపాడాలని, ఆ వీర హనుమాన్ ఆశీస్సులు ఎల్లవేళలా గ్రామంపై ఉండాలని అలనాటి రూపాన్ని ఇలానాటికి గ్రామంలో కొలువై దీవెనలు ఇచ్చేందుకు గ్రామంలో తొలి అడుగుల పాదాలను తాకేవారి జన్మ ధన్యం:అలనాటి చరిత్రను చెబుతూ వింటూ ఆ పరమాత్ముల చరితలు ఎంతచెప్పిన తక్కువే ఎంత చదివిన ఎక్కువే అంతం కానీ చరితలు మళ్ళీ రాని ఆ కాలపు రోజులు, మదిలో మెలిగే ఈనాటికీ అలనాటి దైవాను రూపాలు ఒక్కసారి తాకిన ఒళ్ళంతా పులకింత లా ఆయన మహిమలు మెస్మరైజింగ్...అలనాటి దేవుడి రూప శిలా పలక విగ్రహం గూర్చి మనం తెలుసుకునేది ఎంతో ఉంటుంది. వినాల్సింది తరాలుగా అది పెరుగుతూ మిగిలే ఉంటుందనేది అతిశయోక్తి కాదు. పురాతన రాక్షసుల కాలంలో నాటిదిగా భావించే శిలా పలక వీర హనుమాన్ విగ్రహాహం ఒకటి వాంకిడి మండలం సరండి గ్రామపంచాయతీ శివారులోని దైవాను రాగి చెట్టు పొరల్లో కొలువై చరిత్ర కలిగింది. ప్రతీ ఏటా గ్రామస్తులు శివారులోని రాగి చెట్టు పొరల్లో కొలువైన వీర హనుమాన్ విగ్రహానికి ప్రత్యేక పూజలు, మొక్కులు తీర్చుకునే వారు. ఊరి శివారులో వీర హనుమాన్ విగ్రహానికి పూజలు చేసేందుకు గ్రామస్తులు వాగులు, వంకలు దాటే వారు. అవి దాటిపోతోనే వీర హనుమాన్ ను దర్శించుకునెందుకు సాధ్యం అవుతుందనేవారు. ఇన్నాళ్లకు గ్రామస్తులంతా చర్చించి పురాతన రాక్షసుల కాలం కాలం నాటి వీర హనుమాన్ శిలా పలక విగ్రహాన్ని రాగి చెట్టు పోరాల్లో నుంచి గ్రామ రామ మందిరంలోని తేవాలని భావించారు. ఎట్టకేలకు పురాతన కాలంలో రాగి చెట్టు పొరల్లో కొలువైన అలనాటి వీర హనుమాన్ రూప శిలా పలక విగ్రహాన్ని శుక్రవారం ఆ దైవాను రాగి చెట్టు పొరల్లో కొలువైన వీర హనుమాన్ శిలా పలక విగ్రహాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో గ్రామస్తులంతా ఒక్కపొద్దు లతో, పూజారులతో వీర హనుమాన్ విగ్రహాన్ని గ్రామ రామ మందిరంలోనికి ట్రాక్టర్ పైన జాతరగా తీసుకుని వచ్చారు. భక్తి శ్రద్ధలతో ఆయన నామ జపాన్ని స్మరిస్తూ భజనతో గ్రామంలోని ఊరేగింపుగా తీసుకువచ్చారు. ఏండ్ల నాటిగా ఎనకటి కాలంలో కొలువైన అలనాటి అపురూప శిలా పలక వీర హనుమాన్ మొట్టమొదటి సారిగా గ్రామ వీధుల్లో పొంటి అడుగులు వెయ్యగానే గ్రామస్తులు భక్తిని చాటుకున్నారు. గ్రామంలోని ఓ భక్తురాలు ఇంటివద్ద నుంచి నేలపై పాకుతూ వీర హనుమాన్ ని దర్శించుకుంది. అలనాటి కాలంలో ఉరి శివారులోని దైవాను రాగి చెట్టు పొరల్లో కొలువైన వీర హనుమాన్ విగ్రహం ఏకంగా గ్రామ మందురంలోనికి కొలువుదీరడానికి రావడం ఆయన రాక, ఆయన అడుగులను తాకేందుకు గ్రామస్తులు బారులు తీరారు. గ్రామ వీధులన్నీ, గ్రామమంతా ఆయన పేరుతోనే రోజంతా ముగిసింది. అలనాటి శిల్పాలు పురాతన శివాలయాల సమీపంలో,లేదా ఇలా ఊరి శివార్లలో కనిపిస్తాయి. ఇవి తరచుగా భారీ నల్లరాతితో, ఉగ్ర లేదా వీర రూపంలో, గదతో, శిలా రూపంలో, వేలాది సంవత్సరాల చరిత్రతో భక్తులను ఆకట్టుకుంటాయి. ఆ దైవా రూపాలు. రాక్షసుల కాలం నాటి వీర హనుమాన్ విగ్రహం గ్రామంలో కొలువైన సందర్భంగా గ్రామస్థులు, అన్నదానం, ప్రసాదాన్ని నైవేద్యంగా గ్రామంలో ఆయన జయంతి పండుగను తలపించింది. అలనాటి విగ్రహం వందల ఏళ్ల చరిత్రను కలిగి ఉందని గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. వీర హనుమాన్ విగ్రహం గద, కొండను మోస్తున్నట్లు, లేదా శత్రు సంహారక రూపంలో వీర రూపం శని దేవుడు ఆయన పాదాల క్రింద రూపం సైతం భయట పడిందన్నారు. రామాయణ కాలంతో లేదా రాక్షస సంహారంతో ముడిపడి ఉన్న స్థల పురాణాలను ఇలాంటి విగ్రహాలు కలిగి ఉంటాయని గ్రామ పెద్దలు వ్యక్తం చేశారు. చారిత్రక హనుమాన్ విగ్రహం గ్రామంలో కొలువుదీరడంతో గ్రామంలో వీర హనుమాన్ జాతర,పండుగను తలపించేలా నెలకొంది. వీర హనుమాన్ అలనాటి విగ్రహం ఇది చాలా శక్తివంతమైనదిగా, పురాతనమైనదిగా గ్రామ భక్తుల నమ్మకం అన్నారు. హనుమంతుడు స్వయంభువుగా గ్రామంలోనే వెలిశాడని నమ్మితామన్నారు. ఇక్కడి విగ్రహం చాలా ప్రాచీనమైనదిగా భావిస్తున్నామన్నారు. గ్రామ శివారులో దైవాను రాగి చెట్టు పొరల్లో రాక్షస కాలం నాటివని చెప్పబడే పురాతన హనుమాన్ విగ్రహం అని కొనియాడారు. ఈ విగ్రహం భక్తులకు శక్తిని, రక్షణను ఇస్తాయని ప్రతీతి. ఊరి శివారులో ఎక్కడ కొలువైన వీర హనుమంతుని విగ్రహాన్ని గ్రామంలోనే ప్రతిష్ఠించారు. పూజారి మాట్లాడుతూ.. వీర హనుమాన్ విగ్రహం చాలా శక్తివంతమైనదన్నారు. భక్తిశ్రద్ధలతో పూజించాలని ఆకాంక్షించారు. దాదాపు అలనాటి సంవత్సరాలు,ఈలానాటి ఆ విగ్రహాలను పూజించడం గ్రామానికి అదృష్టం అని తెలిపారు. పురాతన కాలంలో మానవులు ప్రకృతి శక్తులను భూమి, వాన,గాలి దేవతలుగా భావించి,రాయి వట్టిని గ్రామ శరీరంలో నాభి లేదా కేంద్ర రక్షకుడిగా స్థాపించారు. ఇది మౌర్య, చేది వంశాల కాలంలో గ్రామ సరిహద్దుల రక్షణకు సంబంధించినది. గ్రామాల్లో దేవతల సంప్రదాయం ప్రాచీనకాలం నుండి వచ్చింది. ఇది విపత్తులు, అంటురోగాలు, ప్రకృతి ఆగ్రహాల నుండి రక్షణ కోసం ఆరంభం. గ్రామస్తులు ఈ దేవతలను గ్రామ రక్షకులుగా భావించి, వారి ఆగ్రహాన్ని శాంతపరచడానికి పూజలు చేస్తారు. వ్యాధులు, వర్షాకాలం లోపాలు వంటి సమస్యలకు అతీంద్రీయ శక్తులు కారణమని నమ్మారు. ఈ భయాల నుండి బయటపడటానికి స్థానిక దేవతలు, ప్రకృతి శక్తుల ఆరాధన వ్యవస్థ ఏర్పడింది. ఈ ఆచారం గ్రామాన్ని దుష్టశక్తులు, విపత్తుల నుండి కాపాడటానికి ప్రాచీన విశ్వాసంపై ఆధారపడిందన్నారు. రాగి చెట్టుని దైవాను చెట్టుగా భావిస్తా మన్నారు. అలనాటి దేవుళ్ళ విగ్రహాలను పూజిస్తే పూర్వీకుల ఆశీస్సులు సైతం లభిస్తాయన్నారు. గ్రామ ఆరోగ్యాన్ని కాపాడుతుందని భావిస్తామని పేర్కొన్నారు. అలనాటి కనీవినీ ఎరుగని అపురూపమైన వీర హనుమాన్ దైవా రూప శిలా పలక విగ్రహం గ్రామ మందిరంలోనే ప్రత్యేక పూజలు అందుకుంటుంది. ఇది గ్రామంలో అద్భుతమైన ఘట్టంగా గ్రామస్తులు ముద్ర వేశారు. అందరున్నా ఆనాటి నుండి ఎన్నో ఏండ్లుగా అనాధగా పూజలను అందుకున్న స్వామి నేటి నుంచి ఇక గ్రామంలోనే కొలువై గ్రామాన్ని, ఆశీస్సులతో ధీవిస్తాడని భక్తులు హర్షం వ్యక్తం చేశారు. వనవాసం నుంచి దేవుడు మందిరంలో కొలువైనాడని మనుషులు సైతం కష్టనష్టాలను భరిస్తేనే జీవితంలో మునుముందు ఆనందోత్సాహాలతో జీవితాన్ని కొనసాగిస్తారనేది ఈ అద్భుత ఘట్టం సారంస్యం అనేది చరిత చెప్పకనే చెబుతోందనేది దైవా లీలా!.

## బాలికలు.. భవిష్యత్తు దీపికలు

– బోథ్ జూనియర్ సివిల్ జడ్జి కే సందీప్







**బోథ్, జనవరి 24 (ప్రజా జ్యోతి) :** బోథ్ మండల కేంద్రంలోని స్థానిక బాలికల ఆశ్రమ పాఠశాలలో శనివారం న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా బాలికల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జూనియర్ సివిల్ న్యాయమూర్తి కె సందీప్ హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బాలికలు భారత దేశ భవిష్యత్తుకు దీపికలు అని పేర్కొన్నారు. అలాగే బాలికల హక్కులు కాపాడబడాలంటే పాఠశాల స్థాయి నుండే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ప్రతి క్షణం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా విద్య ఫోక్సో బాల్య వివాహాల సైబర్ క్రైమ్స్ సమానత్వ హక్కుల ను గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో సీఐ గురుస్వామి, ఎస్సై పురుషోత్తం, ఏజీపీ పండ్రం శంకర్ సీనియర్ న్యాయవాది మోహన్ రావ్ కుమ్మరి విజయ్ కుమార్ దమ్మాపాల్ ప్రధానోపాధ్యాయులు ఆత్రం శంకర్ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల బరిలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ



**అదిలాబాద్ టౌన్ జనవరి 24 (ప్రజా జ్యోతి) :** గత కొన్నేళ్లుగా ఆదిలాబాద్ అభివృద్ధి ఏమైందో మనందరికీ తెలుసని, మున్సిపాలిటీలో అవినీతి, పారిశుధ్య లోపం, తాగునీటి కష్టాలు, సక్రమంగా లేని రోడ్లు ఇవే మనకు కనిపిస్తున్నాయి. కేవలం ఓట్ల సమయంలో వచ్చి వెళ్ళే రాజకీయాలకు చరమగీతం పాడాలనే లక్ష్యంతోనే మేము ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్నామని, మార్పు మన నుంచే మొదలవ్వాలి కాబట్టి ఒక అవకాశం తెలంగాణ రాజ్యాధికార పార్టీకి ఇవ్వండి. మన మున్సిపాలిటీని మనమే నిర్మించుకుందాం. రాజ్యాధికారం అంటే కేవలం ఓటు వేయడం కాదు, మన వార్డులో మనమే భాగస్వాములం కావడం అని తెలంగాణ రాజ్యాధికార పార్టీ అదిలాబాద్ జిల్లా అధ్యక్షులు సంద మహేష్ శనివారం నిర్వహించిన తన పార్టీ ఆఫీసులో వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తాళ్ళ రవీందర్, టౌన్ ప్రెసిడెంట్ పసుపుల దేవదాస్,20 వార్డు అభ్యర్థి గంజివార్ సాయి ప్రసాద్, 24 వ వార్డు అభ్యర్థి అశోక్, విద్యానగర్ వార్డు అభ్యర్థి తదితరులు పాల్గొన్నారు.

## అలుపెరుగని పోలీసా నీకు వందనం

– 36 గంటల పాటు అలుపెరగకుండా విధులు నిర్వహించిన పోలీసు అధికారులు, సిబ్బంది
– అభినందించిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల



**నిర్మల్, జనవరి 24 (ప్రజా జ్యోతి) :** నిర్మల్ జిల్లా బాసరలో వసంత పంచమి సందర్భంగా భారీగా తరలివచ్చిన భక్తుల మధ్య సుమారు 36 గంటల పాటు అలుపెరగకుండా విధులు నిర్వహించి శ్రమించిన పోలీసు అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల అభినందించారు. భక్తుల రద్దీ ఎంత ఉన్నా కూడా, ఎక్కడైనా భక్తులకు ఆరోగ్య సమస్యలు తలెత్తిన వెంటనే పోలీసులు తక్షణమే స్పందించి, అవసరమైన సహాయాన్ని అందించారు. క్యూ లైన్లు, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, భద్రతా ఏర్పాట్లతో పాటు, అత్యవసర పరిస్థితుల్లోనూ మానవీయ దృక్పతాన్ని చాటారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.... ప్రజల భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యమని, బాసర వసంత పంచమి వేడుకల సందర్భంగా బాధ్యతతో విధులు నిర్వహించిన భైంసా ఏ ఎస్పీ రాజేష్ మీనా, నిర్మల్ ఏ ఎస్పీ సాయి కిరణ్, ఇన్స్పెక్టర్లు, ఆర్ ఐ లు, ఎస్ఐ లు, ఆర్ ఎస్ఐ లు, మిగతా పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రశంసించారు. ముఖ్యంగా నిన్న క్యూ లైన్?లో భక్తులు ఒక్కసారిగా కుప్పకూలి అపస్మారక స్థితిలోకి వెళ్లగా, అక్కడే విధుల్లో ఉన్న పోలీసులు వెంటనే వారికి సిపిఆర్ చేసి వారి ప్రాణాలను రక్షించారని, ఇది వారి అప్రమత్తతకు, మానవీయ దృక్పథానికి నిదర్శనమని తెలిపారు.

## ఎల్ ఓసీ చెక్కును అందజేసిన ఎమ్మెల్యే

**నిర్మల్, జనవరి 24 (ప్రజా జ్యోతి) :** నిర్మల్ జిల్లా లక్ష్మణ్ చందా మండల కేంద్రానికి చెందిన కేశవదేవర వెంకట రమణ కు అనారోగ్య కారణంగా హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో మెరుగైన చికిత్స నిమిత్తం రూ. 2 లక్షల ఎల్ ఓసీ చెక్కును లబ్దిదారు కుటుంబ సభ్యులకు బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి అందజేశారు.

## రైతు పక్షపాతి ప్రభుత్వం కాంగ్రెస్

- రూ.77 లక్షల రాయితీ వ్యవసాయ ఉపకరణాల పంపిణీ
- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

వనపర్తి ప్రతినిధి, జనవరి 24 (ప్రజా జ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి నుంచీ రైతు పక్షపాతిగానే పనిచేస్తోందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి అన్నారు. శనివారం వనపర్తి మండలం రైతు వేదికలో నిర్వహించిన రూ.77 లక్షల 13 వేల విలువైన రాయితీ వ్యవసాయ ఉపకరణాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రైతు రుణమాఫీతో పాటు వ్యవసాయ పనిముట్లను రాయితీపై అందించడం ద్వారా



రైతులకు రూ.20 వేల నుంచి రూ.50 వేల వరకు లబ్ధి చేకూరుతోందన్నారు. డ్రిప్ పైపులు, స్ప్రింక్లర్లు, ట్రాక్టర్లు, కల్టివేటర్లు, రోటవేటర్లు, మందుల పిచికారి యంత్రాలు వంటి అనేక ఉపకరణాలను కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తోందని తెలిపారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రైతుల పేరుతో అనేక మోసాలు జరిగాయని, రాయితీ పథకాలను ఎత్తివేసి కేవలం రైతుబంధు పేరుతో ప్రచారాలు చేశారని విమర్శించారు. కాంగ్రెస్ హయాంలో నిర్మించిన ప్రాజెక్టుల ద్వారానే నేటికీ రైతులకు సాగునీరు అందుతోందన్నారు. రైతుల భద్రత కోసం వేలాడుతున్న విద్యుత్ తీగలు, స్తంభాల సమస్య పరిష్కారానికి రూ.50 కోట్ల నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. వనపర్తి వేరుశనగ పంటకు ప్రపంచవ్యాప్త గుర్తింపు ఉందని, వేరుశనగ పరిశోధన కేంద్రం పనులను త్వరలో వేగవంతం చేస్తామని చెప్పారు. పంటలను కాపాడుకునేందుకు 50 శాతం రాయితీతో కంచ నిర్మాణానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకాన్ని పునరుద్ధరించాలి

- ఉపాధి హామీ నిర్వీర్యానికి కుట్ర
- వీబీజీఆర్ఎంజీ చట్టం రద్దు చేయాలి
- తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శివసేన రెడ్డి

వనపర్తి ప్రతినిధి, జనవరి 24 (ప్రజా జ్యోతి): మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పునరుద్ధరించాలని, వీబీజీఆర్ఎంజీ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శివసేన రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం వనపర్తి మండలం పెద్దగూడెం గ్రామంలో నిర్వహించిన ఉపాధి హామీ పథకం పునరుద్ధరణ నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలోని






బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని క్రమంగా నిర్వీర్యం చేస్తూ గ్రామీణ పేదల జీవనాధారాన్ని దెబ్బతీస్తోందని విమర్శించారు. కార్పొరేట్ సంస్థలకు మేలు చేసే విధానాలు తప్ప రైతులు, కార్మికులు, పేదల సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. గతంలో 100 శాతం కేంద్ర ప్రభుత్వ వ్యయంతో అమలైన ఉపాధి హామీ పథకాన్ని, ప్రస్తుతం 60:40 నిష్పత్తితో రాష్ట్రాలపై భారం మోపడం అన్యాయమని అన్నారు. కొత్త చట్టంలో కాంట్రాక్టర్ల ప్రవేశంతో అవినీతికి అవకాశం పెరిగిందన్నారు. వంద రోజుల పని హక్కును దెబ్బతీసి ప్రజలను మభ్యపెడుతున్నారని ఆరోపించారు. దీంతో దళిత, ఆదివాసీ కుటుంబాలకు తీవ్ర నష్టం జరుగుతోందని, నిరుద్యోగం, వలసలు పెరిగి గ్రామీణ జీవన ప్రమాణాలు క్షీణిస్తున్నాయని తెలిపారు. ప్రజల హక్కుల కోసం కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దగూడెం సర్పంచ్ పుష్పలత శివకుమార్, ఉపసర్పంచ్ పోలికమ్మ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎంపీ డీకే అరుణ సమక్షంలో బీజేపీలోకి మిట్టమిది బాలరాజ్ చేరిక

- కార్పొరేషన్ ఎన్నికల వేళ 6వ డివిజన్ బీజేపీ టికెట్‌పై ఆశలు

మహబూబ్‌నగర్, జనవరి 24 ( ప్రజా జ్యోతి బ్యూరో ) బీజేపీ దళిత మోర్చ అధ్వర్యంలో మిట్టమిది బాలరాజ్ భారతీయ జనతా పార్టీలో చేరారు. ఎంపీ డీకే అరుణ సమక్షంలో బాలరాజ్‌కు పార్టీ కండువా కప్పి బీజేపీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రాబోయే కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో 6వ డివిజన్ నుంచి బీజేపీ టికెట్‌ను ఆశిస్తున్నట్లు బాలరాజ్ పేర్కొన్నారు. బీజేపీ సిద్ధాంతాలు, కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు



కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ, బాలరాజ్ లాంటి యువ నాయకుల చేరికతో బీజేపీ మరింత బలపడుతుందని అన్నారు. నగర అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పార్టీ ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పద్మజా రెడ్డి, దళిత మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండయ్య, దళిత మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి మిట్ట మిది నాగరాజ్, గోవింద్ నాయక్, కిరణ్ కుమార్ రెడ్డి, శ్రీరాములు, కృష్ణవర్ధన్ రెడ్డి శివకుమార్, లింగం, తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేష్ గౌడ్‌పై దాడి చేసిన వారిని శిక్షించాలి

- భూత్పూర్ చౌరస్తాలో భగ్గుమన్న నిరసనలు
- దాడి చేసిన వారిపై తక్షణ చర్యలు తీసుకోవాలంటూ బీసీ సంఘాలు, బీఆర్ఎస్ నేతల ర్యాలీ

భూత్పూర్, జనవరి 24: మండల పరిధిలోని మదిగట్ల గ్రామానికి చెందిన వెంకటేష్ గౌడ్‌పై జరిగిన దాడి ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తమైంది. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు భూపతి రెడ్డిలపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ వివిధ మండలాల నుంచి వచ్చిన బీసీ సంఘాల నాయకులు, బీఆర్ఎస్ పార్టీ నేతలు శుక్రవారం భూత్పూర్ చౌరస్తా నుంచి ర్యాలీ నిర్వహించారు. ప్రధాన కూడలికి చేరుకున్న అనంతరం నిరసన కార్యక్రమం చేపట్టిన వారు, దాడి ఘటనను తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా బీసీ సంఘాల నాయకులు మాట్లాడుతూ, వెంకటేష్ గౌడ్‌పై జరిగిన దాడి ప్రజాస్వామ్య వ్యవస్థపై దాడితో సమానమని వ్యాఖ్యానించారు. రాజకీయ పలుకుబడి ఆధారంగా దాడులకు పాల్పడితే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే కేసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, భూపతి రెడ్డిలను కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని కోరారు. ఈ నిరసన



కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ నాయకులు, చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చిన బీసీ యువకులు, సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని నినాదాలు చేశారు. బాధ్యులపై చర్యలు తీసుకునే వరకు పోరాటం కొనసాగుతుందని హెచ్చరిస్తూ, వెంటనే న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బస్వరాజ్ గౌడ్, నారాయణ గౌడ్, నరేష్, రమేష్, మురళి గౌడ్, రాజు, వెంకటేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జమ్ములమ్మ బ్రహ్మోత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు:అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ

గద్వాల జనవరి 24(ప్రజా జ్యోతి ప్రతినిధి): జమ్ములమ్మ బ్రహ్మోత్సవాలలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సంబంధిత శాఖల అధికారులు తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ ఆదేశించారు.శుక్రవారం కలెక్టర్ కార్యాలయం



లోని కాన్ఫరెన్స్ హాల్లో ఈ నెల 27 నుంచి ప్రారంభమవుతున్న జమ్ములమ్మ బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ,ప్రతి మంగళ,శుక్ర వారాల్లో వేలాది సంఖ్యలో భక్తులు ఆలయానికి వస్తారని,వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశించారు. ఆలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి,బారి కేడ్లు ఏర్పాటు చేసి క్యూలైన్లను సక్రమంగా నిర్వహించాలన్నారు.భక్తులకు తాగునీటి ఏర్పాటు,మరుగుదొడ్లు, పరిశుభ్రతకు తగు చర్యలు తీసుకోవాలన్నారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా తగిన పోలీసు బందోబస్తు ఏర్పాటు,ట్రాఫిక్ నిర్వహణ,భద్రత,పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని పోలీసు శాఖకు సూచించారు. ఎమర్జెన్సీ సేవలను అందుబాటులో ఉంచాలని,మెడికల్ క్యాంపులను ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేయాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు ఆదేశించారు.ప్రత్యేక బస్ షెల్టర్ ఏర్పాటు చేసి,అక్కడ మాత్రమే డ్రైవర్లు బస్సులు పార్క్ చేయాలని,రోడ్లపై పార్కింగ్ చేయకుండా చూడాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు.ప్రధాన రహదారులపై ఉన్న వైన్ షాపుల కారణంగా ఏవైనా అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా తగు చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ శాఖను ఆదేశించారు.విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చూడాలని, కిందకు వేలాడే విద్యుత్ తీగలు ఉంటే వాటిని పైకి సరి చేయించాలని విద్యుత్ శాఖ అధికారికి సూచించారు.చెరువు కట్ట పైనుంచి జలాశయంలోకి భక్తులు వెళ్లకుండా నిరంతర పర్యవేక్షణ చేయించాలని,నీటి ప్రమాదాలు జరిగితే భక్తులను రక్షించడానికి గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని పేర్కొన్నారు.దేవాదాయ శాఖ తరపున అవసరమైన భాషల్లో సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు.జమ్ములమ్మ ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సంబంధిత శాఖల అధికారులందరూ సమన్వయంతో పనిచేసి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని అదనపు కలెక్టర్ పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో జమ్ములమ్మ ఆలయ ఈఓ పురేందర్,జిల్లా మత్స్యశాఖ అధికారిని షకీలా భాను,గద్వాల తహసీల్దార్ మల్లికార్జున్,మున్సిపల్ కమిషనర్ జానకి రామ్ సాగర్,ఎక్సైజ్ అధికారి గణపతి రెడ్డి, సిఐ టంగుటూరి శ్రీను,విద్యుత్ శాఖ ఏఈ శివకుమార్,తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయాలకు పునాది యూత్ కాంగ్రెస్

- దేశ భవిష్యత్తును నిర్దేశించేది యువతే
- సోషల్ మీడియాలో యూత్ కాంగ్రెస్ ముందుండాలి
- యువశక్తితో కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేద్దాం
- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి


వనపర్తి ప్రతినిధి, జనవరి 24 (ప్రజా జ్యోతి): రాజకీయాల్లో యూత్ కాంగ్రెస్ కీలకమైన పునాదిగా నిలుస్తోందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి అన్నారు. శనివారం వనపర్తి పట్టణంలోని ఎంవైఎస్ ఫంక్షన్ హాల్‌లో వనపర్తి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య అధ్యక్షతన నిర్వహించిన జిల్లా యూత్ కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. యూత్ కాంగ్రెస్ నుంచి రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన నాయకత్వం ఎప్పుడూ పటిష్టంగా ఉంటుందన్నారు. పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్క యువకుడు రోజుకు కనీసం రెండు గంటలు కేటాయించి పనిచేయాలని సూచించారు. సోషల్ మీడియాలో కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ పార్టీ దుష్ప్రచారం చేస్తోందని, అలాంటి తప్పుడు ప్రచారాలను యూత్ కాంగ్రెస్ యువకులు ఎప్పటికప్పుడు ఖండిస్తూ చురుగ్గా స్పందించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. భారతదేశ భవిష్యత్ ప్రధానిగా రాహుల్ గాంధీని చేసే వరకు యువత విశ్రమించకుండా కృషి చేయాలని, ఆ బాధ్యతలో యువకులదే ప్రధాన పాత్ర అని తెలిపారు. ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో వనపర్తి నియోజకవర్గంలో 40 మందికి పైగా యువకులు సర్పంచులుగా గెలుపొందడం




కాంగ్రెస్ పార్టీ యువతకు ఇస్తున్న ప్రాధాన్యతకు నిదర్శనమన్నారు. నియోజకవర్గ పరిధిలో నెలకు ఒకసారి యూత్ సమావేశాలు నిర్వహించాలని, ప్రత్యక్ష రాజకీయాలపై ఆసక్తి ఉన్న యువకులకు సర్వేల ఆధారంగా అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. గ్రామాల్లో రైతు కూలీలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి కృషి చేయాలన్నారు. జిల్లాల పునర్విభజనపై అవగాహన లేకుండా కొందరు బీఆర్ఎస్ నాయకులు ప్రజలను అయోమయానికి గురిచేస్తున్నారని, అలాంటి ప్రచారాలకు తగిన సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. భేదాభిప్రాయాలు ఎంత ఉన్నా అందరూ కలిసికట్టుగా పనిచేసి కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ కార్యక్రమాలను 'విత్ ఐవైసీ' యాప్‌లో నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డు అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఇన్‌చార్జి సయ్యద్ ఖలీద్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీద్, వనపర్తి జిల్లా అధ్యక్షులు వాకిటి ఆదిత్య, శివాంత్ రెడ్డి, సుకన్యతో పాటు ఆయా మండలాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి:జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్

గద్వాల జనవరి 24(ప్రజా జ్యోతి ప్రతినిధి): మున్సిపల్ ఎన్నికలను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించే బాధ్యత రిటర్నింగ్,అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులపై ఉందని జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్





అన్నారు.శనివారం ఐడిఓసి సమావేశపు మందిరంలో ఆర్వోలు,ఏఆర్ఓలకు ఎన్నికల విధులపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ మాట్లాడుతూ, చాలామందికి గ్రామపంచాయతీ ఎన్నికల్లో విధులు నిర్వర్తించిన అనుభవం ఉన్నప్పటికీ ప్రస్తుత మున్సిపల్ ఎన్నికల్లో పార్టీల పరంగా అభ్యర్థులు పోటీ చేస్తున్నందున జిల్లా ఎన్నికల యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలన్నారు.నామినేషన్ల స్వీకరణ,పరిశీలన, ఉపసంహరణ ప్రక్రియలు నిబంధనల ప్రకారం నిర్వర్తించాలని సూచించారు.ఎన్నికల సంఘం ముద్రించిన హ్యాండ్ బుక్ ను క్షుణ్ణంగా అధ్యయనం చేసి దాని ప్రకారం తమకు కేటాయించిన విధులను నిర్వర్తించాలన్నారు.కౌంటింగ్ సమయంలో వ్యాలిడ్,ఇన్ వ్యాలిడ్ బ్యాలెట్ పేపర్ల విషయంలో నిర్ణయం తీసుకునే ముందు ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ముందుకెళ్లాలన్నారు.ఎన్నికల విధుల్లో ఏమైనా సందేహాలు ఉంటే ముందుగానే మాస్టర్ ట్రైనర్స్ ను అడిగి పరిష్కరించుకోవాలని పేర్కొన్నారు.విధుల్లో అలసత్వం వహించే వారిపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. జిల్లా ఎన్నికల యంత్రాంగం అప్రమత్తంగా ఉంటూ సర్పంచ్ ఎన్నికల మాదిరే మునిసిపాలిటీ ఎన్నికలను విజయవంతం చేయాలని కలెక్టర్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.అంతకు ముందు రాష్ట్ర శిక్షకులు హరినాథ్ రెడ్డి హైదరాబాదు నుంచి ఎన్నికల విధులపై వర్చువల్ గా అవగాహన కలిగించారు.అనంతరం మాస్టర్ ట్రైనర్స్ రిటర్నింగ్,అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు క్షుణ్ణంగా శిక్షణ ఇచ్చారు.ఈ శిక్షణా కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు,జెడ్పి డిప్యూటీ సీఈవో నాగేంద్రం,ఎన్నికల శిక్షణ నో డల్ అధికారి రమేష్ బాబు,మున్సిపల్ కమిషనర్లు,మాస్టర్ శిక్షకులు, తదితరులు పాల్గొన్నారు.7

## నల్లమల్లలో మావోయిస్టుల అరెస్ట్ కలకలం రేపింది

- ఇద్దరు నక్సల్స్ పై 28 లక్షల రివార్డు ఉంది
- ముగ్గురు నక్సల్స్ సానుభూతిల అరెస్ట్
- మావోష్టులు జనజీవన స్రవంతిలో జీవనం కొనసాగించాలి
- నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్

నాగర్ కర్నూల్ జనవరి 24 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) నాగర్ కర్నూల్ జిల్లా నల్లమల్ల అచ్చంపేట ప్రాంతంలో.. మావోయిస్టుల కార్యకలాపాలను పునరుద్ధరించడానికి కుట్ర పన్నుతున్న నేపథ్యంలో ఇద్దరు కీలక మావోయిస్టు నేతలతో పాటు ముగ్గురు సానుభూతి పరులను శనివారం అరెస్టు చేయడంతో నల్లమల్ల ప్రాంతంలో కలకలం రేపిన ఘటన చోటుచేసుకుంది. నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ వెల్లడించిన వివరాల మేరకు ఇలా ఉన్నాయి. మావోయిస్టు ఏవన్ మీసాల సల్మాన్



అలియాస్ సంతోష్ అలియాస్ నాగరాజ్ సీఎం సభ్యుడు కాగా మిలిటరీ ఇన్స్పెక్టర్ టీం కమాండర్ ఇతనిపై ప్రభుత్వపరంగా 20 లక్షల రివార్డు ఉన్నది. ఎటు సాన్ బట్టి మీసాల సల్మాన్ భార్య డి, వి, సి,ఎం స్థాయి క్యాడర్ ఈమెది. అదేవిధంగా సానుభూతిపరులుగా ఏ 3 ఎల్లా అంబయ్య ప్రభుత్వ ఉపాధ్యాయుడు ప్రజా ఫ్రంట్ జిల్లా కో కన్వీనర్, ఎ 4 జక్క బాలయ్య అమ్రాబాద్ మండలం మన్ననూరు గ్రామంలో పెట్రోల్ పంపు ఉన్నది సివిల్ లిబర్టీస్ కమిటీ జాయింట్ సెక్రెటరీ. అదేవిధంగా ఏ పై లింగాల మండలానికి చెందిన మన్నెట్టి యాదయ్య రైతు అరెస్టు చేయడం జరిగిందని ఎస్పీ సంగ్రామ్ సింగ్



పేర్కొన్నారు.

పోలీసుల తనఖీలో పట్టుబడ్డ వైనం:
24వ తేదీ ఉదయం 11 గంటల ప్రాంతంలో మన్ననూర్ గ్రామం నుంచి అచ్చంపేట వైపు ఎర్టిగా కార్లో వస్తుండగా పోలీసుల తనఖీ లో నక్సల్స్ పట్టుబడగా వీరి వద్ద నుంచి 1,25,000 నగదు తో పాటు ఒక రేడియో ఐదు జిలాస్టిన్ ఏకే 47 తుపాకులకు సంబంధించిన తూటాలను స్వాధీనం పోలీసులు చేసుకున్నారు

భారీ విద్వాంసాల్లో మీసాల సల్మాన్ పాత్ర కీలకం
అరెస్ట్ అయినా నక్సల్ సల్మాన్ గతంలో అనేక దాడుల్లో ప్రత్యక్షంగా పాల్గొని 1999 రెమెడీ చర్ల వద్ద ల్యాండ్ మైండ్ పేల్చి పదిమంది పోలీసు మృతి కాగా 2014లో కసాన్పాడు అంబుష్లో 17 మంది సిఆర్పిఎఫ్ జవాన్ల మృతి కి కారకుడు అదేవిధంగా 2021లో ఐదుగురి జవాన్ల మృతి చెందిన దాంట్లో సల్మాన్ పాత్ర కీలకం

మీసాల సల్మాన్ నల్లమల్ల లోతట్టు ప్రాంతంలో నక్సలిజం విస్తరించడమే లక్ష్యం:
అగ్ర నేతల ఆదేశాల మేరకు చత్తీస్గఢ్ తెలంగాణ సరిహద్దుల్లోని ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా నల్లమల్ల ప్రాంతంలో మావోయిస్టుల కార్యకర్తలను మళ్లీ పుంజుకునే విధంగా చేపట్టడమే ఏకైక లక్ష్యంగా మీసాల సల్మాన్ ప్రధాన భూమిక.. అదే క్రమంలో నల్లమల్ల ప్రాంతానికి చెందిన ముగ్గురు కోవర్టులను నియమించుకొని, నక్సల్ కార్య కళా పాలను విస్తరించడమే ఏకైక లక్ష్యం

జనజీవన స్రవంతిలో జీవనం కొనసాగించాలి ఎస్పీ సంగ్రామ్ సింగ్
మావోయిస్టులు లొంగిపోయి జనజీవన స్రవంతిలో జీవనం కొనసాగించాలని ప్రభుత్వపరంగా పునరావాస గమనం చేయాలని ఎస్పీ సంగ్రామ్ సింగ్ విజ్ఞప్తి చేశారు. అదే మాదిరిగా ఎవరైనా నక్సలైట్ సానుభూతిపరులు వారికి సహకరించిన వారిపై పోలీస్ శాఖ పరారమైన కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. ఈ ప్రెస్ మీట్ కార్యక్రమంలో అచ్చంపేట డిఎస్పి పల్లె శ్రీనివాస్ సిఐ నాగరాజు ఎస్సై సద్దాం హుస్సేన్ పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు

## ఎంఎల్‌టీ పరీక్షల్లో గద్వాల జిల్లా సెకండ్ టాపర్‌గా నక్కల విజయరాణి

కేటిదొడ్డి జనవరి 24(ప్రజా జ్యోతి): జోగులాంబ గద్వాల జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాల,కేటీ దొడ్డి గ్రామానికి చెందిన విద్యార్థిని నక్కల విజయరాణి ఎంఎల్‌టీ పరీక్షల్లో గద్వాల జిల్లా స్థాయిలో సెకండ్ టాపర్‌గా నిలిచి కళాశాలకు,గ్రామా



నికి గర్వకారణంగా నిలిచింది.నక్కల నర్సింలు,నక్కల లక్ష్మి దంపతుల కూతురైన విజయరాణి కఠిన శ్రమ, పట్టుదలతో ఈ ఘనతను సాధించిందని ఎం ఆర్ పి ఎస్ నాయకులు అభినందించారు.ఈ సందర్భంగా కేటిదొడ్డి ఎంఆర్‌పీఎస్ మండల ఇంచార్జి గువ్వలదిన్నె జంబయ్యమాదిగ ఆధ్వర్యంలో నక్కల విజయరాణిని ఘనంగా శాలువాతో సత్కరించి, సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ నాయకులు పాల్గొని విజయరాణి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంతం నుంచి జిల్లా స్థాయిలో ప్రతిభ చూపిన విజయరాణి ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలిచిందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఇర్కిచేడు దిందప్ప మాదిగ,కే టి దొడ్డి గ్రామ అధ్యక్షులు నక్కలనర్సింలు మాదిగ,చిన్నరెడ్డి మాదిగ, విష్ణుమాదిగ,నర్సింలు మాదిగ,గోపి మాదిగ,సూర్య బాయ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసాపై స్పష్టత ఏది..?

– ప్రభుత్వం వెంటనే కార్యాచరణ ప్రకటించాలి
– టీఆర్ఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు హింగే భాస్కర్



**ఎల్కతుర్తి జనవరి 24 (ప్రజా జ్యోతి) :** రైతు భరోసాపై స్పష్టత ఏది..? అని తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి కరీంనగర్ జిల్లా, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు హింగే భాస్కర్ ప్రశ్నించారు. ప్రభుత్వం వెంటనే కార్యాచరణ ప్రకటించాలని డిమాండ్ చేశారు. వివరాల్లోకి వెళ్ళితే శనివారం ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామానికి చెందిన హింగే భాస్కర్ మీడియాతో టిఆర్ఆర్ఎస్ నేతలతో కలిసి మాట్లాడుతూ, ఎన్నికలకు ముందు ఎలాంటి షరతులు లేకుండా ప్రతి రైతుకు ప్రతి ఎకరాకు సంవత్సరానికి రూ. 15000 చొప్పున రైతు భరోసా అందిస్తామని ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇప్పటివరకు పథకం అమలుపై స్పష్టత ఇవ్వకపోవడం వల్ల రైతుల్లో అయోమయం నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు సంక్షేమమే లక్ష్యంగా రూపొందించిన రైతు భరోసా పథకాన్ని క్రమబద్ధంగా పారదర్శకంగా అమలు చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని తెలిపారు. ప్రతి పంట కాలములో రైతులకు భరోసాగా నిలవాల్సిన ఈ పథకం విషయంలో స్పష్టమైన కార్యాచరణ లేకపోవడం వల్ల ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందన్న విశ్వాసం దెబ్బతినే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. గత ప్రభుత్వాల కంటే మెరుగైన పాలన రైతులకు మరింత మేలు జరుగుతుందన్న ఆశతో.. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నమ్మి ప్రజలు అధికారంలోకి తీసుకొచ్చారని గుర్తు చేశారు. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. రైతుల ఆశలు, విశ్వాసాలు దెబ్బతినకుండా చూడాలంటే రైతు భరోసా పథకం అమలుపై తక్షణమే స్పష్టమైన నిర్ణయాలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. రైతు భరోసా పథకం కింద ప్రతి సంవత్సరం ఏ తేదీ వరకు ఎంత మొత్తాన్ని ఏ విధంగా రైతులకు అందించనున్నారో ప్రభుత్వం స్పష్టంగా ప్రకటించి రైతులు అయోమయానికి గురికాకుండా చూడాలని రాష్ట్ర రైతులు వినయపూర్వకంగా బలంగా కోరుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు రక్షణ సమితి జిల్లా ఉపాధ్యక్షుడు హింగే రవీందర్, అంబీర్ శ్రీనివాస్, కోదాటి మాధవరావు, మధుకర్, తదితరులు పాల్గొన్నారు.

# భద్రకాళీ అమ్మవారిని దర్శించుకున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తులు

– ప్రత్యేక పూజలు, మహాదాశీర్వచనం





**హనుమకొండ జనవరి 24 (ప్రజాజ్యోతి) :** వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధి గాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానంను శనివారం ఉదయం హనుమకొండ, వరంగల్, ములుగు, జనగామ, మహబూబాబాద్ మరియు భూపాలపల్లి జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవస్థానం స్నపన మండపంలో మహాదాశీర్వచనం నిర్వహించి, అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు. భద్రకాళీ అమ్మవారి దివ్య ఆశీస్సులు పొందిన న్యాయమూర్తులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. తదనంతరం దేవాదాయ శాఖ ఉప కమిషనర్?గా అదనపు బాధ్యతలు స్వీకరించిన రామల సునీతకు దేవస్థానం తరపున ఘన సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ డా. బి. శివసుబ్రహ్మణ్యం, ధర్మకర్తలు తొనుపునూరి వీరన్న, గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, ఓరుగంటి పూర్ణచందర్, శ్రీమతి మోతుకూరి రామేశ్వరరావు, నార్ల సుగుణ, బింగి సతీష్, అనంతుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్చకులు భద్రకాళీ శేషు అయ్యగారు పుష్పగుచ్చాలు అందజేసి, దుశ్శాలువలతో సత్కరించి మెమొంటోలు బహూకరించారు.

# భక్తుల సేవలో రాధా టిఎంటి స్టీల్







**మేడారం/ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం సమ్మక్క – సారలమ్మ మహా జాతర సందర్భంగా భక్తుల సౌకర్యార్థం రాధా టిఎంటి స్టీల్ సంస్థ గత మూడు జాతరల నుండి నిరంతరంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కంపెనీ ఎండీ సుమన్? సరాఫ్?, డైరెక్టర్? అక్షత్? సరాఫ్? తెలిపారు. ఈ క్రమంలో శనివారం మేడారంలో ఏర్పాటు చేసిన ఉచిత మినరల్? వాటర్? పంపిణీ కేంద్రాలను వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మేడారం గ్రామ పంచాయతీ కార్యాలయ సమీపంలో ఏర్పాటుచేసిన మినరల్ వాటర్ పంపిణీ కేంద్రాన్ని తెలంగాణ రాష్ట్ర స్త్రీశిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ(సీతక్క) ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా సుమన్? సరాఫ్? మాట్లాడుతూ..ఆసియా ఖండం నలుమూలల నుండి లక్షలాది మంది భక్తులు హాజరయ్యే మేడారం సమ్మక్క – సారలమ్మ మహా జాతరలో భక్తుల దాహార్తిని తీర్చాలనే లక్ష్యంతో ఉచిత మినరల్? వాటర్? కేంద్రాలను ఏర్పాటుచేసినట్లు తెలిపారు. ఈ కేంద్రాల ద్వారా జనవరి 24 నుండి ఫిబ్రవరి 1 వరకు భక్తులకు ఉచితంగా మినరల్? వాటర్? పంపిణీ చేస్తామని అన్నారు. అలాగే మేడారం ప్రాంతంతో పాటు జాతరకు వచ్చే ప్రధాన మార్గాలు,కీలక ప్రదేశాల్లో భక్తులకు అవగాహన కల్పించే బోర్డులను సైతం ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక వ్యాపారం నిర్వహిస్తున్న సంస్థగా,సమాజ సేవలో భాగస్వామ్యం కావడం తమ బాధ్యతగా భావిస్తున్నామని అన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలకు తాము ఎల్లవేళలా అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా డిపిఓ కొండా వెంకయ్య పలువురు ప్రజాప్రతినిధులు, కంపెనీ ప్రతినిధులైన కంపెనీ జీఎం వీరేష్?కుమార్?,ఏజీఎం నరేష్? గౌడ్?,వరంగల్? ఉమ్మడి జిల్లా ఇన్?చార్జి వెంకటేశ్?, కంపెనీ డీలర్? గంగిశెట్టి శ్రీని వాస్?,లయన్ నాగరాజు, లయన్ చంచు రమేష్, లయన్ సానికొమ్ము రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దేశాయి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ

సేవా కార్యక్రమాలు విస్తరంప చేస్తామన్న 'రవిందర్ గౌడ్'





**ఆత్మకూరు, జనవరి 24 (ప్రజాజ్యోతి) :** చలికాలాన్ని పురస్కరించుకొని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిరుపేదలు, వృద్ధులు, అవసరమైన వారికి దుప్పట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ఆత్మకూరు మండలంలోని తిరుమలగిరి గ్రామంలో ఆత్మకూర్ దేశాయి లయన్స్ క్లబ్ అధ్యక్షుడు, కాంగ్రెస్ పరకాల నియోజకవర్గం సేవాదళ్ అధ్యక్షుడు ఏరుకొండ రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగింది. అనంతరం ఆత్మకూరు మండలంలోని గూడెప్పాడు బస్టాండ్ వద్ద అరటి పండ్లు అమ్మే వారికి గొడుగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రవిందర్ గౌడ్ మాట్లాడుతూ.. సమాజ సేవే లక్ష్యంగా లయన్స్ క్లబ్ అనేక సేవా కార్యక్రమాలు చేపడు తోందని తెలిపారు. చలికాలంలో పేదలకు దుప్పట్లు ఎంతో ఉపయుక్తమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగి స్తామని వెల్లడించారు. పేదవారికి సహాయం చేయడంలో తన వంతు సహాయంగా ముందుకు వచ్చి సేవా కార్యక్రమాలు చేస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సర్పంచ్ బూర దేవేంద్ర రాజేందర్, లయన్స్ రాజు, సోమయ్య, అనిత, దేవేందర్, రామకృష్ణ, టీ.సత్యనారా యణ, నాగ బండి శివప్రసాద్, పాపని రవీందర్, రేవూరి దేవేందర్ రెడ్డి,బాదం వెంకటేశ్వర్లు, లయన్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అగ్రంపహాడ్ జాతరకు నిధులు

# కేటాయించక పోవటం దురదృష్టకరం

బీజేపీ నేత పగడాల కాళీ ప్రసాద్ రావు





**ఆత్మకూరు, జనవరి 24 (ప్రజాజ్యోతి) :** ఆత్మకూరు మండలంలోని మినీ మేడారంగా ప్రసిద్ధిగాంచిన అగ్రంపహాడ్ జాతరను బీజేపీ ఆత్మకూరు మండల శాఖ అధ్యక్షులు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి, బీజేపీ పరకాల కంటెస్టెడ్ ఎమ్మెల్యే పగడాల కాళీ ప్రసాద్ రావు సందర్శించారు. ఈ సందర్భంగా అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జాతర లో ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం వారు మాట్లాడుతూ.. లక్షలాది మంది భక్తులు దర్శించుకునే ఈ జాతరకు ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించక పోవడం దురదృష్టకరమని విమర్శించారు. జాతర ప్రాంగణంలో అసంపూర్తిగా నిర్మించిన మరుగుదొడ్లను పరిశీలించి, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్రాగునీరు, స్నాన ఘట్టాలు, మరుగుదొడ్లు తదితర మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే జాతర చుట్టూ ఉన్న వ్యవసాయ భూములను భక్తుల సౌకర్యార్థం వినియోగించుకునేందుకు రైతులకు తగిన పరిహారం చెల్లించి ఉపయోగించుకుంటే బాగుంటుందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సంద్ర మధు, జిల్లా ఉపాధ్యక్షులు రాదారపు శివకుమార్, జిల్లా కౌన్సిల్ సభ్యులు గట్టు వేణు గౌడ్, చౌల్లపల్లి సర్పంచ్ మోరే రాజేశ్వరరావు, మాజీ సర్పంచ్ గుల్లపెల్లి వెంకన్న, మాజీ మండల అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం, బలవంతుల రాజు, మండల ప్రధాన కార్యదర్శి రవ్వ శివప్రసాద్, ఉపాధ్యక్షులు పూజారి రవి, పీసాల సాంబయ్య, వజ్ర రవికుమార్, కోశాధికారి జక్కుల మహేందర్, మహిళా మోర్చా అధ్యక్షురాలు వేములపల్లి శ్రీలత, బీజేవైఎం మండల అధ్యక్షుడు పోరెడ్డి ప్రదీప్ రెడ్డి, మాటేటి మహేందర్, ఆవుల వెంకన్న, బొరిగం వీరన్న, యాదగిరి, సుమన్‌తో పాటు వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆత్మీయ అభినందన సభ

• పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తాం • సర్పంచ్ బండి రేణుక శంకర్





**పరకాల, జనవరి 24, (ప్రజాజ్యోతి) :** నడికూడ మండలం చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో శనివారం రోజున చర్లపల్లి గ్రామ పంచాయతీకి నూతనంగా ఎన్నికైన పాలక వర్గానికి చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో ఘనంగా సన్మానించారు. ఈ సమావేశానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ అధ్యక్షత వహించగా సర్పంచ్, వార్డు మెంబర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అధ్యక్ష అచ్చ సుదర్శన్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల సంఖ్య పెరగడానికి సహాయ సహకారాలు అందించాలని అన్నారు. అనంతరం సర్పంచ్ బండి రేణుక శంకర్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహాయ సహకా రాలు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు. అనంతరం సర్పంచ్ బండి రేణుక శంకర్, ఉప సర్పంచ్ మామిడాల శ్రీనివాస్ రెడ్డి వార్డు మెంబర్లు భీముడి విజయ, తూర్పాటి ఐలయ్య, భనువారి తిరుపతమ్మ, పొడిశెట్టి బ్రహ్మం, మీనుగు దేవేందర్, శీలం కవిత, పరిషవేణి కుమారస్వామి, పరిష బోయిన స్వరూప, శీలం రాకేష్, గంగారం నాగలక్ష్మి, బొల్లారం ప్రత్యూష లను పాఠశాల ఉపాధ్యాయ బృందం, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్, అంగన్వాడీ టీచర్స్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు లకావత్ దేవా కంచరాజు కుమార్ పుల్లూరి రామకృష్ణ, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ కందికట్ల రమ, అంగన్వాడీ టీచర్స్ భీముడి లక్ష్మి నందిపాటి సంధ్య పాల్గొన్నారు.

# నర్సంపేట మున్సిపాలిటీపై బీజేపీ జెండా ఎగరెద్దాం

• బీఆర్ఎస్ దారుణాలు చూశాం..
• ఇప్పుడు కాంగ్రెస్ వైఫల్యాలు చూస్తున్నాం...
• నర్సంపేటలో నిజమైన ప్రత్యామ్నాయం బీజేపీయే....
• జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్






**నర్సంపేట జనవరి 24 (ప్రజా జ్యోతి) :** నర్సంపేట మున్సిపాలిటీలో బీజేపీ విజయ సంకల్ప సభ లో పాల్గొన్న బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ రానున్న మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో నర్సంపేట నియోజకవర్గ ఎన్నికల వార్డు ఇన్చార్జుల మరియు పోటీకి సిద్ధమైన అభ్యర్థుల విజయ సంకల్ప సభ బిజెపి పట్టణ కార్యాలయంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా బిజెపి జిల్లా అధ్యక్షలు గంట రవికుమార్, నియోజకవర్గ ఎన్నికల ఇన్చార్జి శ్రీమతి రావు పద్మ, జిల్లా ఎన్నికల కో కన్వీనర్ కంభంపాటి పుల్లారావు పాల్గొన్నారు. అనంతరం రవికుమార్ మాట్లాడుతూ నర్సంపేట మున్సిపాలిటీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని నాయకులకు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేయడం జరిగింది. అలాగే కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో ప్రవేశపెట్టిన ప్రతి పథకానికి ప్రతి ఇంటికి చేరవేసేలా ప్రతి కార్యకర్త కంకణబద్ధంగా పనిచేయాలని సూచించారు. బిజెపికి 60 శాతం ఓట్లు వేయించే విధంగా ప్రణాళిక చేసుకోవాలని సూచించారు. గతంలో బీజేపీ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ అభివృద్ధికి చేసిన ఉద్యమాలు ప్రజలకు ఒక్కసారి గుర్తుచేసి, ఓటు అడగాలని అన్నారు. రాబోవు ఎన్నికలకు సంబంధించిన కార్యాచరణపై స్థానిక నాయకులతో కలసి చర్చించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎన్నికల కో కన్వీనర్ వడ్డేపల్లి నరసింహులు, జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ తాబేటి వెంకట్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్, గడల కుమార్, కందిమల్ల మహేష్, జిల్లా కార్యదర్శులు గుడుపూడి రాధాకృష్ణ, గోకే వెంకటేష్,మంద శ్రీనివాస్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు పోలేపాక మార్టిన్ లూథర్, యువ మోర్చా జిల్లా అధ్యక్షులు ఎర్రగోల్ల భరత్ వీర్,మండల అధ్యక్షులు గూడూరు సందీప్,జిల్లా నాయకులు బండి సాంబయ్య యాదవ్, కనుకుంట్ల రంజిత్ కుమార్,ఎరుకల రఘునారెడ్డి పొట్టి శ్రీనివాస్ గుప్తా, నియోజకవర్గ నాయకులు శీలం సత్యనారాయణ,జుర్రు రాజు, కొనుముల పృధ్వీరాజ్,పంజర్ల రామ్, పొదిళ్ళ రామచందర్, మండల ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# సెల్ ఫోన్ అప్పగింత



**శాయంపేట జనవరి 24 ప్రజా జ్యోతి :** మండలంలోని సూరంపేట గ్రామానికి చెందిన ఈరబోయిన రాజేష్ ఇటీవల సెల్ ఫోన్ పోగొట్టుకున్నాడు, దీంతో స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా శనివారం ఎస్సై జక్కుల పరమేశ్వర్ సెల్ ఫోన్ యొక్క సిఈఐఆర్ పోర్టర్లో నమోదు చేసి ట్రేస్ చేసి మొబైల్ ను పట్టుకొని బాధితునికి అప్పగించారు. దీంతో బాధిత కుటుంబ సభ్యులు పోలీసు వారికి కృతజ్ఞతలు తెలియజేసి సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# కూతురు అంటే భారం కాదు వరం

– డాక్టర్ సాయి కృష్ణ



**శాయంపేట జనవరి 24 ప్రజా జ్యోతి :** కూతురు అంటే భారంగా కాకుండా వరంగా భావించాలని డాక్టర్ సాయి కృష్ణ అన్నారు. శనివారం జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా మండలంలోని సోషల్ వెల్ఫేర్ గర్ల్స్ హాస్టల్ బాలికలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సాయి కృష్ణ మాట్లాడుతూ బాలికల సంరక్షణ ,బాలికల విద్యా యొక్క ఆవశ్యకత గురించి తెలియజేశారు. ఆడపిల్లలని పుట్టనివ్వాలి వాళ్ళని చదువు కొనివ్వాలి, వాళ్ళని రక్షించాలి అని అన్నారు. లింగనిర్ధారణ పరీక్షలు చెయ్యరాదు చేసిన చట్టరీత్యా నేరం శిక్షా అర్హులు అని అన్నారు. బాలికల చేత బాలిక సంరక్షణ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్ఎన్ శోభ,హెచ్ఈఓ సంపత్, సూపెర్వైసోర్ మల్లేశం, ఏఎన్ఎం శ్రావణి, ఆశ వర్కర్లు, స్కూల్ ప్రిన్సిపాల్, టీచర్స్,విద్యార్థులు పాల్గొన్నారు.


# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మోకుదెబ్బ రమేష్ గౌడ్



**నల్లబెల్లి,జనవరి 24 (ప్రజా జ్యోతి) :** నల్లబెల్లి మండలం రుద్రగూడెం గ్రామానికి చెందిన అనంతుల రాజు కుమార్ గౌడ్ తండ్రి రాములు గౌడ్ అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ మృతుని నివాసానికి చేరుకుని రాములు గౌడ్ పార్తివ దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ రాములు గౌడ్ మరణం కుటుంబానికి తీరనిలోటని పేర్కొంటూ, ఈ కష్టసమయంలో గౌడ సమాజం అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు అశోద భాస్కర్, ఎండి. పాషా, పాయినేని రాజేశ్వర్ రావు, నల్లబెల్లి మాజీ వైస్ ఎంపీపీ గందె శ్రీనివాస్ గుప్త, సీఐ పుల్లూరి రంజిత్ గౌడ్ పాల్గొన్నారు. అలాగే గౌడ సంఘం నాయకులు తిప్పని రవీందర్ గౌడ్, డీలర్ కక్కెర్ల యాదగిరి గౌడ్, అనంతుల వెంకటేశ్వర్లు గౌడ్, అనంతుల రమేష్ గౌడ్, అనగోని తిరుపతి గౌడ్, పుల్లూరి సాంబయ్య గౌడ్, నాగపూరి రవి గౌడ్, బూర కృష్ణ గౌడ్, రాజేందర్ గౌడ్, రవి గౌడ్, శ్రీనివాస్ గౌడ్, వేముల సుదర్శన్ గౌడ్, బూర్గ శ్రీనివాస్ గౌడ్, మోకుదెబ్బ దుగ్గొండి మండలం అధ్యక్షులు తడుక కొమురయ్య గౌడ్, తాబెటి ప్రవీణ్ గౌడ్, గండి లక్ష్మణ్ గౌడ్, గాదెగోని బైక్సపతి గౌడ్, మాధాసి రవి తదితరులు పాల్గొన్నారు.

## రానున్న మున్సిపల్ ఎన్నికల్లో 'నర్సంపేటలో అభివృద్ధే బీజేపీ నినాదం'తో ప్రజల వద్దకెళ్తాం

– వివిధ పార్టీల నుండి బిజెపిలో చేరికలు
– బీజేపీ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్



**నర్సంపేట జనవరి 24 (ప్రజాజ్యోతి) :** నర్సంపేట మున్సి పాలిటీ పరిధిలోని సర్వపురం 5వ, 6వ వార్డులో ఈరోజు బీజేపీ పార్టీలో కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీల నుండి భారీగా యువకులకు మహిళలకు యువనాయకుడు అంజపెల్లి రాజు అద్వర్యలో జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి నాయకత్వంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ అధ్యక్షతన జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్, నియోజకవర్గ ఎన్నికల ఇన్చార్జి శ్రీమతి రావు పద్మ, జిల్లా ఎన్నికల కో కన్వీనర్ కంభంపాటి పుల్లారావు గార్ల చేతుల మీదుగా 100 మంది పైగా బీజేపీలో చేరడం జరిగింది. నర్సంపేట మున్సిపాలిటీలో కాషాయం జెండా ఎగరడం ఖాయం అని అత్యధిక స్థానాల్లో బీజేపీ విజయం ఖాయం అని గంట రవికుమార్ ధీమా వ్యక్తం చేశారు. దేశ అభివృద్ధి, ప్రగతి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న విశ్వగురువు భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెడుతున్న పథకాలకు ఆకర్షితులై బీజేపీ పార్టీలో చేరిన వారికి కండువా కప్పి స్వాగతించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కో కన్వీనర్ వడ్డేపల్లి నరసింహులు, జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ శీలం సత్యనారాయణ,కొనుముల పృధ్వీరాజ్,పంజర్ల రామ్, పొదిళ్ళ రామచందర్, బాల్నే జగన్ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గిరిజన తండా నుంచి జాతీయ గుర్తింపు

### ఎయిమ్స్ సీనియర్ నర్సింగ్ ఆఫీసర్ పరీక్షలో అంగోత్ బాలకు ఆల్ ఇండియా ర్యాంక్

కొండమల్లేపల్లి, జనవరి 24(ప్రజాజ్యోతి ): మండల పరిధిలో అంగోత్ తండకు చెందిన అంగోత్ బాల తండ్రి అంగోత్ సోమాజీ ఇటీవల నిర్వహించిన ఎమ్మెస్ సీనియర్ నర్సింగ్ ఆఫీసర్ పరీక్షలో ప్రతిభ చాటుతూ ఆల్ ఇండియా స్థాయిలో 861వ ర్యాంకు సాధించారు. గిరిజన ప్రాంతానికి చెందిన యువకుడు ఈ స్థాయిలో విజయం సాధించడం గర్వకారణమని పలువురు ప్రశంసించారు.ప్రస్తుతం పుదుచ్చేరి లోని ప్రతిష్టాత్మక జిప్మర్ వైద్య విద్యా సంస్థలో నర్సింగ్ ఆఫీసర్గా విధులు నిర్వహిస్తున్న అంగోత్ బాల, కఠినమైన పోటీ పరీక్షలో విజయం సాధించి తన ప్రతిభను మరోసారి నిరూపించారు. పరిమిత వనరుల మధ్య నిరంతర శ్రమ, అంకితభావంతో చదివి ఈ స్థాయికి చేరుకోవడం యువతకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు.ఈ ఘన విజయం సాధించిన సందర్భంగా అంగోత్ బాలను తండా ప్రజలు, బంధువులు, మిత్రులు, ప్రజాప్రతినిధులు హృదయపూర్వకంగా అభినందించారు. గిరిజన ప్రాంతాల యువత కూడా విద్యలో ముందుకు రావాలని ఈ విజయం ప్రేరణగా నిలుస్తుందని వారు అభిప్రాయపడ్డారు.



## జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా ఆటల పోటీలు

గుండాల, జనవరి 24 (ప్రజా జ్యోతి): జాతీయ బాలిక దినోత్సవాన్ని పురస్కరించుకుని ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గుండాల మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలికలకు





వివిధ ఆటల పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చెంచా పరుగు,పరుగు పందెం తదితర క్రీడా పోటీలను నిర్వహించి ప్రతిభ కనబరిచిన బాలికలను ప్రథమ,ద్వితీయ బహుమతులకు ఎంపిక చేశారు.అనంతరం బాలికలతో వారి హక్కులు,సంరక్షణ, భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు.బాలికలు అన్ని రంగాలలో ముందుకు రావాలని, ఆత్మవిశ్వాసంతో తమ లక్ష్యాలను సాధించాలని వక్తలు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సీడీపీఓ యామిని,సూపర్వైజర్ షమీం,హైస్కూల్ హెచ్ఎం చంద్రకళ,అంగన్వాడీ టీచర్లు సునీత,లక్ష్మి , పాఠశాల ఉపాధ్యాయులు,బాలికలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న స్వపరిపాలన దినోత్సవ వేడుకలు

నడిగూడెం ,జనవరి 24, ప్రజా జ్యోతి: నడిగూడెం శ్రీ సాయి పబ్లిక్ స్కూల్లో శనివారం నిర్వహించిన సుపరిపాలన దినోత్సవ వేడుకలు ఆకట్టుకున్నాయి విద్యార్థులే విద్యాశాఖ






మంత్రిగా డి ఈ ఓ ఎంఈఓ ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల పాత్రలో పాఠశాలలో పాఠ్యాంశాలు బోధించిన తీరు ఆకట్టుకుంది విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని చదువుతోపాటు అన్ని కార్యక్రమాలలో విద్యార్థులు భాగస్వామ్యమై భవిష్యత్తుకు మంచి బాటలు వేసుకోవాలని పాఠశాల కరస్పాండెంట్ బుస్సా మహేష్, ప్రిన్సిపల్ బుస్సా సులోచన కోరారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సిరాజ్ సైదులు రాంబాబు లక్ష్మి రజియా నాగమణి భవాని శిరీష స్వప్న వీర కుమారి సాజిద విజయ తదితరులు పాల్గొన్నారు.

---

**తాసిల్దార్ కార్యాలయం చుట్టూ గద్దల దళారులు**

**అధికారుల అండతో అడ్డగోలు దందా**

**అమాయక గ్రామీణ ప్రజలే లక్ష్యం**

**ఒక్కొక్క పైరవకారుని సంపాదన 50వేలకు పైనే**

**మరి అధికారి ఆదాయం ఇంకెంత!?**

# భూముల కోసం పైరవీ మాఫియా



ఆలేరు జనవరి 24 (ప్రజా జ్యోతి): ప్రభుత్వ కార్యాలయాల్లో దళారుల వ్యవస్థ వెల్లునకు పోయింది తాసిల్దార్ కార్యాలయాల అవినీతికి అక్రమాలకు అడ్డగా మారాయి. అమాయక ప్రజల ఆశలను ఆసరాగా చేసుకొని పనులు చేయించు కొనడానికి వచ్చేవారిని నిలుదోపిడి చేస్తున్నాయి పైరవ మాఫియా అధికారుల అండదండల తోనే ఈ అక్రమ దందా ఏదేచ్ఛగా కొనసాగుతుండగా ప్రజల ఆగ్రహం కట్టలు తెంచుకుంటుంది. ఒక్కొక్క పైరవకారుడికి నెలకు 50,000 దాటుతుంది. వారికి వత్తాసు పలుకుతున్న అధికారుల అక్రమ సంపాదన ఇంకెంత. ప్రభుత్వ సేవలు పారదర్శకంగా ప్రజలకు అందకుండా అడ్డుపడుతున్న ఈ వ్యవస్థపై ఉన్నతాధికారులు ఉక్కు పాదం మోపాలని స్థానికులు కోరుతున్నారు.

**పని కావాలంటే వారిని కలవండి:**

ప్రభుత్వ సేవలు ధృవపత్రాలు భూ రికార్డుల సమస్యలు వారసత్వ మార్పిడి వంటి పనుల కోసం కార్యాలయానికి వచ్చే సామాన్య పౌరులకు తాసిల్దార్ కార్యాలయల ఉద్యోగుల్ నేరుగా సహకరించడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. తమ సమస్యలను పరిష్కరించుకోవడానికి అధికారి దగ్గరికి వస్తే కొందరు ఉద్యోగులు గుట్టుగా పైరవకారులకు సమాచారం ఇచ్చి అతని కలిస్తే నీ పని అయిపోతుంది అని చెబుతున్నట్లు బాధితులు వాపోతున్నారు. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో ప్రజలు ఈ దళారులను ఆశ్రయించవలసి వస్తుంది. పనులు త్వరగా చేయిస్తామంటూ హామీ ఇచ్చే ఈ పైరవకారుల ఒక్కో పనికి వేళలో వసూలు చేస్తూ సామాన్య ప్రజలను నిలుదోపిడి చేస్తున్నారు.

**ఒక్కోదలారి నెట్వర్కు నేల సంపాదన 50 వేల పైనే:**

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు తాసిల్దార్ కార్యాలయం దగ్గర దాదాపు 10 నుండి 20 మంది వరకు పైరవీ కారులు తమ నెట్వర్క్ ను నడుపుతున్నారు. ఈ దళారులు కేవలం కిందిస్థాయి ఉద్యోగంతోనే కాకుండా కీలకమైన అధికారుల మద్దతుతో ఈ దందాను ఎదెచ్చేలా కొనసాగిస్తున్నారనీ విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. సమాచారం ప్రకారం ఒక్కొక్క పైరవకారుడికి నెలకి సంపాదన 50 వేల పైనే ఉంటుందని తెలుస్తుంది. కేవలం దళారులే ఇంత సంపాదిస్తుంటే వారికి అండదండలు అందిస్తున్న కీలక అధికారుల అక్రమ ఆదాయం ఇంకెంత ఉంటుందో ఊహించడం కష్టం కాదని ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు తమ చేతులకు మట్టి అంటకుండా ఈ దళారుల ద్వారానే అక్రమ లావాదేవీలు జరుపుతున్నా



రని బహిరంగ రహస్యం అని స్థానికులు పేర్కొంటున్నారు. ప్రభుత్వం ఎన్ని సంస్కరణలు తీసుకొచ్చిన పారదర్శకం కోసం ఆన్లైన్ సేవలు అందుబాటులోకి తెచ్చిన క్షేత్రస్థాయిలో తాసిల్దార్ కార్యాలయంలో మాత్రం పరిస్థితి మారడం లేదు. పనులు జరగాలంటే లంచం ఇవ్వాల్సిందే ఇదే దుస్థితి నెలకొంది. పేద అమాయక గ్రామీణ ప్రజల నుంచి అధిక మొత్తంలో సొమ్ము వసూలు చేస్తూ ప్రభుత్వ పాలనపై నమ్మకాన్ని ఈ పైరవకారులు వారికి సహకరించిన ఉద్యోగులు దెబ్బతీస్తున్నారు.

**ఉన్నత అధికారులు ఈ విషయంపై స్పందించాలి :**

పై ఉన్నతాధికారులు తక్షణమే ఈ అవినీతి వ్యవస్థపై దృష్టి సాధించి తాసిల్దార్ కార్యాలయం పై ఆకస్మిక దాడులు నిర్వహించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. పైరవీ కారులను వారికి సహకరించిన ఉద్యోగులను గుర్తించి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. సామాన్య ప్రజలకు పారదర్శక పాలన అందించేందుకు తగిన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

**పై స్థాయి అధికారుల ఆర్డర్ కిందిస్థాయి అధికారుల అమలు:**

పై అధికారులు ఏమైనా సెటిల్మెంట్ ఉంది అని తెలిస్తే వారికి సంబంధం లేకుండా ఉన్నట్టు కిందిస్థాయి అధికారులకు ఆదేశాలు ఇవ్వడంతో కమిషన్ తీసుకొని పని పూర్తిచేసనా దాఖలాలు కండ్లకు కోట్టొచ్చినట్టు కనబడుతున్నాయి. అందులో వచ్చిన వాట ప్రతి ఒక్కరికి సమానం కాకుండా వాళ్ల స్థాయికి తగ్గట్టు ముడుపులు ముడుతున్నాయి. ఈ పని చేయాలి అందుకు డబ్బు ఖర్చు అవుతుంది అనుకుంటే ఆ పని కింది స్థాయి అధికారులకు చెప్పి ఆదేశాలు జారీ చేస్తారు.
అప్పుడు ఏమాత్రం ఆలోచించకుండా కిందిస్థాయి అధికారులు ఆ పనిని పూర్తి చేసి పైసలు దొబ్బుతున్నారు. ఆఫీసులో ఇంత ఘనకార్యం జరుగుతున్న సంబంధిత పై అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. గతంలో ఒక భూమి వేరొకరి పేరు మీద ఉంటే ఏ సంబంధం లేని వ్యక్తి భూమి రిజిస్ట్రేషన్ చేసుకొని మీకు ఏమాత్రం డబ్బులు ఇవ్వమని బెదిరించిన సంఘటనలు గతంలో జరిగినవి అవి స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లిన దాఖలాలు ఉన్నాయి. ఇంత జరుగుతున్న అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు ఇప్పటికైనా ఆఫీసు చుట్టూ తిరిగే పైరవీ కారులను రానివ్వకుండా అధికారులు చూసుకోవాలి

---

## విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపే దీపాలు ఆరి పోవడం బాధాకరం

### విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన ఉపాధ్యాయులకు ఎమ్మెల్యే నివాళి

తుంగతుర్తి, జనవరి 24, (ప్రజా జ్యోతి): విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపే దీపాలు వృతి నిర్వహణలో భాగంగా పాఠశాలకు వస్తున్న క్రమంలో కారు ప్రమాదంలో మృతి చెందడం బాధాకరం అని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ అన్నారు. పాఠశాల విధులకు హాజర వడానికి వెళ్తూ రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందిన ఉపాధ్యాయుల స్మరణార్థం మండల విద్యాశాఖ అధికారి బోయిన లింగయ్య అధ్యక్షతన నిర్వహించిన సంతాప సభలో ఎమ్మెల్యే మందుల సామెల్ పాల్గొని మృతుల కుటుంబ సభ్యులతో కలిసి ఘనంగా నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఉపాధ్యాయుల సేవలు సమాజానికి అమూల్యమని, వారి అకాల మరణం విద్యారంగానికి తీరని లోటని పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, మృతులకు చేరో రూ.లక్ష ఆర్థిక సాయం తో పాటు గాయపడిన ఉపాధ్యాయులకు రూ.50 వేల చొప్పున ఆర్థిక సాయం అందజేయడంతో పాటు ప్రభుత్వం తరపున అవసరమైన సహాయం అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.



సభలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని కన్నీటి వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమంలో తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, తిరుమలగిరి సింగిల్ విండో చైర్మన్ పాలేపు చంద్రశేఖర్,కస్తూర్బా పాఠశాల ప్రిన్సిపాల్ వసంత, వివిధ ఉపాధ్యాయ సంఘాల మండల బాధ్యులు సూర్య ప్రకాష్, నవీన్ ప్రసాద్, కార్తీక్ రెడ్డి, రవిశంకర్, చిలక శ్రీనివాస్, గుజ్జ భాస్కర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, పట్టణ అధ్యక్షుడు ఉప్పుల రాంబాబు, జిల్లా నాయకులు దాసరి శ్రీను, దాయం ఝాన్సీ రాజిరెడ్డి, మాచర్ల అనిల్,సంగెం గ్రామ సర్పంచ్ కలకోట్ల మల్లేష్,వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, మృతుల కుటుంబ సభ్యులు, వివిధ గ్రామాల సర్పంచ్ లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

---

## సాగర్ సందర్శించిన రిటైర్డ్ హై కోర్ట్ న్యాయమూర్తి

నాగార్జునసాగర్,జనవరి 24 ప్రజా జ్యోతి: అంతర్జాతీయ పర్యాటక కేంద్రం నాగార్జునసాగర్ ను శనివారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు రిటైర్డ్



న్యాయమూర్తి వి రాజగోపాల్ రెడ్డి తన మిత్రులతో కలసి సందర్శించారు విజయ విహార్ అతిథి గృహానికి చేరుకున్న వీరికి ని డుమనూరు కోర్ట్ సూపర్డెంట్ శర్మ,ప్రోటోకాల్ ఆఫీసర్ దండ శ్రీనివాస్ రెడ్డిలు ఘనంగా స్వాగతం పలికారు అనంతరం వీరు బుద్ధవనం చేరుకొని బుద్ధ చరిత వనములోని బుద్ధుని పాదాల వద్ద వందనం సమర్పించిన తర్వాత బుద్ధ చరితవనం,ధ్యాన వనం,స్తూ పవనాలను వీక్షించారు మహాస్తూపం సమావేశ మందిరంలో బుద్ధవనం విశేషాలను



తెలిపే లఘు చిత్రాన్ని తిలకించిన అనంతరం ధ్యాన మందిరంలో బుద్ధజ్యోతులను వెలిగించారు వీరికి బుద్ధవనం ఎస్టేట్ మేనేజర్ రవిచంద్ర బుద్ధవనం బ్రోచర్లను అందజేసి బుద్ధవనం కండువాళతో సత్కరించారు అనంతరం వీరు టూరిజం లాంచీలో నాగార్జున కొండను చేరుకొని నాగార్జున కొండ మ్యూజియాన్ని సందర్శించారు వీరికి స్థానిక



టూరిజం గైడ్ సత్యనారాయణ నాగార్జునసాగర్ డ్యాం వివరాలను,నాగార్జునకొండ మ్యూజియం, బుద్ధవనం చారిత్రక విశేషాలను తెలియజేశారు వీరితోపాటు కోర్టు సిబ్బంది ఖాలిక్,నిరంజన్,శివ తదితరులు ఉన్నారు.

---

## చేనేత కార్మికులకు రుణమాఫీ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే

మోత్కూరు జనవరి 24 (ప్రజాజ్యోతి) యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు తెలంగాణ రాష్ట్రంలో చేనేత కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేనేత కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రుణమాఫీ చేయడం హర్షనీయమన్నారు. రాష్ట్రంలో వ్యవసాయ రంగం తర్వాత చేనేత రంగమే అతిపెద్ద రంగమని,





అహర్నిశలు కృషి చేస్తోందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని ఇక్కత్ హ్యాండ్లూమ్ క్లస్టర్లో 20 మంది చేనేత కార్మికులకు రూ.14 లక్షల చేనేత రుణమాఫీ చెక్కులను ఎమ్మెల్యే సామేలు స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేనేత కార్మికులకు రుణమాఫీ చేస్తామని ప్రగల్భాలు పలికినా, ఆ హామీలు అమలు కాలేదని విమర్శించారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో సంక్షోభంలో ఉన్న చేనేత పరిశ్రమను అభివృద్ధి పథంలో నడిపేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. చేనేత కార్మికుల ఆకలి చావులకు ముగింపు పలికే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం స్పష్టమైన దారి చూపుతోందని ఎమ్మెల్యే సామేలు తెలిపారు.

## సాదాసీదాగా సాగిన షట్టర్ల వేలం



**ధర్పల్లి: జనవరి/ 24 (ప్రజాజ్యోతి)** నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో గ్రామపంచాయతీ సెటర్ రూములకు 30 సంవత్సరాలుగా రాని మార్పు ఈరోజు వచ్చింది గతంలో ఒక షట్టర్ రూమ్ కు 5 వేల రూపాయలు కిరాయి ఉండేది ఇప్పుడు సుమారు 35వేలు కిరాయి రావడం జరిగింది దర్పల్లి లో వ్యాపారం పెరిగింది ధర్పల్లి మండల కేంద్రంలో రోజువారి సంత జరుగుతున్న పక్కనే ఈ రూములు ఉండడం వ్యాపారానికి నడిబొడ్డున ఉన్న ఈ షెటర్లకు 35 వేలు రూపాయలు నెల కు బహిరంగ వేలంలో 35వేల రూపాయలు పాడి దక్కించుకున్న మోచే ప్రవీణ్ ఆద్యాంతం టెన్షన్తో నువ్వా నేనా అన్న రీతిలో జరిగింది ఈ వేలం చివరికి ప్రశాంతంగా ముగిసింది ఫారెస్ట్ ఆఫీసు కాళీ స్థలాన్ని రూములు నిర్మించాలని ధర్పల్లి సర్పంచ్ తో సహా పాలకవర్గం పరిశీలించడం జరిగింది ఇక్కడ కూడా రూములు నిర్మించాలని తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ధర్పల్లి సర్పంచ్ చెలిమెల శ్రీనివాస్, ఉప సర్పంచ్ ఎజ్జ శ్రీకాంత్, వార్డ్ మెంబర్లు, ధర్పల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడుఆర్మూర్ చిన్న బాలరాజు, ఎంపీ ఓ రాజేష్, సెక్రెటరీ శ్రీనివాస్, గ్రామస్తులు యువత పాల్గొన్నారు

## చిల్డ్రన్ స్పెషలిస్ట్ డాక్టర్ నిహారికకు ఘన సన్మానం



**ధర్పల్లి :జనవరి/ 24 (ప్రజా జ్యోతి)** నిజాంబాద్ జిల్లా ధర్పల్లి మండలం దుబ్బాక గ్రామం పాఠశాలలో జాతీయ బాలికల దినోత్సవం ప్రతి సంవత్సరం జనవరి 24న జరుపుకుంటారు. జాతీయ బాలికల దినోత్సవ సందర్భంగా ధర్పల్లి మండల్ దుబ్బాక హైస్కూల్లో నిహారిక చిల్డ్రన్ హాస్పిటల్ డాక్టర్ నిహారిక ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నిహారిక మాట్లాడుతూ జాతీయ బాలికల దినోత్సవం బాలికల హక్కులు, విద్య, ఆరోగ్యం, భద్రతపై అవగాహన కల్పించడానికి ఉద్దేశించబడింది. 2008లో భారత ప్రభుత్వం ఈ దినోత్సవాన్ని ప్రారంభించింది, బాల్య వివాహాలు, శిశుహత్యలు, లింగ వివక్ష వంటి సమస్యలను పరిష్కరించడానికి సహాయపడుతుంది. ఈ సందర్భంగా పాఠశాలలు, కళాశాలల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. బాలికలకు సమాన హక్కులు, గౌరవం, అవకాశాలు కల్పించడం ఈ దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యం. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## జాతీయ హాకీ క్రీడలకు గర్గుల్ విద్యార్థులు

**కామారెడ్డి రూరల్ జనవరి 24 ప్రజా జ్యోతి** కామారెడ్డి మండలం గర్గుల్ గ్రామంలో ఎస్ జి ఎఫ్ అండర్ 17 జాతీయ హాకీ పోటీలకు



ఎంపికైన జడ్పిహెచ్ఎస్ గర్గుల్ క్రీడాకారులు ఈ రోజు తేదీ 24 జనవరి 2026 నాడు జడ్పీహెచ్ఎస్ గర్గుల్ పాఠశాల నుండి జార్ఖండ్ రాష్ట్రంలోని రాంచి లో ఈనెల 27 నుండి 31 వరకు జరిగే జాతీయ స్థాయి హాకీ క్రీడలలో పాల్గొనడానికి బాలికల విభాగంలో వీణ, బాలుర విభాగంలో తులసి కుమార్ బయలుదేరడం జరిగింది ఈ క్రీడాకారులను గర్గుల్ సర్పంచ్ చింతల దివ్య రవితేజ గౌడ్, ఉప సర్పంచ్ ప్రవీణ్, ప్రధానోపాధ్యాయులు ఎల్లయ్య, ఎస్జిఎఫ్ సెక్రటరీ హీరాలాల్, డిస్ట్రిక్ట్ యూత్ అండ్ స్పోర్ట్స్ ఆఫీసర్ రంగ వెంకటేశ్వర్ గౌడ్, జిల్లా హాకీ అసోసియేషన్ ప్రెసిడెంట్ నీలం లింగం, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ వెంకటి, ఈ హాకీ క్రీడాకారులను స్పాన్సర్ చేస్తున్నటువంటి ప్రగతి విద్యాలయం 1994-95 ఎస్ ఎస్ సి బ్యాచ్ నవీన్ ఫిజికల్ డైరెక్టర్ బృందం మరియు గర్గుల్ గ్రామ మన ఊరు ఫౌండేషన్ అధ్యక్షులు ప్రభాకర్ కార్యదర్శి శ్యాం ప్రకాష్ గార్లు, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు నోముల మధుసూదన్ రెడ్డి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులందరూ క్రీడాకారులను అభినందించడం జరిగింది.

## పదోన్నతులు పోలీసుల్లో బాధ్యతను పెంచుతాయి

- నిజాయితీతో కూడిన సేవలే పోలీసులకు గుర్తింపు:
- జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర

**కామారెడ్డి ప్రతినిధి జనవరి 24. (ప్రజాజ్యోతి)** పోలీసు శాఖలో పదోన్నతులు మరింత బాధ్యతను పెంచుతాయని, రెట్టింపు ఉత్సాహంతో ప్రజలకు సేవలు అందించాలని జిల్లా ఎస్పీ యం. రాజేష్



చంద్ర పేర్కొన్నారు. సదాశివనగర్ పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తూ ఏఎస్సై గా పదోన్నతి పొందిన డి. దేవరాజు జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ ఆయనకు పదోన్నతి చిహ్నాలను అలంకరించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ: "పోలీసు వ్యవస్థలో క్రమశిక్షణ, నిబద్ధతతో పనిచేసే ప్రతి ఒక్కరికీ తగిన గుర్తింపు, గౌరవం లభిస్తాయి. పదోన్నతులు కేవలం హోదా మార్పు మాత్రమే కాదు, అది విధి నిర్వహణలో బాధ్యతను మరింత పెంచుతుంది. పదోన్నతి పొందిన సిబ్బంది తమ జీవనశైలిని మెరుగుపరుచుకుంటూ, ప్రజలకు మరింత చేరువగా ఉండి నిజాయితీతో సేవలు అందించాలి." అని సూచించారు.

# ఆడపిల్లలు లక్ష్మీ స్వరూపిణులు

- జాతీయ బాలికల దినోత్సవంలో ఎమ్మెల్యే భూపతి రెడ్డి వ్యాఖ్యలు











**నిజామాబాద్ రూరల్: జనవరి, 23 (ప్రజా జ్యోతి)** ఒక కుటుంబంలో మహిళలు, ఆడపిల్లలు ఉంటే ఆ ఇంటికి లక్ష్మీ స్వరూపిణులని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి అన్నారు. నగరంలోని అంబేద్కర్ భవన్‌లో శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ బాలికల దినోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాట్లాడుతూ...కుటుంబంలో ఒక మహిళ చదువుకుంటే ఒక తరం బాగుపడుతుందని అన్నారు. ఆడపిల్లలు ఉన్న కుటుంబాల్లో తల్లిదండ్రులు గర్వంగా ఉంటారని, మగపిల్లలతో సమానంగా బాలికలకు విద్య అందిస్తున్నారని తెలిపారు. నేటి బాలికలు రేపటి భారతమాతలని, సేవారంగంలో మహిళలు వేగంగా ముందుకు సాగుతున్నారని అన్నారు. పదో తరగతి, ఇంటర్మీడియట్‌లో బాలికలే అధిక ప్రతిభ చూపుతున్నప్పటికీ, ఆ తర్వాత కొందరు బాలికలు చదువు మానేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బాలికలను చక్కగా చదివిస్తే కుటుంబాన్ని సక్రమంగా నడిపించగలరని, సరస్వతి దేవి--లక్ష్మీ దేవి సమానంగా నిలుస్తారని పేర్కొన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహిళలకు పెద్దపీట వేసిందని, ఉత్తర భారతదేశంలో "బేటీ బచావో--బేటీ పడావో" నినాదంగా ఉంటే, దక్షిణ భారతదేశంలో బాలికలకు సహజంగానే ఉన్నత స్థానం ఉందని అన్నారు. బాలికల అభిరుచిని గుర్తించి, నచ్చిన వృత్తిలో స్థిరపడేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని కోరారు. చిన్న వయసులోనే వివాహాలు చేయడం వల్ల బాలికల చదువు అడ్డంకి పడుతోందని, 18 ఏళ్లలోపు వివాహాలు కుటుంబ అభివృద్ధికి ఆటంకమవుతాయని హెచ్చరించారు. ఇంటర్మీడియట్ తర్వాత ఉన్నత విద్యను అభ్యసించి ఐటీ, సేవా రంగాలు, ఉపాధ్యాయ వృత్తుల్లో మహిళలు రాణిస్తున్నారని తెలిపారు. మహిళ అంటే సృష్టికి మూలమని, భారత్ మాతను మాతృరూపంగా పూజిస్తున్నామని చెప్పారు. నిజామాబాద్ జిల్లాలోని బాలికలు అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రతిష్టలు సాధించాలని ఆకాంక్షించారు. మానవత్ పూర్ణ, సౌందర్య, నికత్ జరీన్ లాంటి బాలికలు వివిధ రంగాల్లో అంతర్జాతీయ ఖ్యాతి సాధించాలని అన్నారు. బాలికలకు పౌష్టికాహారం, నాణ్యమైన ఆహారం అందించి రక్షించాల్సిన బాధ్యత సమాజంపై ఉందని తెలిపారు. ఈ సందర్భంగా యువ కిశోర బాలికలకు జాతీయ బాలికల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన బాలికలను సన్మానించి మెమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర చైల్డ్ రైట్స్ కమిషన్ సభ్యురాలు పద్మలత, జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారి రసూల్ బీ, జిల్లా క్రీడల అధికారి పవన్ కుమార్, సిడిపిఓ జ్యోతి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాయా రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్, యూత్ నాయకుడు ఉమ్మాజీ నరేష్, ఫిషరీస్ చైర్మన్ శ్రీనివాస్, సొసైటీ అధ్యక్షుడు రామ్‌చందర్ గౌడ్ యువ కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

## భక్తజన సంద్రంతో ఘనంగా ముగిసిన శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు







**మెండోరా:జనవరి/24 (ప్రజా జ్యోతి)** మెండోరా మండల కేంద్రంలో 21వ తేదీ నుండి 24వ తేదీ వరకు ఆధ్యాత్మిక వైభవంతో సాగిన శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు భక్తజన సంద్రం మధ్య ఘనంగా ముగిశాయి. ప్రతిరోజూ శాస్త్రోక్తంగా నిర్వహించిన ప్రత్యేక పూజలు, అభిషేకాలు, వాహన సేవలు ఆలయాన్ని ఆధ్యాత్మిక కాంతులతో నింపాయి. ఉత్సవాల ముగింపు శనివారం నిర్వహించిన సుదర్శన నరసింహ వాహనం, చక్రతీర్థం, అన్నప్రసాద, శ్రీ పుష్పయాగం, నాగవెల్లి, ఏకాంత సేవ కార్యక్రమాలు భక్తుల హర్షధ్వానాల మధ్య అత్యంత వైభవంగా జరిగాయి. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఉత్సవాల సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ దీపాలు, పుష్ప అలంకరణలతో సర్వాంగ సుందరంగా ముస్తాబు చేయగా, వేదమంత్రాల మేళవింపు భక్తులను పరవశింపజేసింది. ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు, గ్రామ పెద్దల సమన్వయంతో ఏర్పాట్లు సజావుగా సాగడంతో ఎలాంటి అవాంతరాలు లేకుండా బ్రహ్మోత్సవాలు విజయవంతంగా ముగిశాయి. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ భక్తుల సహకారం, గ్రామ ప్రజల మద్దతుతో బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించగలిగామని తెలిపారు. జై శ్రీమన్నారాయణ - జై జై శ్రీమన్నారాయణ

## రైతును రాజు చేసిందే కాంగ్రెస్ ప్రభుత్వం

- వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్ల పంపిణీలో ఎమ్మెల్యే భూపతి రెడ్డి వ్యాఖ్యలు





**నిజామాబాద్ రూరల్: జనవరి, 23 (ప్రజా జ్యోతి)** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతును రాజును చేసిందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి అన్నారు. నిజామాబాద్ నగరంలోని కంటేశ్వర్ బైపాస్ వద్ద ఉన్న రూరల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్ల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రుణమాఫీ, రైతు భరోసా, పంట బోనస్ అమలు చేశామని తెలిపారు. నిజామాబాద్ జిల్లాలో అత్యధికంగా వరి పంట సాగు కావడంతో పాటు, అత్యధిక బోనస్ కూడా ఈ జిల్లాలోని రైతులకే అందిందని అన్నారు. ప్రభుత్వం ద్వారా వ్యవసాయ శాఖ సబ్సిడీ కింద రైతులకు 50 శాతం రాయితీతో వ్యవసాయ పనిముట్లు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ యంత్రాలు రైతులకు ఎంతో ఉపయుక్తంగా ఉండి, వ్యవసాయ వ్యయాన్ని తగ్గించడంలో సహాయపడతాయని చెప్పారు. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ పరిధిలోని ఏడు మండలాల నుంచి 96 మంది లబ్ధిదారులకు వివిధ రకాల వ్యవసాయ పనిముట్లను సబ్సిడీపై అందజేశామని తెలిపారు. గత ప్రభుత్వం "వ్యవసాయమే దండగ" అన్న ధోరణితో రైతులను నిర్లక్ష్యం చేసిందని విమర్శిస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని అగ్రప్రాధాన్యంగా తీసుకొని ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు. అనంతరం లబ్ధిదారులకు వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పోలసాని శ్రీనివాస్, మాజీ ఐసిడీఎంఎస్ చైర్మన్ సాయా రెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ రామ్‌చందర్ గౌడ్, రూరల్ యూత్ నాయకుడు ఉమ్మాజీ నరేష్, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మెట్టు మర్రి తండ ప్రాథమిక పాఠశాల పరిశీలన

- మౌలిక వసతులపై సమీక్షించిన గ్రామ పాలకవర్గం





**నిజామాబాద్ రూరల్: జనవరి, 24 (ప్రజా జ్యోతి)** సిరికొండ మండలంలోని మెట్టుమర్రి తాండ గ్రామపంచాయతీ సర్పంచ్ కేతావత్ తిరుపతి, ఉప సర్పంచ్ గోపియాతో పాటు గ్రామ పాలకవర్గ సభ్యులు గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని మౌలిక వసతులపై ఉపాధ్యాయులు, విద్యార్థుల నుంచి వివరాలు సేకరించారు. ముఖ్యంగా త్రాగునీరు, మరుగుదొడ్లు, తరగతి గదుల సదుపాయాలు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. పరిశీలనలో గుర్తించిన సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని గ్రామ పాలకవర్గం హామీ ఇచ్చింది. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని సర్పంచ్ కేతావత్ తిరుపతి తెలిపారు. పాఠశాల అభివృద్ధికి గ్రామపంచాయతీ తరఫున అన్ని విధాలా సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పాలకవర్గ సభ్యులు కేతావత్ రాంజీ, కేతావత్ మున్సింగ్, కేతావత్ ప్రకాష్, అజ్మీర సుభ, గ్రామపంచాయతీ సెక్రటరీ, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ విశ్వవిద్యాలయంలో ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం

ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు







**నిజామాబాద్ రూరల్: జనవరి, 24 (ప్రజా జ్యోతి)** తెలంగాణ విశ్వవిద్యాలయంలోని యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్స్ సెమినార్ హాల్‌లో ఎన్ఎస్ఎస్ యూనిట్--1, యూనిట్--4ల సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ బాలికల దినోత్సవ కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ జి. రాంబాబు, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్స్ ప్రిన్సిపాల్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఫ్యాకల్టీ ఆఫ్ ఆర్ట్స్ డీన్ ప్రొఫెసర్ కె. లావణ్య ముఖ్యవక్తగా పాల్గొని, బాలికల విద్య ప్రాముఖ్యత, సమాజంపై దాని ప్రభావాన్ని అర్థవంతంగా వివరించారు. బాలికలు నేడు ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు విద్యే పరిష్కారమని తెలిపారు. సమాజంలో స్త్రీ కూడా ఒక ముఖ్యమైన భాగమని, ఆమెకు శరీరానికి వ్యాయామం అవసరమైనట్లే మెదడుకు జ్ఞానం అవసరమని ప్రముఖ కవి చలం గారి వ్యాఖ్యలను గుర్తు చేశారు. అలాగే పోతన రచించిన ప్రహ్లాద చరిత్రలోని విద్య ప్రాముఖ్యతను వివరించే పద్యాన్ని ఉదాహరణగా ప్రస్తావించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ యూనిట్--1 ప్రోగ్రాం ఆఫీసర్ డా. స్వప్న మాట్లాడుతూ, బాలికల విద్య సమాజ అభివృద్ధికి కీలకమని, దాని ద్వారానే ప్రపంచాభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ఎన్ఎస్ఎస్ యూనిట్--4 ప్రోగ్రాం ఆఫీసర్ డా. స్రవంతి మాట్లాడుతూ, బాలికల విద్యే వారి సాధికారతకు మూలమని, ప్రపంచ పురోగతిలో బాలికల పాత్ర అనివార్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా ఎస్సే రైటింగ్, ఎలక్యూషన్, సింగింగ్ పోటీలు నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఉత్సాహంగా పాల్గొని, బాలికల విద్య, సాధికారతపై అవగాహన పొందారు.

## రాష్ట్ర స్థాయి పోటీలలో రెండో స్థానంలో నిలిచిన గట్లమల్యాల

– సాఫ్ట్ బాల్ క్రీడలో గట్లమల్యాల విద్యార్థుల ప్రతిభ



**నంగునూరు, జనవరి 24(ప్రజా జ్యోతి):-** రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ క్రీడా పోటీల్లో సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం గట్లమల్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయిలో రెండోస్థానం పొందారు. భారతీయ పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో 17 ఏళ్ల లోపు రాష్ట్ర స్థాయి 69 వ ఎస్జీఎఫ్ సాఫ్ట్ బాల్ పోటీలు ఈ నెల 21 వ తేదీ నుంచి 23 వ తేదీ వరకు నిజామాబాద్ లో జరిగాయి. ఈ పోటీలలో గట్లమల్యాల విద్యార్థులు బి.ఈశ్వరి, ఎం.వైష్ణవి, డి.అను, బి.హరిని ప్రియ, బి షణ్ముఖ ప్రియ, ఎస్.కిరణ్వి ఉమ్మడి మెదక్ జిల్లా తరపున ఆడారు. ఉమ్మడి మెదక్ జిల్లా జట్టు మొత్తం అయిదు మ్యాచ్ లు ఆడింది. ఆడిన మ్యాచ్ లోనూ గట్లమల్యాల విద్యార్థులు చూపిన ప్రతిభ వల్ల విజయం సాధించింది. క్వార్టర్ ఫైనల్ విభాగంలో మహబూబ్ నగర్ పై, సెమీ ఫైనల్ లో ఆదిలాబాద్ పై విజయం సాధించి ఫైనల్ కు చేరింది. ఫైనల్లో నిజామాబాద్ జట్టుతో తలపడి రెండవ స్థానం దక్కించుకుంది. ఈ పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచిన గట్లమల్యాల విద్యార్థులు బి.ఈశ్వరి, ఎం.వైష్ణవి, డి.అను, బి.హరిని ప్రియ, బి షణ్ముఖ ప్రియ, ఎస్.కిరణ్విలను, వీరికి సాఫ్ట బాల్ క్రీడలో శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయుడు దర్శనాల రాజ్ కుమార్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాదాసు రమేశ్, గ్రామ సర్పంచ్ ఇంగ నరేశ్, ఉప సర్పంచ్ తిప్పని శ్రీనివాస్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ బానోతు సరోజిని తదితరులు అభినందించారు.

## హైమద్ నగర్ నుండి నాచారం వరకు రోడ్డుకు మోక్షం ఎప్పుడు

– ఆర్ అండ్ బి రోడ్డుకు మరమతులు కరువు

– రోడ్డు గుంతల మయంగా ఉండడంతో ఇబ్బందులు పడుతున్న వాహనదారులు – పట్టించుకోని సంబంధిత అధికారులు



**రాయపోల్, జనవరి 24 (ప్రజా జ్యోతి):-** కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కి రెండున్నర సంవత్సరాలు పూర్తయిన కనీసం ప్రధాన రహదారుల నిర్మాణ మరమ్మతులు చేయించడం లేదు. ఎక్కడ చూసినా గతుకులు గుంతలమయంగా మారిన రోడ్లపై ప్రయాణం నరకప్రాయంగా మారింది. రాయపోల్ మండలం గొల్లపల్లి నుంచి వయా రాయపోల్ మండలం గుర్రాలసోఫ, వడ్డేపల్లి నుంచి నాచారం వరకు వెళ్లే ప్రధాన రహదారి అధ్వానంగా మారి రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ రహదారి మీదుగా ఇసుక లారీలు, క్వారీలకు సంబంధించిన వాహనాలు వెళుతుండగా రోడ్డు దెబ్బతింటోంది. దుబ్బాక నుంచి రామారం,వడ్డేపల్లి, బేగంపేట, నాచారం మీదుగా తూప్రాన్ వరకు, అక్కడి నుంచి సికింద్రాబాద్ వరకు ఆర్టీసీ బస్సు నడిచేది. రోడ్డు మొత్తం గుంతలు పడి ఆర్టీసీ బస్సుల సౌకర్యం బంద్ అయ్యింది. ఆర్టీసీలు రాకపోవడంతో రామారం గొల్లపల్లి వడ్డేపల్లి సయ్యద్ నగర్ గౌరైల గుర్రాల సోఫా తదితర గ్రామాల చెందిన విద్యార్థులకు బస్సులు రాక గజ్వేల్ లో చదువుతున్న విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఉన్నత చదువుల కోసం విద్యార్థులు గజ్వేల్‌కు బస్సు వెళ్లడానికి కాలినడకన, ప్రైవేట్ వాహ నాలను ఆశ్రయిస్తున్నారు. దౌల్తాబాద్ మండలం అహ్మద్ నగర్ నుంచి గుర్రాల సోఫా వయా బేగంపేట మీదుగా నాచారం వరకు డబుల్ బీటీ రోడ్డు వేస్తే విద్యార్థులకు సౌకర్యంగా ఉంటుందని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రజలు కోరుకుంటున్నారు ప్రభుత్వాలు మారిన హైమద్ నగర్ నుండి నాచారం రోడ్డుకు మోక్షం ఎప్పుడుఅహ్మద్‌నగర్ నుంచి వయా గుర్రాలసోఫ నుంచి వడ్డేపల్లి, బేగంపేట మీదుగా నాచారం వరకు గతంలో పీఆర్ శాఖ పరిధిలోని రోడ్డు సింగిల్ ఉండేది. కానీ, ప్రస్తుత దానిని ఆర్ అండ్ బి రోడ్డుగా మార్చిన అధికారులు, ఏడది దాటినా ఈ రోడ్డును మరమ్మతులు చేయడం లేదు. డబుల్ రోడ్డు గా మార్చి బీటీ రోడ్డు వేయించి ప్రయాణికుల కు ఇబ్బందులు లేకుండా చేస్తామన్న నాయకులు ఇప్పుడు మాట తప్పి తప్పించుకోవడం సరైనది కాదని వివిధ గ్రామాల ప్రజలు అన్నారు

## రంజాన్ ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలి



**సిద్ధిపేట, జనవరి 24, (ప్రజాజ్యోతి) :** పవిత్ర రంజాన్ మాసంలో ముస్లింల ప్రార్థనలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అధికారులను ఆదేశించారు. శనివారం ఐడిఓసి సమావేశ మందిరంలో సంబంధిత అధికారులు, ముస్లిం మత పెద్దలతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఫిబ్రవరి 18 నుంచి మార్చి 19 వరకు రంజాన్ మాసం ఉన్నందున మసీదులు, ఈద్గాల వద్ద పారిశుద్ధ్యం, త్రాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరా, లైటింగ్, రోడ్ల మరమ్మతులు చేపట్టాలని సూచించారు.ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలని, వీధి కుక్కలను షెల్టర్ హోమ్‌లకు తరలించాలని, శాంతిభద్రతల కోసం పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు డీసీపీ కుశాల్కర్, డీఆర్ఓ, మైనారిటీ వెల్ఫేర్ అధికారి నాగరాజమ్మ, ఆర్డీవో సదానందం, డిపిఓ రవీందర్, డీఎం ఉ హెచ్ ఓ డా. ధనరాజ్, మున్సిపల్ కమిషనర్లు, విద్యుత్ శాఖ అధికారులు, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

## ప్రతిఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి




**సిద్దిపేట, జనవరి 24, (ప్రజాజ్యోతి):** రహదారి ప్రమాదాలు నివారించాలంటే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని మోటార్ వెహికిల్స్ ఇన్‌స్పెక్టర్ పి. శంకర్ నారాయణ అన్నారు.జాతీయ రోడ్ భద్రత మాసోత్సవాలు--2026 సందర్భంగా సిద్దిపేట జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులతో అవగాహన సైకిల్ యాత్ర నిర్వహించారు. కొత్త బస్టాండ్ నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు క్రాంతి, సెలెస్టియల్, ఆదర్శ, మాస్టర్ మైండ్స్, ఏవీఎం పాఠశాలల విద్యార్థులతో ఈ యాత్ర సాగింది. సిద్దిపేట ఏసీపీ రవీందర్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనర్లు వాహనాలు నడపరాదని, లైసెన్స్ తీసుకున్న తర్వాతే వాహనాలు ఉపయోగించాలని సూచించారు. రాత్రి వేళల్లో సైకిల్‌కు రేడియం స్టిక్కర్లు తప్పనిసరిగా ఉండాలన్నారు.యాత్ర అనంతరం అసిస్టెంట్ ఎంవీఐ శ్రీకాంత్ రెడ్డి విద్యార్థులతో రోడ్ సేఫ్టీ ప్రమాణం చేయించారు.ఈ కార్యక్రమంలో వన్‌టౌన్ సీఐ వాసుదేవరావు, రవాణా, పోలీస్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## పన్నులు సకాలంలో చెల్లించాలి



**సిద్దిపేట, జనవరి 24, (ప్రజా జ్యోతి):** సిద్దిపేట పట్టణ ప్రజలు రెసిడెన్షియల్, కమర్షియల్ పన్నులను సకాలంలో చెల్లించి పురపాలక సిబ్బందికి సహకరించాలని మున్సిపల్ కమిషనర్ అశ్రిత్ కుమార్ సూచించారు. ఒకటవ వార్డులోని హరిహర ఇండస్ట్రీస్ పన్ను వసూలుకు వెళ్లిన మున్సిపల్ సిబ్బందిపై యజమానులు దురుసుగా ప్రవర్తించడంపై కమిషనర్ అసహనం వ్యక్తం చేశారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం కు సంబంధించి 46,944 రూపాయల పన్ను బకాయి ఉండగా, కమిషనర్ స్వయంగా వెళ్లి చెల్లించకపోతే సీజ్ చేస్తామని హెచ్చరించడంతో వెంటనే పన్ను చెల్లించారు. ఫైవ్ స్టార్ బిజినెస్ ఫైనాన్స్ లిమిటెడ్ బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయడంపై మూడు వేల జరిమానా విధించారు. పట్టణ ప్రజలు చెత్తను మున్సిపల్ వాహనాలకే ఇవ్వాలని, బహిరంగంగా వేస్తే చర్యలు తప్పవని కమిషనర్ హెచ్చరించారు.

## వైభవంగా భరతముని ఆరాధనోత్సవాలు

- ఆకట్టుకున్న చిన్నారుల నృత్యాలు
- వైభవంగా నాట్య సంగీత వేడుకలు
- భక్తి భావంతో కళా ప్రదర్శనలు
- ఆధ్యాత్మిక వాతావరణంలో కార్యక్రమం



**జహీరాబాద్, జనవరి 24( ప్రజా జ్యోతి న్యూస్ )** సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం బర్దిపూర్ శ్రీ




దత్తగిరి మహారాజ్ ఆశ్రమంలో భారతీయ సాంస్కృతిక నాట్యశాస్త్ర పితామహుడు భరతముని ఆరాధనోత్సవాలు శనివారం ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్‌కు చెందిన స్వర మహతి కళా పరిషత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలు భక్తులు, కళాభిమానులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఆశ్రమ పీఠాధి పతులు అవధూతగిరి, సిద్ధేశ్వరానందగిరి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాలను ప్రారంభించారు. హైదరాబాద్ వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన చిన్నారులు, కళాకారులు భరతమునిని స్మరించుకుంటూ భారతీయ శాస్త్రీయ నృత్య, సంగీత కళలను భక్తి భావంతో ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రదర్శించారు. భరతనాట్యంతో పాటు ఇతర సాంప్రదాయ కళారూపాలను ఆవిష్కరిస్తూ నాట్యశాస్త్రంలోని ఆంగిక, వాచిక, సాత్విక, ఆహార్య అభినయాలను కళాకారులు సుందరంగా ప్రదర్శించారు. చిన్నారులు చేసిన లయాత్మక నృత్యాలు ప్రేక్షకులను మంత్ర ముగ్ధులను చేశాయి. అన్నమయ్య సంకీర్తనలు, శ్రీ వేంకటేశ్వర స్వామి కీర్తనలు, శాస్త్రీయ సంగీత స్వరాలతో ఆశ్రమ పరిసరాలు ఆధ్యాత్మిక వాతావరణంతో ప్రతిధ్వనించింది. ఈ కార్యక్రమంలో ధనశ్రీ మఠాధిపతి వీరేశ్వర శివాచార్య, రాజయోగ ఆశ్రమ పీఠాధిపతి రాజయ్య స్వామి, జహీరాబాద్ డీఎస్పీ సైదా నాయక్, గ్రామ సర్పంచ్ రాజు, హాజరై కళాకారులను ఘనంగా సన్మానించారు. ప్రముఖ సంగీత కళాకారులు ఆదిత్య కిరణ్, నర్సింగ్ రావు తదితరులు పాల్గొని వేడుక లను ఏర్పాట్లు చేశారు.


## తల్లిదండ్రులు మందలించారని కూతురు ఆత్మహత్య



**ములుగు,జనవరి 24 (ప్రజా జ్యోతి)** బీహార్ రాష్ట్రం కైరాం ఖాన్ గ్రామానికి చెందిన మంజం రిషిద్దేష్,హెబల్ దేవిల కుమార్తె సంగీత కుమారి 16 సం"లు తల్లితండ్రులు మందలించారని దూలానికి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన ములుగు మండలం కొత్తూరు గ్రామంలో చోటుచేసుకుంది దీనికి సంబంధించి ములుగు ఎస్సై రఘుపతి,కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి.బీహార్ రాష్ట్రానికి చెందిన మంజం రిషిద్దేష్ భార్య పిల్లలతో కలిసి కుటుంబ పోషణ నిమిత్తం 8 నెలల క్రితం కొత్తూరు గ్రామానికి వచ్చి గ్రామ సమీపంలో గల జామ్ జామ్ కంపెనీలో కూలీ పని కుదుర్చుకొని పనిచేస్తున్నాడు అతడికి ఇద్దరు కుమార్తెలు,ఇద్దరు కుమారులు ఉన్నారు.పెద్ద కూతురైన సంగీత కుమారి తరచుగా ఫోన్లో ఎవరితో సంభాషించడం గమనించిన తల్లి మందలించిన ఆమెలో మార్పు రాకపోగా 23-1-26 శుక్రవారం రోజు కిరాణా షాపుకు వెళ్ళొస్తానని చెప్పి సుమారు గంటన్నర సమయం అయిన ఇంటికి రాకపోవడంతో తల్లి హెబల్ దేవి ఇంతసేపు ఎక్కడికి వెళ్లావు అని మందలించగా వెంటనే వారు ఉంటున్న ఇంట్లో రూమ్ లోకి వెళ్లి ఎంతసేపటికి డోర్ తీయకపోగా పిలిచిన పలకకపోగా కుటుంబ సభ్యులు అందరూ కలిసి బలవంతంగా డోర్లు తీయగా రూమ్ లోని దూరానికి చున్నీతో ఉరివేసుకొని వేలాడుతున్నది వెంటనే కుటుంబ సభ్యులు అతి చిన్నని తొలగించి శ్వాస ఏమైనా ఉన్నదేమో అని వెంటనే ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే చనిపోయింది. ఈ విషయమై కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై విజయ్ కుమార్ తెలిపారు.

## నిరుపేద కుటుంబానికి అండగా మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్

– దహన సంస్కారాలకు ఆర్థిక సాయం



**తూప్రాన్ ప్రజాజ్యోతి జనవరి 24** మెదక్ జిల్లా చేగుంట మండలం చందాయపేట గ్రామానికి చెందిన పారిశుద్ధ కార్మికుడు బాల్ నర్సయ్య తల్లి ఎర్ర సాలెవ్వ ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్ దంపతులు బాధిత కుటుంబాన్ని శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా మానవతా దృక్పథంతో స్పందించిన వారు దహన క్రియలకు అవసరమైన ఖర్చుల నిమిత్తం రూ. 5,000/- నగదు ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. యువనేతగా, మానవత్వానికి ప్రతీకగా నిలుస్తున్న స్వర్ణలత భాగ్యరాజ్ చేగుంట మండలం వ్యాప్తంగా ప్రజల ఆదరణ పొందుతూ యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారు.ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ బిట్ల మహేష్, మాజీ వార్డు మెంబర్ జంగంపల్లి కుమార్, ఆకుల స్వామి, ఎర్రదుర్గపతి తదితరులు పాల్గొన్నారు.

## ఆపత్కాలంలో ఉన్న వారికి అండగా యంఎన్ యువ సేన



**పటాన్ చెరు/ప్రజాజ్యోతి** పేదలకు అభాగ్యులకు బడుగు బలహీన వర్గాలకు అండగా నిలుస్తూ యం ఎన్ ర్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు, కాంగ్రెస్ నాయకులు మూడు చింతల నరేందర్ రెడ్డి మానవత్వాన్ని చాటుకుంటున్నారు. "అన్న అంటే నేనున్నాను" అనే నినాదాన్ని కార్యరూపంలో చూపిస్తూ ఎప్పుడు, ఏ సమయంలోనైనా అవసరంలో ఉన్నవారికి సాయం చేయడంలో ముందుంటున్నారు. గుమ్మడిదల మున్సిపాలిటీ కేంద్రంలోని తుల్జాపూరి సచిన్ కుమారుడికి ఇటీవల వేడి నీరు పడటంతో తీవ్రంగా చర్మం కాలి గాయాల పాలయ్యారు, విషయం తెలుసుకున్న నరేందర్ రెడ్డి శనివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. చిన్నారికి అవసరమైన చికిత్స కోసం తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చి, తక్షణ ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా "ఆపత్కాలంలో ఎవరు ఉన్న యం ఎన్ ర్ యువసేన ఉంటుంది" అని పేర్కొన్నారు. నరేందర్ రెడ్డి సేవాభావానికి స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తులసీదాస్, ఆకుల ఆంజనేయులు, రవీందర్ రెడ్డి, రాజిరెడ్డి, రాహుల్ యాదవ్, కర్ణాకర్, సంతోష్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, కుమార్, హరీష్, అజార్, అశోక్, యాదగిరి, సురేష్, దినేష్, రాజేందర్, అనిల్, డిగంబర్, యువరాజ్, శుభమ్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫామ్‌లు పంపిణీ

– హస్తాల్‌పూర్ గ్రామ సర్పంచ్ నర్సింహారెడ్డి



**వెల్దుర్తి ప్రజాజ్యోతి జనవరి 24** వెల్దుర్తి మండలం హస్తాల్‌పూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ నరసింహ రెడ్డి ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు క్రీడా యూనిఫామ్‌ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సీతారాం ముఖ్య అతిథిగా పాల్గొని, తన చేతులమీదుగా విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫామ్‌లు అందజేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి సీతారాం మాట్లాడుతూ, చదువుతో పాటు క్రీడలు కూడా విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. క్రీడల ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు పెరుగుతాయని పేర్కొన్నారు. పాఠశాల స్థాయి నుంచే క్రీడలకు ప్రోత్సాహం అందితే విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగగలరని ఆయన అభిప్రాయపడ్డారు. అనంతరం గ్రామ సర్పంచ్ నరసింహ రెడ్డి మాట్లాడుతూ, గ్రామంలోని విద్యార్థులు చదువుతో పాటు ఆటల్లోనూ ముందుండాలని ఆకాంక్షించారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకుని విద్యా మరియు క్రీడా రంగాలకు ఎప్పటికప్పుడు పూర్తి సహకారం అందిస్తామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.



## ప్రజాబాటలో సమస్య పరిష్కారం

– రాంచంద్రపూర్‘కు రెండు ట్రాన్స్‌ఫార్మర్లు

– సంతోషం వ్యక్తం చేసిన సర్పంచ్, గ్రామస్తులు



**నర్సాపూర్, జనవరి 24 (ప్రజాజ్యోతి)** గ్రామాల్లో ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సాగుతున్న ‘ప్రజాబాట’ కార్యక్రమంలో రాంచంద్రపూర్ గ్రామ విద్యుత్ కష్టాలకు తెరపడింది. శనివారం గ్రామంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు పాల్గొని, గ్రామస్తుల విన్నపం మేరకు తక్షణమే స్పందించారు.

**అదనపు సామర్థ్యంతో ఊరట**

గ్రామంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం, లో-వోల్టేజ్ సమస్యలను గ్రామస్తులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై సానుకూలంగా స్పందించిన విద్యుత్ శాఖ డి.ఇ రామేశ్వర స్వామి, ఏ.డి రమణా రెడ్డి, మరియు ఏ.ఈ రమణ మూర్తి గ్రామానికి రెండు కొత్త ట్రాన్స్‌ఫార్మర్లను మంజూరు చేశారు. ప్రస్తుతం ఉన్న 15 కేవీ స్థానంలో 25 కేవీ సామర్థ్యం గల రెండు ట్రాన్స్‌ఫార్మర్లను కేటాయించారు. రెండు రోజులలోగా లైన్మెన్ వేణుగోపాల్ పర్యవేక్షణలో పనులను వేగవంతం చేస్తామని అధికారులు తెలిపారు. ఏళ్ల తరబడి వేధిస్తున్న విద్యుత్ సమస్యను ప్రజాబాట వేదికగా వెంటనే పరిష్కరించడం పట్ల గ్రామ ‘సర్పంచ్ తలారి గీత నరేందర్’ మరియు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. స్పందించిన అధికారులకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ సిబ్బంది, వార్డు సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మట్టిపై విద్యార్థులకు అవగాహన



**చిన్నకోడూరు,జనవరి24,(ప్రజా జ్యోతి):-** వ్యవసాయంలో మట్టి కీలక పాత్ర పోషిస్తుందని పంటల దిగుబడి, నాణ్యత మట్టి ఆరోగ్యంపై ఆధారపడి ఉంటుందని వ్యవసాయ శాఖ అధికారి జయంత్ కుమార్ తెలిపారు. ఇబ్రహీంనగర్ ఆదర్శ కళాశాల పాఠశాలలో విద్యార్థులకు మట్టి పరీక్ష పై శిక్షణ, అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ విద్యార్థులకు మట్టి పరీక్ష విధానంలో మట్టి సేకరించే తీరును క్షేత్ర స్థాయిలో చూపించటం జరిగిందన్నారు. ఆర్కెవివై పథకంలో భాగంగా 50 మట్టినమునాలను రైతుల పంట పొలాల్లో సేకరించి మట్టి పరిశోధన కేంద్రం సంగారెడ్డి కి పంపాలని సూచించామన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సతీష్ కుమార్,భారాస నాయకులు కుంటయ్య, ఏఈఓ లు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తోటి స్నేహితురాలికి అండగా నిలిచిన పదవ తరగతి పూర్వ విద్యార్థులు

– విద్యార్థుల మానవత్వానికి నిదర్శనం



**రాయపోల్, జనవరి 24 (ప్రజా జ్యోతి):-** చిన్నతనంలోనే భర్తను కోల్పోయి ఆర్థిక ఇబ్బందులతో జీవనం సాగిస్తున్న అనితకు 2002-2003 సంవత్సరానికి చెందిన తోటి స్నేహితులు మానవత్వంతో ముందుకొచ్చారు. తమ స్నేహితురాలి కుటుంబానికి సహాయంగా విద్యార్థులు స్వచ్ఛందంగా విరాళాలు సేకరించి మొత్తం రూ.35,000/- ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సహాయంతో అనిత కుటుంబానికి ఎంతో ఊరట లభించిందని, ఈ కష్టకాలంలో తమకు అండగా నిలిచిన విద్యార్థులకు అనితతో పాటు ఆమె కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల్లో ఉన్న సేవాభావం, సహానుభూతి, మానవత్వం ప్రశంసనీయమని గ్రామస్తులు పేర్కొన్నారు. ఈ సంఘటన సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందని వారు అభిప్రాయపడ్డారు.

## పంచాయతీ భవనాన్ని ప్రారంభించిన సర్పంచ్

**– గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా – గ్రామ సర్పంచ్ శరణ్**





**తాండూరు జనవరి 24 ప్రజా జ్యోతి :** తాండూరు మండలం జినుగుర్తి గ్రామపంచాయతీ నూతన భవనాన్ని గ్రామ సర్పం చ్ మడపతి శరణ్, తాండూరు పంచాయతీరాజ్ ఏఈ నందిని రెడ్డితో కలిసి శనివారం ప్రారంభించారు. అనంత రం గ్రామ పంచాయతీ నూతన భవనంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఆవరణలో మొక్కలు నాటి నూతన పాలక వర్గానికి శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా సర్పంచ్ శరణ్ మాట్లాడుతూ గ్రామ సర్పంచ్‌గా పాలన వ్యవస్థను నిర్వహిం చడం కోసం నూతన గ్రామ పంచాయతీ భవనం ఒక వేదిక అవుతుందని చెప్పారు. పంచాయతీ ఁతీఖజవశ్రీఅఅస్త్ర సహకారంతో గ్రామాన్ని అన్నివిధాలా అభివృద్ధి పథంలో నిలుపుతామని చెప్పారు. రాజకీయ పార్టీలకు అతీతంగా గ్రామ అభివృద్ధి కోసం అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్య క్రమంలో మాజీ సర్పంచ్ రత్నమ్మ, మాజీ ఎంపీపీ రాం లింగారెడ్డి, ఉపసర్పంచ్ పద్మమ్మ, పలువురు స్థానిక ప్రజలు, యువకులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## సనాతన జాగరణ దేశ కల్యాణ యజ్ఞ యాత్ర

**– మహర్షి దయానంద సరస్వతి జన్మ ద్వి శతాబ్ది 200 వ జయంతి నీ పురస్కరించుకొని ఆర్య సమాజ స్థాపన సార్ధ శతాబ్ది 150వ వార్షికోత్సవం సందర్భంగా**



**కొడంగల్ జనవరి 24 ప్రజా జ్యోతి :** సనాతన జాగరణ దేశ కళ్యాణ యజ్ఞ యాత్రవేద గురుకులం అగ్నిపురం,భాగ్యనగరం వారి ఆధ్వర్యంలో జనవరి 14/2026 న ఈ యజ్ఞ యాత్ర తమిళనాడులోని పుణ్యక్షేత్రం అయిన రామేశ్వరం నుండి మొదలై వివిధ రాష్ట్రాల గుండా జమ్మూ కాశ్మీర్ (లాల్ చౌక్) కి చేరుకునే మార్గంలో జనవరి 25 ఆదివారం/2026 నాడు కొడంగల్ పట్టణానికి చేరుకుంటుందని ఆర్య సమాజ్ సభ్యులు తెలుపుతూ అట్టి యజ్ఞ యాత్ర కి పురజనులు , భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వాగతం పలికి ఆ పవిత్రమైన యజ్ఞంలో కొడంగల్ నియోజక వర్గ ప్రజలందరూ సపరివార సమేతంగా పాల్గొనాలని యజ్ఞ యాత్ర మన కొడంగల్ శివాజీ చౌక్ నుండి మహాదేవుని గుడికి చేరుకుంటుందని తెలిపారు. యజ్ఞంలో పాల్గొనాలనుకునే భక్తులు యజ్ఞానికి కావలసిన సామాగ్రి,సమిధలు ఉచితంగా వితరణ చేయబడునని సందేహాల కోసం రాజు మరాఠా 7799331705 సంప్రదించగలరని కోడంగల్ ఆర్య సమాజ్ సభ్యులు తెలిపారు.

## రిలే నిరాహార దీక్షకు రాజ్యసభ సభ్యులు అనీల్ కుమార్ యాదవ్ సంఘీభావం





**బోయిన్ పల్లి, జనవరి 24.(ప్రజా జ్యోతి) :** కేంద్ర ప్రభుత్వం నామినేటెడ్ వ్యవస్థను రద్దు చేసి, వెంటనే కంటోన్మెంట్ బోర్డును రాష్ట్ర ప్రభుత్వ మున్సిపల్ కార్పొరేషన్?లో విలీనం చేయాలనే డిమాండ్?తో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ గత నాలుగు రోజులుగా చేపట్టిన రిలే నిరాహార దీక్షకు ఐదవ రోజున రాజ్యసభ సభ్యులు అనీల్ కుమార్ యాదవ్ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన దీక్షా శిబిరాన్ని సందర్శించి ఎమ్మెల్యే శ్రీ గణేష్?తో కలిసి సంఘీభావం ప్రకటించారు. కంటోన్మెంట్ ప్రజల న్యాయమైన డిమాండ్?కు తాను పూర్తి మద్దతుగా నిలుస్తానని స్పష్టం చేశారు. అనీల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ, కంటోన్మెంట్ బోర్డు విలీనం అంశాన్ని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో చర్చించి, పార్లమెంటులో ప్రస్తావించి, కంటోన్మెంట్ ప్రజల ఆకాంక్షలను కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే శ్రీ గణేష్ చేపట్టిన రిలే నిరాహార దీక్ష విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ గణేష్ మాట్లాడుతూ, తన దీక్షకు సంఘీభావం తెలిపి, కంటోన్మెంట్ బోర్డు విలీనం అంశాన్ని పార్లమెంటులో ప్రస్తావిస్తామని హామీ ఇచ్చిన రాజ్యసభ సభ్యులు అనీల్ కుమార్ యాదవ్?కు నియోజకవర్గ ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలియజేశారు.

## హైదరాబాద్ మ్యావరిక్స్ రోటరీ క్లబ్ వారిచే ఎంబ్రాయిడరీ మెషిన్స్ విరాళం



**శేరిలింగంపల్లి,జనవరి 24 (ప్రజాజ్యోతి) :** సిఆర్ ఫౌండేషన్ మహిళా సంక్షేమ వృత్తి నైపుణ్యం కేంద్రానికి హైదరాబాద్ మ్యావరిక్స్ రోటరీ క్లబ్ వారు రూ. 40 వేల విలువ చేసే రెండు ఎంబ్రాయిడరీ మెషిన్స్ విరాళంగా అందించారు. రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ డా.టి.సురేష్ బాబు, ఒకేషనల్ డైరెక్టర్ ఆశా ఆచార్య, సర్వీస్ ప్రాజెక్ట్స్ డైరెక్టర్ అజయ్ కుమార్,సభ్యులు కె. విజయ లక్ష్మి మహిళా సంక్షేమ కేంద్రం డైరెక్టర్ శ్రీమతి జోస్యభట్ల కల్పన కు అందచేసారు. ఈ ఎంబ్రాయిడరీ మెషిన్స్ ద్వారా ఎక్కువ మంది మహిళలకు ఎంబ్రాయిడరీ నేర్పించగలమని, వారికి ఎంతో ఉపయోగం అని కల్పన పేర్కొని, రోటరీ క్లబ్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమములో సిఆర్ ఫౌండేషన్ కోశాధికారి చెన్న కేశవ రావు,మహిళా కేంద్రం సభ్యులు లలిత, ఉపాధ్యాయినిలు, శిక్షణ పొందుతున్న మహిళలు,సిఆర్ పాలిక్లినిక్ సభ్యులు డి. శ్రీనివాస్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ సురేష్ మాట్లాడుతూ... సిఆర్ ఫౌండేషన్ అందిస్తున్న సేవలను కొనియాడారు. అలాగే ఈ మెషిన్స్ కి ఆర్ధిక సహాయం అందించిన ఆశా ఆచార్య కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.




# 317 జీవోతో మా కుటుంబాలు అంధకారంలోకి పోయాయి

**● జిల్లాల పునర్విభజనతో మేము నష్టపోయాం ● తాండూరు ఎమ్మెల్యేతో మొర పెట్టుకున్న ఉద్యోగులు**



**తాండూరు జనవరి 24 ప్రజా జ్యోతి :** అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం తీసుకువచ్చిన 317 జీవో తో మా కుటుంబాలు అంధకారంలోకి పోయాయని 317 ఉద్యోగ, ఉపాధ్యాయులు తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డితో మొరపెట్టుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యోగులు, వద్దు కోసంగా ప్రతినిధి మాడపటి తిరుపతిరావు మాట్లాడుతూ అప్పటి 10 జిల్లాలను 33 జిల్లాలుగా విభజించిన గత ప్రభుత్వం మాకు తీవ్రంగా నష్ట పెట్టాయని చెప్పారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో పుట్టడమే మా కుటుంబాలకు శాపంగా మారిందని ఆవేదన వ్యక్తపరిచారు. జిల్లాల పునర్ విభజనలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మూడు భాగాలుగా విడిపోవడంతో మేడ్చల్ ఇబ్రహీంపట్నంలో నివాసముండే మేము వికారాబాద్ జిల్లాలోకి ఉద్యోగాల బదిలీ పేరుతో శాశ్వతంగా తోసి వేశారని చెప్పారు. 317 జీవో అమలులోకి రావడంతో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పరిధిలోని మేడ్చల్, మహబూబ్నగర్ జిల్లాల నుండి సుమారుగా 1000 మంది ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులు వికారాబాద్ జిల్లాకు శాశ్వతంగా బదిలీ అయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. భౌగోళికంగా చారిత్రక నేపథ్యంగా ఉన్న ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు ప్రత్యేకమైన స్థానం తెలంగాణ రాష్ట్రంలో ఉంది అలాంటి రంగారెడ్డి జిల్లా నుండి తల్లి నుండి పిల్లను విడదీసినట్లుగా వికారాబాద్ జిల్లాలోని మూడు నియోజకవర్గాలను విడదీసి పూర్తిగా గ్రామీణ జిల్లాగా వికారాబాద్ జిల్లా ను ఏర్పాటు చేసారని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ ఉపాధ్యక్షుడు సాయి శ్రావణ్, శ్రీశైలం, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## రూ.10 లక్షలతో డ్వాక్రా సంఘం నూతన భవనం

**– గ్రామ పంచాయతీలకు నూతన భవనాల మంజూరు**
**– ఎన్నికల హామీలను దశలవారీగా అమలు చేస్తాం**
**– తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి**





**పెద్దేముల్ జనవరి 24 ప్రజా జ్యోతి :** మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలకు నూతన గ్రామ పంచాయతీ భవనాలను నిర్మించడం కోసం ప్రభుత్వం నిధులు విడుదల చేసిందని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి చెప్పారు. శనివారం రోజు మండలంలోని గొట్లపల్లి,బండపల్లి గ్రామపంచాయతీ నూతన భవనాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అదేవిదంగా ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం గొట్లపల్లి గ్రామంలో మహిళ సంఘం నూతన భవనంను నిర్మించడం కోసం పది లక్షల రూపాయల నిధులు విడుదల చేశామని చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు అధిక ప్రాథమిక ఇవ్వడం కోసం అన్ని సంక్షేమ పథకాలు మహిళ పేరుపైన ఇవ్వడంతో పాటు డ్వాక్రా సంఘాల ద్వారా వడ్డీ లేని రుణాలను అందజేస్తున్నమని చెప్పారు. రాష్ట్రంలో మహిళ సంఘలకు కొనుగోలు కేంద్రాలు కేటాయించడంతో మహిళలు ఆర్థికంగా వ్యాపార పరంగా వ్యాపారవేత్తలుగా ఎదుగుతున్నారని చెప్పారు. అదేవిదంగా గొట్లపల్లి గ్రామ శివారులోని మెడల్ స్కూల్ లో చదువుతున్నా విద్యార్థులకు హాస్టల్ సదుపాయం కల్పించడం జరిగిందన్నారు. బండపల్లి గ్రామానికి కూడ అంగన్వాడీ, డ్వాక్రా భవనం మంజూరు చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం కొలువు తీరిన నూతన సర్పంచ్ లు గెల్చిన నెలలోపే నియోజకవర్గంలో ఎన్నో గ్రామలకు నిధులు కేటాయించడం జరిగిందన్నారు. రేషన్ కార్డులు లేని కుటుంబాలకు రేషన్ కార్డులు మంజూరు చేయడంతో పాటు ప్రభుత్వం అందజేస్తున్న సన్న బియ్యం పథకాన్ని అమలు చేసే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చర్యలు తీసుకున్నారని చెప్పారు. మహిళా సంఘాల సభ్యులకు నాణ్యమైన ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డీసీసీ అధ్యక్షుడు ధారసింగ్, కోటపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంజయ్య, గొట్లపల్లి గ్రామ సర్పంచ్ ఎండి సలాం, ఉపసర్పంచ్ చంద్రయ్య, గ్రామ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు శారద,బండపల్లి సర్పంచ్ ప్రమీళ, ఉపసర్పంచ్ రవీందర్,వార్డ్ మెంబర్స్ తో పాటు పలు గ్రామల సర్పంచ్ లు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## న్యూ బోయినపల్లి శ్రీ వెంకటేశ్వర దేవస్థానంలో 24వ బ్రహ్మోత్సవాలకు కరపత్ర ఆవిష్కరణ

**కరపత్ర ఆవిష్కరణలో పాల్గొన్న జంపన ప్రతాప్**





**బోయిన్ పల్లి, జనవరి 24.(ప్రజాజ్యోతి) :** కంటోన్మెంట్?లో ప్రసిద్ధి చెందిన న్యూ బోయినపల్లి న్యూ సిటీ కాలనిలోని శ్రీ వెంకటేశ్వర దేవస్థానం లో నిర్వహించనున్న 24వ వార్షిక బ్రహ్మోత్సవాల కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. ఈ నెల 30వ తేదీ నుంచి ఫిబ్రవరి 4వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్?తో పాటు ఆలయ కమిటీ సభ్యులు కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ, బ్రహ్మోత్సవాలు సంప్రదాయబద్ధంగా ఆధ్యాత్మిక వాతావరణంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. మొదటిరోజు రక్షాబంధనం, అంకురార్పణం, అగ్నిప్రతిష్ఠ హోమం, ధ్వజారోహణ కార్యక్రమాలు జరగనున్నాయని చెప్పారు. ఫిబ్రవరి 1వ తేదీన శ్రీ వెంకటేశ్వర కల్యాణోత్సవం, 3వ తేదీన సాయంత్రం పురవీధుల గుండా మంగళవాద్యాల మధ్య రథయాత్ర, గరుడ సేవ నిర్వహించనున్నట్లు తెలిపారు. చివరి రోజు ఫిబ్రవరి 4న చక్రస్నానం, పుష్పయాగం తదితర కార్యక్రమాలతో బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయని వెల్లడించారు. ఆలయ కమిటీ అధ్యక్షులు నారాయణ మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు రామ్మోహన్ రావు, యాదయ్య, లక్ష్మణ్, జగన్నాథం, మోహన్ రావు, ఇతర సభ్యులు, ప్రధాన అర్చకులు తిరుమల పవన్ కుమార్ స్వామి పాల్గొన్నారు.

## విద్యార్థుల ఆరోగ్యమే ప్రధాన ధ్యేయం

**కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్**





**శేరిలింగంపల్లి,జనవరి 24 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి డివిజన్ లోగల సురభి కాలనీలో స్థానిక నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థులు చదువుకు దూరం కావొద్దని వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తూ.. మాజీ స్టేట్ సోషల్ వెల్ఫేర్ బోర్డు ఛైర్పర్సన్ శ్రీమతి రాగం సుజాత నాగేందర్ యాదవ్ తన సొంత ఖర్చులతో నిర్మించినటువంటి ఎంపిపిఎస్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించడం ద్వారా వారి ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చనే ఉద్దేశంతో దాతలు కమ్యూనిటీ ప్యూర్ వాటర్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ ప్యూరిఫైయర్ ను ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. నూతన సాంకేతిక పరిజ్ఞానంతో వాటర్? ప్యూరిఫైయర్ ఏర్పాటుకు కృష చేసిన కమ్యూనిటీ ప్యూర్ వాటర్ చందు సంస్థ ను అభినందించారు. విద్యార్థులకు శుద్ధమైన, సురక్షితమైన మంచినీటిని అందించాలని కార్పొరేటర్ సూచించారు. అనంతరం విద్యార్థులకు ఉచితంగా వాటర్ బాటిల్ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు వీరేశం గౌడ్, కమ్యూనిటీ ప్యూర్ వాటర్ మేనేజర్ రమేష్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఛైర్మెన్ శ్రీకళ, హెచ్ఎం పాండురంగ రెడ్డి, మాజీ ఎస్ఎంసీ ఛైర్మెన్ బస్వారాజ్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అశ్రఫ్, మౌనిక, మల్లికాంబ, మహేశ్వరీ,వనిత, విజయ, మాధవి, పూజిత, చాముండేశ్వరి, సురభి కాలనీ ప్రెసిడెంట్ వెంకట్ రెడ్డి, కోదండరాం,శేఖర్, స్థానిక మహిళలు భాగ్యలక్ష్మి, సౌజన్య, కుమారి, కళ్యాణి, గౌసియా, ఫాతిమ, లక్ష్మి, సబియా, దీప, కుటుంబరావు, మహేందర్,సూర్య తదితరులు పాల్గొన్నారు.

## తాండూరులో 2కేజీ 8 గ్రాముల గంజాయి స్వాధీనం

**● ఇద్దరు వ్యక్తుల అరెస్టు రిమాండ్‌కు తరలింపు**
**● వివరాలు వెల్లడించిన పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్**



**తాండూరు జనవరి 24 ప్రజా జ్యోతి :** తాండూరు పట్టణ శివారులోని చెన్గేష్పూర్ రోడ్ మార్గం మధుర్ గ్యాస్ ఏజెన్సీ సమీపంలో ఇద్దరు వ్యక్తులు గంజాయిని ఇతర వ్యక్తులకు విక్రయిస్తున్న క్రమంలో పట్టణం పోలీసులు అరెస్టు చేసి ఒక కిలో 8 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు తాండూరు పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్ ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇద్దరు వ్యక్తులు గంజాయిని ఇతరులకు అమ్ముతున్నారనే నమ్మదగిన సమాచారంతో పోలీస్ సిబ్బంది అక్కడికి వెళ్లి పరిశీలించిన పోలీసులకు అనుమానాస్ప దంగా కనిపించిన అట్టి వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచరించగా ఒక కేజీ 8 గ్రాముల గంజాయిని కలిగి ఉన్నట్లు చెప్పారు. నిందితుల వద్ద ఉన్న గంజాయిని స్వాధీనం చేసుకొని ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసి అట్టి వ్యక్తులను రిమాండ్ కు తరలించడం జరిగిందని చెప్పారు. అలాగే ఎవరైనా అనుమానాస్పదంగా కనిపించిన ఎలాంటి విధంగానైనా మత్తు పదార్థాలను విక్రయించిన అనుమానాస్పదంగా కనిపించిన కూడ పట్టణ పోలీసులకు కానీ సమీపంలోని పోలీసులకు గాని సమాచారం అందించాలని ఆయన కోరారు.

## నలుగురు పేకాటరాయుల అరెస్ట్

**– నగదు సెల్ఫోన్స్లు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసుల వెల్లడి**



**తాండూరు జనవరి 24 ప్రజా జ్యోతి :** తాండూరు పట్టణ శివారులోని చెన్గేష్పూర్ రోడ్ మార్గంలోని మధుర్ గ్యాస్ ఏజెన్సీ సమీపంలో ఐదుగురు వ్యక్తులు పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను పట్టణ పోలీస్ లు అదుపులోకి తీసుకొని నగదు, పేకాట ముక్కలు, సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకోవడం జరిగిందని పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్ చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిషేధిత పేకాట మొక్కలు కలిగి ఉండడంతో పాటు అయిదుగురు వ్యక్తులు కలిసి పేకాట ఆడుతున్నట్లు వచ్చిన సమాచారంతో పోలీసు సిబ్బంది అక్కడికి వెళ్లి పరిశీలించగా పేకాట ఆడుతున్నట్లు గుర్తించిన అనంతరం అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. ఎవరైనా సరే ప్రభుత్వ నిషేధిత పేకాట ముక్కలతో పాటు మత్తుపదార్థాల విక్రయాలు వంటివి చేపడితే తగిన మూల్యం చెల్లించగ తప్పదని హెచ్చరించారు.

## శ్రీశైల దర్శనానికి పాదయాత్రగా బయలుదేరిన భక్తులు



**మోమిన్ పేట జనవరి 24( ప్రజా జ్యోతి) :** మోమిన్ పేట మండల పరిధిలోని టేకులపల్లి గ్రామానికి చెందిన శివ స్వాములు పరమేశ్వరుడి దర్శనం కోసం పుణ్యక్షేత్రమైన శ్రీశైలానికి పాదయాత్రగా శనివారం బయలుదేరారు. ప్రతి ఏటా సంప్రదాయంగా నిర్వహించే ఈ పాదయాత్రను భక్తి శ్రద్ధలతో ప్రారంభించారు. ఈ సందర్భంగా భక్తులు ఓం నమః శివాయ నామస్మరణతో గ్రామ వీధుల్లో శివనామ సంకీర్తనలు చేస్తూ ముందుకు సాగారు. శివ స్వాములు ప్రత్యేక వేషధారణలో, భక్తి భావంతో అడుగులు వేస్తూ పాదయాత్రను ప్రారంభించడం గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పింది. గ్రామ పెద్దలు, స్థానికులు పాద యాత్రకు బయలుదేరిన భక్తులకు శుభాకాంక్షలు తెలియ జేస్తూ శివుని కృపతో ప్రయాణం సురక్షితంగా పూర్తవాలని ఆకాంక్షించారు. శ్రీశైల మల్లికార్జున స్వామి దర్శనంతో తమ కోరికలు నెరవేరాలని, గ్రామంలో సుఖసంతోషాలు, శాంతి సమృద్ధిగా ఉండాలని భక్తులు కోరారు.

## ఘనంగా చిత్తారమ్మ తల్లి బ్రహ్మోత్సవాలు



**కుత్బుల్లాపూర్ జనవరి 24 (ప్రజా జ్యోతి) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని గాజులరామారంలోని ప్రఖ్యాతగాంచిన శ్రీ చిత్తరమ్మ దేవి జాతరలో భాగంగా దేవాలయంలో గవ్యాంత పూజలు, మూలమంత్ర జపము, చండీ హోమము, పూర్ణహూతి, బలిప్రధానం మరియు ఇతర పూజలలో ఆలయ కమిటీ వారి ఆహ్వానం ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ మరియు వారి సోదరులు కంటెస్టెంట్ కార్పొరేటర్ కూన శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు... ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ చిత్తరమ్మ తల్లి అమ్మవారి ఆశీస్సులు కృప, కటాక్షాలు, చల్లని ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరారు. అనంతరం ఆలయ కమిటీ వారు కూన శ్రీశైలం గౌడ్ మరియు వారి సోదరుడు శ్రీనివాస్ గౌడ్ శాలువాతో సత్కరించి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మరియు స్థానిక డివిజన్ నాయకులు భక్తులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ రూల్స్ పాటించడం వాహన దారుల సామాజిక బాధ్యత

వేములవాడ, జనవరి 24 (ప్రజా జ్యోతి):
జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వేములవాడలో అరైవ్.. అలైవ్.. అలెర్ట్ కార్యక్రమంలో భాగంగా రన్ ఫర్ రోడ్ సేఫ్టీ 2కే వాకథాన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ



మహేష్ బి. గితే ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ట్రాఫిక్ రూల్స్ పాటించడం ప్రతి వాహనదారుడి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. హెల్మెట్, సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, డ్రంక్ అండ్ డ్రైవ్‌కు దూరంగా ఉండాలని సూచించారు. చిన్న తప్పిదాలే పెద్ద ప్రమాదాలకు కారణమవుతున్నాయని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. విద్యార్థుల రోడ్డు భద్రతా డ్యాన్స్ ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. నో హెల్మెట్.. నో పెట్రోల్ కార్యక్రమాన్ని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ వివరించారు. రోడ్డు సేఫ్టీ అంటే లైఫ్ సేఫ్టీ అని ఎస్పీ మహేష్ బి. గితే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎన్నికల సామాగ్రి తనిఖీ

కరీంనగర్ బ్యూరో, జనవరి 24( ప్రజాజ్యోతి)
కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయంలో శుక్రవారం రోజు కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ ఎన్నికల నిర్వహణ సామాగ్రిని తనిఖీ చేసి పరిశీలించారు. జరగబోయే మున్సిపల్ కార్పోరేషన్ ఎన్నికల నిర్వహణ లో ఉపయోగించే రిటర్నింగ్ ఆఫీసర్లు, అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్లు, ప్రిసిడెంట్ ఆఫీసర్లు, అసిస్టెంట్ ప్రిసిడెంట్ ఆఫీసర్లు, మైక్రో అబ్జర్వర్ లకు



సంబంధించిన నియమ నిబంధనల పేరర్లతో పాటు ఎన్నికల నిర్వహణ చట్టం మ్యాన్వల్ హాండ్ బుక్కులు, ఎన్వికల నిబంధనల హాండ్ బుక్కులు, ఆర్వో, ఏఆర్వో, పివో ఏపిఓ హాండ్ బుక్కులు, కంటెస్టింగ్ క్యాండెట్స్ నిబంధనల బుక్కులు, అబ్జర్వర్ గైడ్ లైన్స్, ఎన్నికల ఖర్చు మానిటరింగ్ బుక్కులను చెక్ లిస్టు ఆధారంగా కమీషనర్ తనిఖీ చేశారు. అధికారులకు పలు సూచనలు చేస్తూ.ఎన్నికల నిర్వహణ కు మెటిరియల్ సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమీషనర్ వేణు మాధవ్, అధికారులు పాల్గొన్నారు.

## వేములవాడలో మహాశివరాత్రి జాతరకు విస్తృత ఏర్పాట్లు

వేములవాడ,జనవరి,24:( ప్రజాజ్యోతి).
వేములవాడలో రాబోయే మహాశివరాత్రి జాతరనుపురస్కరించుకుని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం విస్తృతఏర్పాట్లుకొనసాగుతున్నాయి... భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ పరిసరాల్లో అవసర మైన అన్ని చర్యలు చేపడుతున్నారు... ఈ క్రమంలో ఎలక్ట్రికల్ ట్రాన్స్‌ఫార్



మర్లకు ఆయిల్ మార్పు పనులు చేపట్టి, నిరంతర విద్యుత్ సరఫరాకు ఏర్పాట్లు చేస్తున్నారు. అదేవిధంగా భక్తుల సౌకర్యార్థం చలువ పందిర్లు ఏర్పాటు చేయడంతో పాటు, ఆలయం మరియు పరిసర ప్రాంతాల్లో అవసరమైన చోట్ల విద్యుత్ దీపాలు ఏర్పాటు చేస్తున్నారు... మహాశివరాత్రి జాతర సందర్భంగా భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో అన్ని శాఖల సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు అధికారులు తెలిపారు...

## రోడ్డు భద్రతా నియమాలు పాటించి ప్రాణాలు కాపాడుకోవాలి

కరీంనగర్ బ్యూరో,జనవరి 24 (ప్రజా జ్యోతి):
37వ జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా ARRIVE – ALIVE అవగాహనా కార్యక్రమంలో భాగంగా కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో శనివారం నగరంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, డీజీపీ ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన ARRIVE – ALIVE కార్యక్రమం జిల్లాలో సమర్థవంతంగా అమలవుతోందన్నారు. దేశంలో భారీ సంఖ్యలో ద్విచక్ర వాహనాలు ఉన్న నేపథ్యంలో రోడ్డు ప్రమాదాల్లో తల గాయాలు కాకుండా హెల్మెట్ ధరించడం ద్వారా ప్రాణాలు రక్షించుకోవచ్చని చెప్పారు. వాహనదారులు తమ భద్రతకే కాకుండా ఇతరుల భద్రత పట్ల కూడా బాధ్యత వహించాలని పిలుపునిచ్చారు. ర్యాలీలో పాల్గొన్న వారికి పోలీస్ శాఖ తరఫున హెల్మెట్లు పంపిణీ చేశారు. కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ, గత ఏడాది కమిషనరేట్ పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో 200 మంది మృతి చెందారని, అందులో 40 శాతం మంది ద్విచక్ర వాహనదారులేనని తెలిపారు. మరణించిన వారిలో 90 శాతం మంది హెల్మెట్ ధరించకపోవడమే కారణమని పేర్కొంటూ, రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తే 90 శాతం ప్రమాదాలను నివారించవచ్చని అన్నారు.పోలీస్ పరేడ్ గ్రౌండ్ నుంచి ప్రారంభమైన ఈ బైక్ ర్యాలీ నగరంలోని ప్రధాన కూడళ్ల మీదుగా సాగి తిరిగి పరేడ్ గ్రౌండ్‌లో ముగిసింది. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐపీఎస్ సోహం, అడిషనల్ డీసీపీలు వెంకటరమణ, భీంరావు, ఏసీపీలు వెంకటస్వామి, యాదగిరిస్వామి, ఇన్స్పెక్టర్లు, పోలీస్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాల సాధనకు చర్యలు

సుల్తానాబాద్ జనవరి 24 (ప్రజా జ్యోతి)
జిల్లాలోని ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు అందేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్పష్టం చేశారు. పబ్లిక్ పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించే దిశగా ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ విద్యార్థులను సమగ్రంగా సిద్ధం చేయాలని అధికారులకు, ఉపాధ్యాయులకు ఆదేశించారు.
శనివారం సుల్తానాబాద్ మండలంలో విస్తృతంగా పర్యటించిన కలెక్టర్ పూసాల గ్రామంలోని ఎంపీపీఎస్ పాఠశాల, పల్లె దవాఖానా, భూపతిపూర్ లోని కేజీబీవీ, బీసీ బాలుర గురుకుల పాఠశాల, సుల్తానాబాద్ అంబేద్కర్ చౌరస్తా, గర్రెపల్లి లోని ఎస్సీ రెసిడెన్షియల్ కళాశాలను సందర్శించి విద్య, వసతులు, అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించారు.
భూపతిపూర్ కేజీబీవీలో 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి ప్రతి విద్యార్థి కనీసం 90 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించేలా కార్యాచరణ రూపొందించాలని కలెక్టర్ సూచించారు. పాఠశాల కాంపౌండ్ వాల్ మరమ్మత్తు పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పూసాల ఎంపీపీఎస్ పాఠశాలలో ప్రాథమిక విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సులు పంపిణీ చేసిన కలెక్టర్,



చిన్న తరగతుల నుంచే పటిష్ట విద్యాబేస్ ఏర్పడేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని పేర్కొన్నారు. ఎఫ్.ఆర్.ఎస్ విధానం ద్వారా హాజరు నమోదు తప్పని సరిగా అమలు చేయాలని స్పష్టం చేశారు. పాఠశాలలో ఎఫ్.ఎల్.ఎన్ అమలు తీరుపై కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు.గర్రెపల్లి ఎస్సీ రెసిడెన్షియల్ కళాశాలలో నిర్వహిస్తున్న పర్యావరణ పరీక్షలను కలెక్టర్ పరిశీలించారు. కళాశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. రాబోయే పబ్లిక్ పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు రెగ్యులర్ స్టడీ అవర్స్‌ను కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు.
అదేవిధంగా సుల్తానాబాద్ అంబేద్కర్ చౌరస్తా నుంచి గర్రెపల్లి వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు. రోడ్డు విస్తరణ పనులు ఎలాంటి ఆటంకాలు లేకుండా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని, విస్తరణలో భాగంగా ఇండ్లు కోల్పోయిన బాధితులను తరలించి పాత ఇండ్ల కూల్చివేత పనులు రెండు రోజుల్లో పూర్తి చేయాలని స్పష్టం చేశారు. సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి కాంపౌండ్ వాల్ నిర్మాణానికి అవసరమైన నిధుల కోసం ప్రతిపాదనలు పంపాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ తహసీల్దార్ బషీరుద్దీన్, మున్సిపల్ కమిషనర్ రమేష్, ఎంపీడీవో సమ్మిరెడ్డి, ఆర్&బీ డీఈ రవి కిరణ్, ఏఈ గుణశేఖర్ రెడ్డి, కేజీబీవీ ఎస్వో స్వప్న, ఏఈపీఆర్, బీసీ రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్‌తో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ గర్ల్స్ ఇ-టెక్నో పాఠశాల 'తరంగ్' వార్షికోత్సవ వేడుకలు ఘనంగా

కరీంనగర్ టౌన్, జనవరి 24 (ప్రజా జ్యోతి):
అల్ఫోర్స్ గర్ల్స్ ఇ-టెక్నో పాఠశాల వార్షికోత్సవ వేడుకలు 'తరంగ్' పేరుతో కరీంనగర్ నగరంలోని



రేకుర్తి రోడ్డులో గల ఒక ప్రైవేట్ వేడుక మందిరంలో ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎల్ఆర్ఏటీ చైర్‌పర్సన్, అడిషనల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జ్ శ్రీమతి డి. సాధన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.విద్యార్థులకు ప్రాథమిక దశ నుంచే నైతిక విలువల పట్ల అవగాహన కల్పించాలని, సమాజాభివృద్ధికి దోహదపడేలా వారిని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ఆమె అన్నారు. నేటి పోటీ ప్రపంచంలో సమాజంపై అవగాహనతో పాటు చక్కటి ప్రణాళికలు రూపొందించుకుని ముందుకు సాగితే విద్యార్థులు సుస్థిరమైన స్థాయిని సాధించగలరని తెలిపారు. తల్లిదండ్రులు కూడా పిల్లలకు అవసరమైన వనరులు సమకూర్చుతూ నిరంతరం ప్రోత్సహించాలని సూచించారు. సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో వినోదంతో పాటు చదువుపట్ల ఆసక్తి పెరుగుతుందని, క్రమశిక్షణతో పాటు అంకితభావం కలిగిన విద్యార్థులకు అద్భుతమైన భవిష్యత్తు ఉంటుందని పేర్కొన్నారు. తల్లిదండ్రుల మాటలను పాటిస్తూ, ఉపాధ్యాయులు బోధించిన విషయాలను సాధన చేస్తే ఘన విజయాలు సాధించవచ్చని ఆమె అన్నారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో డాక్టర్ వి. నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నాణ్యమైన విద్య అందుతోందని ప్రశంసించారు.ఈ సందర్భంగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులకు అన్ని విధాలా ప్రోత్సాహం అందించడంతో పాటు తరగతి గదిలో బోధించిన విషయాలను పునశ్చరణ చేసుకోవడం ఎంతో అవసరమన్నారు. విద్యార్థులు మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండి పుస్తక పఠనాన్ని అలవాటు చేసుకోవాలని సూచించారు.



తల్లిదండ్రులు పిల్లల ప్రతిభను గుర్తించి నైతిక విలువలు పెంపొందించేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. జాతీయ బాలికల దినోత్సవం పురస్కరించుకుని నిర్వహించిన అవగాహన కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. వార్షిక ప్రణాళికలో భాగంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కెల్విన్ ఆసుపత్రిలో అరుదైన 'మెడ నరాల' సర్జరీ విజయవంతం

### తొలిసారిగా అత్యంత క్లిష్టమైన బ్రేకియల్ ప్లెక్సస్ ప్లాస్టిక్ సర్జరీ
### 8 గంటల పాటు శ్రమించి సూక్ష్మ శస్త్రచికిత్స చేసిన నిపుణుల




కరీంనగర్ టౌన్, జనవరి 24( ప్రజాజ్యోతి)
కరీంనగర్ జిల్లా వైద్య రంగంలో ఒక అరుదైన మైలురాయి నమోదైంది. నగరంలోని కెల్విన్ ఆసుపత్రి వైద్యులు అత్యంత క్లిష్టమైన, అరుదైన మెడ నరాల (బ్రేకియల్ ప్లెక్సస్) ప్లాస్టిక్ సర్జరీని విజయవంతంగా నిర్వహించి, ఒక సామాన్య వ్యక్తికి పునర్జన్మ ప్రసాదించారు. రాజధానిలోని కార్పొరేట్ ఆసుపత్రులకు మాత్రమే పరిమితమైన ఈ అత్యాధునిక చికిత్సను స్థానికంగా అందుబాటులోకి తెచ్చి కరీంనగర్ వైద్యులు తమ ప్రతిభను చాటారు.
నర్సింహులకు పునర్జన్మ.. రాజన్న సిరిసిల్ల జిల్లా బొప్పాపూర్ గ్రామానికి చెందిన నర్సింహులు గతంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. ఈ ప్రమాదంలో మెడ నుంచి చేతికి వెళ్లే ప్రధాన నరాలు తెగిపోవడంతో, ఆయన కుడి చేయి పూర్తిగా స్పర్శ కోల్పోయి నిర్జీవంగా మారింది. సాధారణంగా ఇటువంటి సంక్లిష్ట సమస్యలకు చికిత్స పొందాలంటే హైదరాబాద్ లోని నిమ్స్ వంటి అగ్రశ్రేణి సంస్థలపైనే ఆధారపడాల్సి వచ్చేది. కానీ, బాధితుడి ఆర్థిక స్థితిగతులు, అవసరాన్ని గుర్తించిన కెల్విన్ ఆసుపత్రి వైద్యులు ఈ సవాలును స్వీకరించారు. ఎనిమిది గంటల సుదీర్ఘ పోరాటం.. ప్రముఖ ప్లాస్టిక్ సర్జన్ డాక్టర్ అశోక్ రెడ్డి సారథ్యంలో డాక్టర్ రామ్ ప్రభు, డాక్టర్ సురేష్ కుమార్ చింత, డాక్టర్ త్రివిక్రమ్ బృందం సుమారు ఎనిమిది గంటల పాటు నిరంతరాయంగా శ్రమించిఈ మైక్రో సర్జరీని పూర్తి చేశారు. దెబ్బతిన్న నరాలను సూక్ష్మ పద్ధతిలో పునర్నిర్మించడం ద్వారా, చేయి మళ్లీ సాధారణ స్థితికి వచ్చేలా చేశారు. ప్రస్తుతం రోగి కోలుకుంటున్నారని, ఫిజియోథెరపీ ద్వారా త్వరలోనే పూర్తిస్థాయిలో చేతిని ఉపయోగించగలుగుతారని వైద్యులు ధీమా వ్యక్తం చేశారు.జిల్లా వాసులకు వరప్రదాయిని ఖరీదైన, సంక్లిష్టమైన ఈ శస్త్రచికిత్సను అతి తక్కువ ఖర్చుతో జిల్లా కేంద్రంలోనే అందుబాటులోకి తీసుకురావడం పట్ల సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి. "హైదరాబాద్ వెళ్లాల్సిన అవసరం లేకుండానే మాకు మెరుగైన వైద్యం అందించారు" అని రోగి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఘనతతో కరీంనగర్ జిల్లా వైద్య రంగం మరో మెట్టు ఎక్కినట్లయింది. ఈ విజయం భవిష్యత్తులో మరిన్ని సూపర్ స్పెషాలిటీ సేవలు జిల్లా కేంద్రంలోనే అందుబాటులోకి వచ్చేందుకు మార్గం సుగమమైంది. వైద్య రంగంలో ఇది ఒక కీలకమైన ముందడుగు డా. సురేష్ కుమార్ చింత చైర్మెన్, కెల్విన్ హాస్పిటల్, కరీంనగర్ "కరీంనగర్ జిల్లాలోనే కాకుండా ఉత్తర తెలంగాణ వైద్య రంగంలో ఇది ఒక కీలకమైన ముందడుగు. ఇప్పటివరకు హైదరాబాద్లోని నిమ్స్ వంటి సంస్థలకే పరిమితమైన బ్రేకియల్ ప్లెక్సస్ వంటి అత్యంత క్లిష్టమైన మెడ నరముల శస్త్ర చికిత్సను మా కెల్విన్ హాస్పిటల్లో విజయవంతంగా నిర్వహించడం గర్వకారణం. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, అనుభవజ్ఞులైన వైద్య బృందం, రోగి కేంద్రిత సేవలే మా విజయానికి మూలం. సామాన్య ప్రజలకు భారంగా మారకుండా, తక్కువ వ్యయంతో సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలను జిల్లా కేంద్రంలోనే అందించడమే మా లక్ష్యం. భవిష్యత్తులో కూడా ఇలాంటి అరుదైన, క్లిష్టమైన శస్త్ర చికిత్సలను కరీంనగర్లోనే అందుబాటులోకి తీసుకొచ్చి, ప్రజలు మెరుగైన వైద్యం కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా చేస్తాం."

## అన్నదాతలను కడుపులో పెట్టుకొని కాపాడుకుంటాం.

- చొప్పదండి నియోజకవర్గం వాటర్ హబ్ గా తీర్చిదిద్దుతాను.
- చివరి మడి వరకు సాగునీరు అందించి పంటలు కాపాడుకుంటాం.
- జనవరి మాసంలోనే పంటలకు సాగునీరు విడుదల
- నారాయణపూర్ రిజర్వాయర్ నిర్వాసితులను అన్ని రకాలుగా ఆదుకుంటాం.

గంగాధర జనవరి 24(ప్రజా జ్యోతి)


చొప్పదండి నియోజకవర్గం లోని రైతులకు ఏ కష్టం రాకుండా కడుపులో పెట్టి కాపాడుకుంటామని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు నుండి గంగాధర మండలం నారాయణపూర్ రిజర్వాయర్ కు శనివారం నీటిని విడుదల చేయడంతో కాంగ్రెస్ నాయకులతో కలిసి రిజర్వాయర్ పంపుల వద్ద ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రత్యేక పూజలు చేసి గోదావరి జలాలకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యం మాట్లాడుతూ.. చొప్పదండి నియోజకవర్గంలో చివరి మడి వరకు సాగునీరు అందించి పంటలు ఎండిపోకుండా కాపాడుకుంటామని భరోసా ఇచ్చారు. రైతులు కోరకముందే వారి అవసరాన్ని దృష్టిలో పెట్టుకొని జనవరి మాసంలోనే సాగు నీటిని విడుదల చేయించినట్లు తెలిపారు. గత బిఆర్ఎస్ పాలనలో పంటలకు నీళ్లు అందించాలని ధర్నాలు, రాస్తారోకాలు చేస్తే అక్రమ కేసులు పెట్టి, అర్ధరాత్రి అరెస్టులు చేశారని గుర్తు చేశారు. రైతులకు నీళ్లు ఇవ్వకుండా అరిగోస పెట్టారని





గుర్తు చేశారు. మార్చి నెల కంటే ముందు నీళ్లు విడుదల చేసిన పరిస్థితి ఆనాడు లేదని ఎద్దేవా చేశారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత రెండేళ్లలో జనవరి మాసంలోనే ముందస్తుగా సాగునీటిని విడుదల చేయించినట్లు తెలిపారు. చొప్పదండి నియోజకవర్గాన్ని వాటర్ హబ్ గా మార్చుతామని స్పష్టం చేశారు. నారాయణపూర్ రిజర్వాయర్ నిర్వాసితులను అన్ని రకాలుగా ఆదుకుంటామన్నారు. ఇప్పటికే రూ లో. 23.50 కోట్లు మంజూరు చేయించినట్లు. రానున్న రోజుల్లో 20 కోట్లు మంజూరు చేయించనున్నట్లు తెలిపారు. సంబంధిత భూసేకరణ పనులను వేగవంతం చేయించి నిర్వాసితులకు పరిహారం అందించడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. తాను కోరగానే ఎల్లంపల్లి ప్రాజెక్టు నుండి నారాయణపూర్ రిజర్వాయర్కు వారి జలాలను విడుదల చేయించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో మాజీ చైర్మన్ వెలిచాల తీర్మల్ రావు , సర్పంచ్లు సంఘం మండల అధ్యక్షుడు ముద్దం నగేష్, సర్పంచ్లు దీకొండ బాబ లక్ష్మి మధు,ఎడవెల్లి శశిధర్ రెడ్డి, వేముల భాస్కర్, పడాల రాజన్న, రేండ్ల శ్రీనివాస్,బారరాజు ప్రభాకర్ రెడ్డి, బాస వేణి శ్రీనివాస్, బిర్ల ఆనంద్, తిరుపతి, నాయకులు దుబ్బాసి బుచ్చయ్య,సాగి అజయ్ రావు, బుర్గు గంగన్న రోమాల రమేష్ మరియు రైతులు పాల్గొన్నారు.

## ఐపీఎస్ అధికారిణి శేషాద్రిని రెడ్డి ఆదర్శ వివాహం



వేములవాడ, జనవరి, 24:(ప్రజాజ్యోతి).
వేములవాడ లో పనిచేసి బదిలీ పై,హైదరాబాద్,వెళ్లిన ఏ.ఎస్పీ, శేషాద్రినిరెడ్డి, వివాహం,ఎలాంటి ఆడంబరం లేకుండాయాదా ద్రిభువనగిరి, జిల్లాచౌటుప్పల్,సబ్,రిజిస్టర్,కార్యాలయంలోవివాహంచేసుకొన్నారు... చౌటుప్పల్ మండలం లింగారెడ్డి గూడెంకి చెందిన యువ ఐపీఎస్ అధికారినిశేషాద్రినిరెడ్డి,కడపజిల్లాకుచెందినఐఏఎస్అధికారిశ్రీకాంత్ రెడ్డి.కుత్బుల్లాపూర్,డీ.సీ.పీ,గాఉన్న,శేషాద్రినిరెడ్డి,ఐ.ఏ.ఎస్,ట్రైనింగ్,లోఉన్న శ్రీకాంత్ రెడ్డి,వివాహాని హాజరై,పలువురు,ఉన్నతాధికారులు,కుటుంబసభ్యులు,శేషాద్రినిరెడ్డిదంపతులునుఆశీర్వాదించారు...

## పేదవారి ఆత్మగౌరవ ప్రతీక ఇందిరమ్మ ఇల్లు

- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- మోడల్ ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

కోనరావుపేట:జనవరి.24(ప్రజాజ్యోతి)
పేదవారి ఆత్మగౌరవ ప్రతీక ఇందిరమ్మ ఇల్లు అని రాష్ట్ర ప్రభుత్వ విప్



ఆది శ్రీనివాస్ అన్నారు..శనివారం కోనరావుపేట మండలం కనగర్తి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు గృహ ప్రవేశంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ప్రజా సంక్షేమం ధ్యేయంగా ముందుకు పోతుందని అన్నారు.. ఇప్పటికే నిర్మాణలు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు.. ఇందిరమ్మ ఇల్లు కట్టుకున్న వారు సంతోషంగా తాము పదిలంగా అల్లుకున్న ఇందిరమ్మ ఇల్లు అనీ ఆనందంతో అంటున్నారని విప్ పేర్కొన్నారు.ప్రజా ప్రభుత్వంలో పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని, ఆనాడు చేసినట్లుగా నేడూ గృహ ప్రవేశ సమయంలొ నూతన వస్త్రాలు పెట్టడం జరిగిందని గుర్తు చేశారు కొనరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య , కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి , మండల అధ్యక్షులు ఫిరోజ్ పాషా ,సర్పంచ్ మల్యాల స్వామి దాస్ , ఉపసర్పంచ్ శేఖర్ , తహసిల్దార్ వరలక్ష్మి ,ఎంపీడీవో స్నిగ్ధ , తదితరులు పాల్గొన్నారు

# గ్రామ అభివృద్దే మా లక్ష్యం

## – గేటు కారేపల్లి సర్పంచ్, ఉప సర్పంచ్



**కారేపల్లి, జనవరి 24, ప్రజా జ్యోతి:** మాకు మా గ్రామ అభివృద్ధి ప్రధాన లక్ష్యమని గేటు కారేపల్లి సర్పంచ్ పూసం ఎల్లయ్య, ఉపసర్పంచ్ కందుల శ్రీనివాసులు అన్నారు. సింగరేణి మండల పరిధిలోని గేట్ కారేపల్లి గ్రామపంచాయతీ లోని అంతర్గత రోడ్ల వెంట చెత్త, పిచ్చి మొక్కలు పెరిగి ప్రజలకు దుర్గంధం కలుగుతుంది, పిచ్చి మొక్కల వలన దోమలు తయారవుతున్నాయని గ్రహించి శనివారం గ్రామ మల్టీపర్పస్ వర్కర్లతో పాటు సర్పంచ్ ఉప సర్పంచ్లు చెత్తను తొలగించి, పిచ్చి మొక్కలను పీకేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో అంతర్గత రోడ్లను శుభ్రం చేసే సందర్భంలో గ్రామంలో ఉన్న మల్టీపర్పస్ వర్కర్లకు సమయం సరిపోక గ్రామ అంతర్గత రోడ్లు శుభ్రం కావడం లేదు, అందుకు మేము సైతం అనే భావంతో గ్రామాన్ని శుభ్రంగా ఉంచాలని భావంతో మేము కూడా చెత్తను తొలగించి, పిచ్చి మొక్కలను పీకేసాము. గ్రామస్తులు కూడా అందరూ వారి వారి ఇంటి పరిసరాలలో చెత్త వేయకుండా గ్రామపంచాయతీ ట్రాక్టర్ లోనే వేయాలి. పిచ్చి మొక్కలను వారి ఇంటి పరిసరాలలో తీసివేసి ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకొని ఆరోగ్యంగా ఉండాలని వారు కోరారు.

### అన్న ప్రసన్న
# వేడుకకు హాజరైన మండల జర్నలిస్టులు



**కారేపల్లి, జనవరి 24, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల రెవెన్యూ కార్యాలయంలో డేటా ఎంట్రీ ఆపరేటర్లుగా పనిచేస్తున్న చీమల చంద్రశేఖర్ మమతల కుమార్తె ఓస్విజ్ఞ కి అన్నప్రాసన కార్యక్రమాన్ని శనివారం వారి స్వగ్రామమైన చీ మల వారి గూడెంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల మీడియా మిత్రులు, రాజకీయ ప్రముఖులు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు భీమవరం శ్రీనివాసరావు, మండల మీడియా మిత్రులు, మండల నాయకులు పెద్ద బోయిన ఉమాశంకర్, రావూరి శ్రీనివాసరావులు తదితరులు హాజరై చిన్నారని ఆశీర్వదించారు.

### పూర్వ విద్యార్థులు దాతల సహాయంతో
# యూనిఫామ్, నోట్ బుక్స్ పంపిణీ



**రఘునాథపాలెం న్యూస్, ప్రజా జ్యోతి** రఘునాథ పాలెం మండలం లోని కొర్లబోడు తండా పాఠశాలలో గౌరవ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ భూక్యా స్వాతి,అధ్యక్షతన విద్యార్థులకు ఉచిత యూనిఫామ్ తో పాటు తండా గ్రామ పూర్వ విద్యార్థులు తల్లితండ్రుల సహకారంతో స్పోర్ట్స్, యూనిఫామ్,నోట్ బుక్స్ ప్లేట్స్ దాతల సహాయంతో పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌరవ ఉపాధ్యాయులు గ్రామ సర్పంచ్ శ్రీ భూక్యా చిన్నయ్య, ఉప సర్పంచ్ బిమ్లా , ఈర్లపూడి భూక్యా పుల్ చంద్ గ్రామ కార్యదర్శి రూప దేవి,అంగన్వాడి టీచర్ రమా, దాతలు భూక్యా కృష్ణ, భూక్యా శంకర్,పాల్గొన్నారు

### వైరా పురపాలక ఎన్నికల్లో
# సీపీఎం శ్రేణులు సైనికుల్లా పనిచేయాలి: పోతినేని



**ఖమ్మం వైరా: ప్రజా జ్యోతి** రాబోవు వైరా పురపాలక ఎన్నికల్లో సిపిఎం శ్రేణులు సైనికులులగా పనిచేయాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతినేని సుదర్శన అన్నారు. శనివారం బోడెపుడి భవన్లో మచ్చ మని అధ్యక్షతన జరిగిన వైరా పట్టణ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడే సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు. మున్సిపాలిటీలో జరిగిన అవినీతికి వ్యతిరేకంగా నికార్సుగా నిలబడి పోరాడిన పార్టీ సిపిఎం అని ఆయన అన్నారు మున్సిపాలిటీ అభివృద్ధి కోసం సమస్యల పరిష్కారం కోసం పోరాడుతూ ప్రజల్లో మిళితమైన సిపిఎం ని ఆదరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం, జిల్లా కమిటీ సభ్యులు శంకర సుధాకర్, వైరా పట్టణ కార్యదర్శి చలపతిరావు నాయకులు వెంకటేశ్వరరావు పైడిపల్లి సాంబశివరావు సంక్రాంతి నరసయ్య బొంత్ సమత గుడిగట్ల మోహన్రావు కొంగర సుధాకర్ హనుమాన్ రామారావు షేక్ నాగులపాషా తోట కృష్ణవేణి రవి తదితరులు పాల్గొన్నారు.

### భీమ్ వారియర్స్ క్యాలెండర్
# ఆవిష్కరణ చేసిన తంబూరి దయాకర్



**ఖమ్మం వైరా జనవరి 24 ప్రజా జ్యోతి** తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఇంఛార్జి తంబూరు దయాకర్ శనివారం భీమ్ వారియర్స్ క్యాలెండర్స్ ఆవిష్కరించారు. అనంతరం దయాకర్ రెడ్డి మాట్లాడుతూ.. భీమ్ వారియర్స్ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమాలు అభినందనీయమన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని అన్నారు. అంబేద్కర్ ఆశయ సాధనలో యువత పనిచేయటం మంచి ఆదర్శనీయమని నారపోగు ఉదయ్ టీముని అభినందించారు. ఈ కార్యక్రమంలో భీమ్ వారియర్స్ అధ్యక్షులు నారపోగు ఉదయ్, ఉపాధ్యక్షులు యంగల వెంకటెష్, ప్రధాన కార్యదర్శి పృథ్వీ, నాయకులు మందుల మురళి, రామక్రిష్ణ, రవి, నాంగెదర్, బందెల కిరణ్, తేజవత్ కిషన్, గుగులోత్ ప్రవీణ్ కుమార్, భీమ్ వారియర్స్ సభ్యులు పాల్గొన్నారు.

# విద్యార్థినిలు అపరిచితుల పట్ల జాగ్రత్తగా ఉండాలి






**ఇల్లందు, జనవరి 24, ప్రజాజ్యోతి:** విద్యార్థినిలు అపరిచితుల పట్ల జాగ్రత్తగా ఉండాలని ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని ఎస్టి ఆశ్రమ హై స్కూల్ లో జాతీయ బాలికల దినోత్సవం అని పురస్కరించుకొని న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ విద్యార్థులు చదువులో పోటీపడి ఉపాధి సాధించి తల్లిదండ్రులకు ఉన్న ఊరికి దేశానికి మంచి పేరు తేవాలని సూచించారు. కొన్ని ప్రాంతాల్లో విద్యార్థులపై లైంగిక వేధింపులకు పాల్పడుతున్నారని, విద్యార్థులపై లైంగిక వేధింపులకు పాల్పడితే చాలా కఠినమైన శిక్షలకు గురి అవుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కాంపల్లి ఉమామహేశ్వరరావు, న్యాయవాది వీరేందర్, పాఠశాల హెచ్ఎం సుజాత, ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ వైద్యుల జిల్లా మహాసభను జయప్రదం చేయాలి

## – గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా నాయకులు పిట్టల, అనంతారపు



**కారేపల్లి,జనవరి 24, ప్రజాజ్యోతి :** గ్రామీణ వైద్యులకు ప్యారా మెడికల్ బోర్డ్ ద్వారా మధ్యలో ఆగిన శిక్షణను తిరిగి ప్రారంభించాలని గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పిట్టల నాగేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతా రపు వెంకటాచార్యులు ప్రభుత్వాన్ని కోరారు. సింగరేణి మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నేడు ఆదివారం ఖమ్మం నగరంలో సంఘ 24వ మహాసభ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సభకు జిల్లా మంత్రులు,శాసన సభ్యులు,రెండు జిల్లాల వైద్య శాఖ అధికారులు హాజర్ కానున్నట్లు పేర్కొన్నారు. ఉమ్మడి ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాలకు చెందిన గ్రామీణ వైద్యులు అంతా సమయ పాలన పాటించి భారీగా తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కొత్త గ్రామీణ వైద్యులకు అవకాశం కల్పించాలని,శిక్షణ పూర్తి అయిన వారికి సర్టిఫికేట్స్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. గ్రామీణ వైద్యులకు శిక్షణ నిర్వహించడానికి ప్రభుత్వం వెంటనే బడ్జెట్ విడుదల చేయాలన్నారు. గ్రామీణ వైద్యులు ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని సూచించారు. గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం సభ్యత్వం కలిగి,గుర్తింపు కార్డు వున్నవారి సమస్యలు మాత్రమే పరిష్కరించబడునన్నారు. గ్రామీణ వైద్యులకు డబల్ బెడ్ రూమ్ ఇల్లు ప్రభుత్వం కట్టించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా గ్రామీణ వైద్యులకు చట్టభద్రత కల్పించి ప్రభుత్వ వైద్య పథకాలలో భాగస్వాములను చేయాలన్నారు. గ్రామాలలో రాష్ట్ర ప్రభుత్వం,ప్రతి వెయ్యి మందికి ఒక గ్రామీణ వైద్యుడిని నియమించి గౌరవ వేతనం ఇవ్వాలన్నారు. గ్రామీణ వైద్యులపై తెలంగాణ మెడికల్ కౌన్సిల్ దాడులను వెంటనే నిలిపివేయాలనీ, గ్రామీణ వైద్యులపై పెట్టిన కేసులను తెలంగాణ మెడికల్ కౌన్సిల్ వారు బేషరతుగా విరమించుకోవాలన్నారు. తెలంగాణ హెల్త్ మినిస్టర్ రాజనరసింహ ఇటీవల శాసన మండలిలో మాట్లాడుతూ గ్రామీణ వైద్యులకు శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్ ఇస్తామని హామీ ఇచ్చారని అదే మాటమీద కట్టుబడి వుండాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సింగరేణి మండల అధ్యక్షుడు వీరయ్య చౌదరి, ఉపాధ్యక్షుడు సైదులు, ఆర్ఎంపీలు రఘు,నారాపోగు సుధర్శన్,గరిడేపల్లి వెంకటరామయ్య తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి చేసేదే కాంగ్రెస్ ప్రభుత్వం







- కాంగ్రెస్ పార్టీ వైపే ప్రజలు
- ఇల్లందులో ఎమ్మెల్యే ముమ్మర ప్రచారం
- కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి

**ఇల్లందు, జనవరి 24, ప్రజాజ్యోతి:** ప్రజల ఆశీర్వాదాలతో నెలకొన్న ప్రజా ప్రభుత్వంలోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. శనివారం ఇల్లందు మున్సిపల్ పరిధిలోని 11, 14, 16, 17, 19 వార్డులలో రూ. 1.73 కోట్ల నిధులతో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేసే అభివృద్ధి వల్లనే ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపే ఉన్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వ మాదిరిగా మాటలతో కాలయాపన చేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికి సాధ్యం కాదని తెలిపారు. అనంతరం ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని 8, 9 వార్డులలో మున్సిపల్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ప్రతి ఒక్కరిని కలుస్తూ రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రజా ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే ఇల్లందు మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తాయని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అర్హులైన వారందరికి ఇందిరమ్మ ఇండ్లను మరో మూడు విడతలుగా ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, మున్సిపల్ కమిషనర్, మాజీ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, మాజీ వైస్ చైర్మన్లు పులిగళ్ళ మాధవరావు, జానీ పాషా, సీనియర్ నాయకులు మడుగు సాంబమూర్తి, భోళ్ల సూర్యం, మండల రాము, జానీ, సర్పంచులు పాయం స్వాతి, పాయం లలిత, అరేం ప్రియాంక, వల్లాల మంగమ్మ, మాజీ కౌన్సిలర్ పత్తి స్వప్న, నాయకులు గోచికొండ శ్రీదేవి, గాలిపల్లి స్వరూప, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జాతీయ బాలికల దినోత్సవం ఘనంగా నిర్వహణ

## బాలికల విద్యతోనే సమాజాభివృద్ధి: ఎంఈఓ ఉండేటి ఆనందకుమార్



**అన్నపురెడ్డిపల్లి, జనవరి 24,ప్రజాజ్యోతి:** అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో గల మండల విద్యా వనరుల కేంద్రం నందు జాతీయ బాలికల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండల విద్యాశాఖాధికారి ఎంఈఓ ఉండేటి ఆనందకుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలల విద్యార్థులు ఈ పోటీలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. పడాల చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు షబానా, షకీల్ లు విద్యార్థులకు బహుమతులు, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ ఉండేటి ఆనందకుమార్ మాట్లాడుతూ బాలికలు బాగా చదువుకొని అన్ని రంగాలలో రాణించాలని సూచించారు. బాలికల విద్యతోనే కుటుంబం, సమాజం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. విద్యతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం కూడా పెంపొందించుకోవాలని విద్యార్థినులకు



సూచించారు. పోటీల అనంతరం బాలికల సమస్యలు, వాటిని ఎలా అధిగమించాలి అనే అంశంపై షబానా అవగాహన కల్పించారు. బాలికలు ధైర్యంగా తమ సమస్యలను తెలియజేస్తూ, లక్ష్యాన్ని నిర్దేశించుకొని ముందుకు సాగాలని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ప్రతిభను వెలికి తీయడంతో పాటు నాయకత్వ లక్షణాలు పెంపొందిస్తాయని ఉపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎ. వెంకటేశ్వర్లు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, మండల విద్యా వనరుల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### బాబాసాహెబ్ అంబేద్కర్
# చిత్రపటంతోనే గణతంత్ర దినోత్సవ వేడుకలు జరపాలి

## పినపాక తాసీల్దార్‌కు వినతిపత్రం



**పినపాక,జనవరి 24(ప్రజాజ్యోతి):** భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటంతోనే గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండల తాసిల్దార్‌కు బహుజన ఉద్యమ నాయకులు వినతిపత్రం అందజేశారు. గణతంత్ర దినోత్సవం రోజున ప్రతి గ్రామంలో, ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో, ముఖ్యంగా నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాల్లో అంబేద్కర్ చిత్రపటాన్ని తప్పనిసరిగా ఏర్పాటు చేసి జాతీయ పతాకావిష్కరణ చేయాలని వారు కోరారు. సోంపల్లి తిరుపతి ఆధ్వర్యంలో అంబేద్కర్ సేవాసమితి, ఎస్సీ--ఎస్టీ--బీసీ--మైనార్టీ రాజ్యాధికార సమితి, షెడ్యూల్ కులాల హక్కుల పోరాట సమితి నాయకులు ఎమ్మార్వో కార్యాలయంలో తహసీల్దార్ గోపాల కృష్ణ కు వినతిపత్రం సమర్పించారు. అంబేద్కర్ లేకపోతే సమాన హక్కులు, రాజ్యాంగ విలువలు సాధ్యమయ్యేవి కావని నాయకులు తెలిపారు. ఈ అంశాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తాసిల్దార్ హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోడిరెక్కల సంతోష్, ఇనుముల వెంకటేశ్వలు, ఎద్దు రాము, కోడిరెక్కల ప్రవీణ్, గంట ఎర్రయ్య, రాధమళ్ళసాంబ శివరావు తదితరులు పాల్గొన్నారు.

# వద్దిరాజు జన్మదిన వేడుకలు









**ఇల్లందు, జనవరి 24, ప్రజాజ్యోతి:** బిఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ నాయకుడు, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని తెలంగాణ తల్లి సెంటర్ లో బిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక సభ్యుడు, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి జన్మదిన కేక్ ను కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఇల్లెందు ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు, బ్రెడ్ లను పంపిణీ చేశారు. అనంతరం జెకె కాలనీలోని బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో వద్దిరాజు రవిచంద్ర స్వయంగా వచ్చి జన్మదిన కేక్ ను కట్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి, బానోత్ హరిసింగ్ నాయక్, నాయకులు భూక్యా దళ్ సింగ్ నాయక్, లక్కినేని సురేందర్, సిలివేరు సత్యనారాయణ, పట్టణ అధ్యక్షుడు జబ్బార్, మాజీ కౌన్సిలర్లు జెకె శ్రీనివాస్, కటకం పద్మావతి, కడకంచి పద్మ, తోట లలిత శారదా, పాబోలు స్వాతి, యలమందల వీణ, సామల మాధవి, సంద బిందు, చీమల సుజాత, నాయకులు ఎస్. రంగనాథ్, ఎండి జబ్బార్, శీలం రమేష్ బావ్ సింగ్ నాయక్, అబ్దుల్ నబీ, వీరస్వామి, రవితేజ, మణి కిరణ్, ప్రవీణ్, రమేష్ శ్రీకాంత్, ఉపేందర్, లలిత్ పాసి, రాంలాల్ పాసి, సునీల్, ఇమ్రాన్, పరికపల్లి రవి, లాల్ సింగ్, సుదర్శన్, నెమలి ధనలక్ష్మి, బీబీ, మదర్బి, నూరి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నైనీ బ్లాక్ టెండర్లపై విచారణ

**మొదటిపేజీ తరువాయి..**

గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు ఇద్దరు సభ్యుల సాంకేతిక కమిటీ సింగరేణి భవనానికి చేరుకుని విచారణను ప్రారంభించింది. సీఎస్ఆర్ నిధుల వినియోగం, టెండర్ నిబంధనలు వంటి అంశాలపై కేంద్ర బృందం ఆరా తీస్తోంది. సింగరేణి సీఎండీ కృష్ణ భాస్కర్ వద్ద ఈ బృందం వివరాలు సేకరిస్తోంది. శుక్రవారం రాత్రి 7 గంటలపాటు విచారణ జరిపింది. నేడు మరోసారి విచారణ చేపట్టిన బృందం వచ్చే సోమవారం తన నివేదికను కేంద్రానికి సమర్పించనుంది. కాగా.. నైనీ బొగ్గు గని టెండర్ నోటిఫికేషన్‌లో సైట్ విజిట్ సర్టిఫికేట్ నిబంధన సరికాదని, అక్రమాలకు దారి తీస్తుందని ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో టెండర్లను రద్దు చేయాలని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశించిన విషయం తెలిసిందే. అలాగే నైనీ బొగ్గు బ్లాక్ టెండర్లలో అవినీతి ఆరోపణలపై స్పందించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి.. సమగ్ర విచారణకు సాంకేతిక కమిటీని ఏర్పాటు చేశారు. ఇద్దరు సభ్యులతో కూడిన కేంద్ర బొగ్గు శాఖ అధికారుల బృందంతో కమిటీ ఏర్పాటైంది. బొగ్గు శాఖ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ చేతనా శుక్లా, బొగ్గు శాఖ టెక్నికల్ డైరెక్టర్ మారపల్లి వెంకటేశ్వర్లు ఈ బృందంలో సభ్యులుగా ఉన్నారు. ఈ బృందం సింగరేణిలో పర్యటించి.. నైనీ కోల్ బ్లాక్ టెండర్ రద్దుకు గల కారణాలపై విచారణ జరిపి, ఆ నివేదికను మూడు రోజుల్లో అందజేయాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసింది.

## దేశవ్యాప్తంగా 18వ రోజ్‌గార్ మేళా

**మొదటిపేజీ తరువాయి..**

అనేక సౌలభ్య చర్యలు తీసుకున్నందు వల్ల ఇది సాధ్యమైందని వివరించారు. బీఎస్ఎఫ్ మహిళా దళాలు సరిహద్దుల్లో జీరో లైన్



వద్ద ఉద్యోగాలు చేస్తున్నాయని, రిపబ్లిక్ డే పరేడ్‌లో సీఆర్‌పీఎఫ్ పురుష దళానికి మహిళా అసిస్టెంట్ కమాండెంట్ నాయకత్వం వహిస్తుందని ఆయన పేర్కొన్నారు. రోజ్‌గార్ మేళా కార్యక్రమం ద్వారా యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం, ప్రభుత్వ నిబద్ధతను చాటి చెబుతోందని మోదీ పేర్కొన్నారు. ఈ మేళాల ద్వారా ఇప్పటివరకూ 11 లక్షలకు పైగా నియామక పత్రాలు విడుదల చేశారు. వివిధ మంత్రిత్వ శాఖలు.. హోం వ్యవహారాలు, ఆరోగ్యం, ఆర్థిక సేవలు, ఉన్నత విద్య విభాగాలతోపాటు ఇతర శాఖల్లో ఈ నియామకాలు జరిగాయి. దేశవ్యాప్తంగా ఉన్న యువత ఈ కార్యక్రమంలో పాల్గొని ఉద్యోగ నియామక పత్రాలు స్వీకరించారు.

## గణతంత్ర వేడుకల్లో తెలంగాణ ప్రత్యేకత

**మొదటిపేజీ తరువాయి..**

విన్యాసానికి చోటు దక్కింది. ఈ ప్రదర్శన కోసం సౌత్ సెంట్రల్ జోన్ కల్చరల్ సెంటర్ నుంచి ప్రఖ్యాత ఒగ్గు డోలు కళాకారుడు డాక్టర్ ఒగ్గు రవి బృందానికి ఆహ్వానం అందింది. దీంతో ఒగ్గు రవి నేతృత్వంలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన 30 మంది కళాకారులు ఈనెల 8నే ఢిల్లీకి చేరుకున్నారు. ఎముకలు కొరికే చలిలో దాదాపు 15 రోజులుగా కర్తవ్యపథ్ పై ప్రాక్టీస్ చేస్తున్నారు. సుమారు వంద మంది కళాకారులు దేశంలోని వివిధ కళారూపాలతో కలిపి, ఏక్ భారత్ అనే కాన్సెప్ట్ తో కళారూపాన్ని ప్రదర్శించనున్నారు. త్రివిధ దళాలు, పారా మిలటరీ బలగాలు, ఢిల్లీ పోలీస్ కంటింజెట్లకు ఏమాత్రం తీసిపోకుండా, కేవలం తెలుగు రాష్ట్రాలకు చెందిన ఎన్‌సిసి విద్యార్థులు ఈసారి కవాతు చేయబోతున్నారు. ఎపి, తెలంగాణ నుంచి మొత్తం 133 మంది పాల్గొంటున్నారు. ఈ టీంను కవాడీగూడకు చెందిన బీటెక్ మూడో ఏడాది విద్యార్థి భరత్ లీడ్ చేయబోతున్నాడు. డిసెంబర్ 27 న ఢిల్లీ వచ్చిన ఈ టీం దాదాపు నెల రోజులుగా కర్తవ్య పథ్ పై కవాతు చేస్తోంది. భారత గణతంత్ర దినోత్సవాల్లో తొలిసారిగా భారతీయ సినిమా అపూర్వమైన రీతిలో జాతీయ దృష్టిని ఆకర్షించనుంది. ప్రముఖ చలనచిత్ర దర్శకుడు సంజయ్ లీలా భన్సాలీ కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ కోసం సినీ శకటాన్ని రూపొందించారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే జాతీయ ఉత్సవాల్లో ప్రముఖ సినీ దర్శకుడు ఈ ప్రత్యేక సినీ శకటానికి ప్రాతినిధ్యం వహించడం విశేషం. 'భారత్ గాథ' అనే భావనతో తీసుకువస్తున్న ఈ శకటానికి కొత్తగా స్వరపరిచిన, ప్రముఖ గాయని శ్రేయా ఘోషల్ ఆలపించిన పాట తోడవుతుంది. జీవన సాంస్కృతిక కథనంగా సినిమా పట్ల భన్సాలీ దార్శనికతకు ఇదొక తార్కాణంగా నిలుస్తుంది.

# నిరుపేదలందరికీ సొంత ఇల్లు కలను నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం

### రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, జనవరి 24.
ప్రతి పేదవానికి మేలు జరగాలనే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని రాష్ట్ర వ్యవసాయ, చేనేత, సహకార, జౌళి, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు తెలిపారు. శుక్రవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని డా బిఆర్ అంబేద్కర్ కూడలిలో 6 కోట్లతో చేపట్టనున్న కూడళ్ళ అభివృద్ధి, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం భారత్ ఫంక్షన్ హాలులో మున్సిపల్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీ, వడ్డీలేని రుణాలు, చేనేత రుణాలు మాఫీ ఉత్తర్వులను అందచేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ ఇల్లు లేని ప్రతి నిరుపేదకు సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇళ్ల చొప్పున కేటాయించామని తెలిపారు. గత ప్రభుత్వ పాలనలో 10 సంవత్సరాల పాటు పేదలకు ఇళ్లు ఇవ్వలేదని స్పష్టం చేశారు. ఆర్థిక ఇబ్బందులు





ఉన్నప్పటికీ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో ఎక్కడా వెనుకడుగు వేయలేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 25 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు మహిళా సంఘాలకు పంపిణీ చేశామని, చేనేత కార్మికులకు రుణమాఫీ చేసిన ఘనత ఈ ప్రభుత్వానిదేనని తెలిపారు. పేదలకు సన్నబియ్యం అందిస్తున్న ఏకైక రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణేనని, రూ.13 వేల కోట్లతో ఈ పథకం అమలవుతోందన్నారు. రైతులకు సన్న ధాన్యానికి క్వింటాలుకు రూ.500 బోనస్ ఇస్తూ ఇప్పటివరకు రూ.3,000 కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేశామని అన్నారు. మహిళలు రుణాలను సద్వినియోగం చేసుకుని నిక్కచ్చిగా చెల్లిస్తున్నారని అభినందించారు. పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి డా కడియం కావ్య మాట్లాడుతూ, గోదాములకు శంకుస్థాపన చేయడం సంతోషకరమని, రైతులు పండించిన ధాన్యాన్ని భద్రపరిచేందుకు ప్రభుత్వం గోదాములు మంజూరు చేసిందన్నారు. భూపాలపల్లి అభివృద్ధికి రోడ్లు, రైల్వే, ఆలయాలు, విద్యాసంస్థల అభివృద్ధికి కృషి చేస్తున్నామని చెప్పారు.శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ భూపాలపల్లి మున్సిపాలిటీలోని 30 వార్డుల్లో అర్హులైన ప్రతి నిరుపేదకు ఇళ్లు మంజూరు చేస్తామని తెలిపారు. చిరు వ్యాపారుల కోసం షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి రూ.6 కోట్లతో శంకుస్థాపన చేశామని, భూపాలపల్లి బైపాస్ రోడ్డుకు రూ.500 కోట్లు, భూపాలపల్లి నుండి గుడెప్పాడు వరకు నాలుగు లైన్ల రోడ్డుకు రూ.664 కోట్లు మంజూరు అయ్యాయని వెల్లడించారు. విద్యాభివృద్ధి కోసం రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ భూపాలపల్లి మున్సిపాలిటీలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరైన లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఇళ్లు మంజూరైన వారు వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించాలని, ప్రతి సోమవారం పురోగతి సమీక్ష చేస్తామని తెలిపారు. అవసరమైతే మహిళా సంఘాల ద్వారా రూ.లక్ష రుణ సదుపాయం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ సంకీర్త్, రాష్ట్ర వేర్ కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, గ్రంధాలయ సంస్థ చైర్మన్ రాజబాబు, చిట్యాల.మార్కెట్ కమిటి చైర్మన్ శ్రీదేవి, ఆర్డీవో హరికృష్ణ, డీఆర్‌డీఓ బాలకృష్ణ, మున్సిపల్ కమిషనర్ జోన,మెప్మా పి.డి రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# నీ ఇంటి స్థలం కోసమే నా పోరాటం

**టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా అధ్యక్షులు సంతోష్ చక్రవర్తి**

**ఇండ్ల జాగాల ఉద్యమం లో సంఘాలన్నీ కలిసి రావాలి**

**గణతంత్ర వేడుక దినోత్సవ సన్నాహక సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షుడు**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:
జర్నలిస్టుల ఇంటి జాగా సాధించే వరకు తమ ఉద్యమం ఆగదని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) ఖమ్మం జిల్లా అధ్యక్షులు సంతోష్ చక్రవర్తి స్పష్టం చేశారు. ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో టిడబ్ల్యూజేఎఫ్ ప్రెస్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ సన్నాహ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ, జర్నలిస్టుల ఐక్యతతోనే హక్కుల సాధన సాధ్యమని అన్నారు. అవసరమైతే ఉద్యమాన్ని జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయికి విస్తరించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.జర్నలిస్టుల ఇంటి జాగాల విషయంలో గత ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరిని ఇకపై సహించేది లేదని ఆయన హెచ్చరించారు. జర్నలిస్టుల



కుటుంబాలకు భద్రత, గౌరవం కల్పించే వరకు టిడబ్ల్యూజేఎఫ్ పోరాటం నిరంతరం కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఖమ్మం ప్రెస్ క్లబ్ నూతన కమిటీకి అదనపు సభ్యుల నియామకం చేపట్టారు.అనంతరం ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంతోటి శ్రీనివాస్ మాట్లాడుతూ, జనవరి 26 ఉదయం 7:45 గంటలకు ప్రెస్ క్లబ్‌లో నిర్వహించనున్న గణతంత్ర దినోత్సవ వేడుకలకు సభ్యులందరూ తప్పనిసరిగా హాజరుకావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టీబీజేఏ జిల్లా అధ్యక్షులు వందనపు సామ్రాట్ గుప్తా,వీడియో గ్రాఫర్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు అమరబోయిన ఉపేందర్, జిల్లా కోశాధికారి అర్వపల్లి నాగేష్, జిల్లా కార్యదర్శి నానబాల రామకృష్ణ,సంయుక్త కార్యదర్శి కుంభం రవికుమార్,టీబీజేఏ జిల్లా కోశాధికారి శ్రీధర్‌తో పాటు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# జనసంద్రమైన జాతర

**మొదటిపేజీ తరువాయి..**

ఈనెల 28–31 తేదీల మధ్య జరుగుతుంది. సమస్త గిరిజనుల సమారాధ్య దేవతలు, కష్టాలు కడతేర్చే కలియుగ దైవాలుగా, ఆపదలో ఉన్నవారిని ఆదుకునే ఆపద్భాందవులుగా, కేవలం తెలంగాణలోనే గాక అఖిల భారతదేశంలోనే వనదేవతలుగా పూజలందుకుంటున్నారీ సమ్మక్క–సారక్క . ఈ జాతర గిరిజన సాంప్రదాయ రీతుల్లో జరుగుతుంది. పొరుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఒడిషా, చత్తీస్‌గఢ్, జార్ఖండ్ రాష్ట్రాల నుండి కూడా లక్షల కొద్దీ తండోపతండాలుగా తరలి వస్తారు. కోడి పందేలు, జూదం, పేకాట, అస్లీల నత్యాలు హోరెత్తించే పందెం రాయుళ్లకు, బెట్టింగ్ బంగారాజులకు, అల్ట్రా కల్చర్ కు భిన్నంగా తెలంగాణ సంస్కతి వైభవాన్ని చాటి చెప్పే విధంగా జాతరలు జరుగుతున్నాయి.
బోనాలు కావచ్చు, బతుకమ్మ కావచ్చు ఇదే ఓవలోకి వస్తాయి. భక్తులకు ఇబ్బంది లేకుండా రూ. 50 కోట్ల నిధులతో స్నాన ఘట్టాలు ఏర్పాటు చేశారు. మహా జాతరకు మరోమూడు రోజుల వ్యవధే ఉంది. ముందస్తు మొక్కులు చెల్లించుకోవడానికి భక్తులు పెద్దఎత్తున మేడారం తరలివస్తున్నారు. మహా జాతరను తలపించేలా ప్రధాన కూడళ్లు, గద్దెలు, జంపన్నవాగు స్నాన ఘట్టాలు, తలనీలాలు సమర్పించే కల్యాణకట్టలు, ఆర్టీసీ బస్టాండ్, పార్కింగ్ స్థలాలు, విడిది చేస్తే అటవీ ప్రాంతాల్లో భక్తజనంతో రద్దీగా మారాయి. 3 లక్షల మందికి పైగా భక్తులు ప్రైవేటు, ఆర్టీసీ వాహనాల్లో తరలివచ్చారు. దీంతో రోడ్లపై వాహనాలు బారులు తీరాయి. సమ్మక్క, సారలమ్మలకు ముందస్తు మొక్కులు చెల్లించుకోవడానికి వచ్చిన భక్తులతో మేడారం పరిసరాలన్నీ జనసంద్రంగా మారాయి. వనదేవతలకు మొక్కుల్లో భాగంగా భక్తులు ముందుగా జంపన్నవాగులో పుణ్యస్నానాలు ఆచరించారు. కల్యాణకట్టలో తలనీలాలు సమర్పించుకున్నారు. అధికారులు ఏర్పాటు చేసిన క్యూలైన్ల ద్వారా ఎత్తు బంగారం(బెల్లం) నెత్తిన మోస్తూ కాలినడకన దేవస్థానంలోని తల్లుల గద్దెలకు చేరుకున్నారు. ఆదివాసీల ఆచార సంప్రదాయాలలో చీరె, సారె, పసుపు, కుంకుమ, పూలు, పండ్లు, కొబ్బరికాయలు, బెల్లం, ఒడిబియ్యం, యాట మొక్కులను చెల్లించుకుని తల్లీ సల్లంగా చూడు.. మహా జాతరకు వస్తాం అని వేడుకున్నారు. సమ్మక్క–సారలమ్మ గద్దెలను మంత్రి పొన్నం ప్రభాకర్ శనివారం దర్శించుకున్నారు. మంత్రి పొన్నం నేరుగా గద్దెలను దర్శించుకుని అమ్మవార్లకు దండం పెట్టుకున్నారు. అమ్మవార్లకు నిలువెత్తు బంగారాన్ని సమర్పించుకున్నారు. భక్తుల రద్దీ నేపథ్యంలో ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఇప్పటికే ప్రభుత్వం అన్ని ఏర్పాట్లూ చేసింది. తాజాగా మేడారం జాతర పరిసరాలకు సంబంధించిన డ్రోన్ దృశ్యాలు విడుదలయ్యాయి.

## బండి, ధర్మపురిలకు కేటీఆర్ లీగల్ నోటీసులు

**మొదటిపేజీ తరువాయి..**

కలిగించే వ్యాఖ్యలు చేసినందుకు సంజయ్, అర్వింద్‌లకు విడివిడిగా లీగల్ నోటీసులు జారీ చేశారు. తన రాజకీయ ప్రతిష్ఠను దెబ్బతీసేలా, ప్రజల్లో తనపై ఉన్న నమ్మకాన్ని సడలించేలా వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణిస్తున్నట్టు కేటీఆర్ తెలిపారు. బాధ్యతాయుతమైన పదవుల్లో ఉండి అడ్డగోలుగా మాట్లాడిన వీరు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఎలాంటి సాక్ష్యాధారాలు లేకుండా కేవలం దురుద్దేశం పూర్వకంగా, రాజకీయాల కోసం దిగజారి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఈ మేరకు బండి సంజయ్, అర్వింద్‌లకు కేటీఆర్ తన న్యాయవాదులతో నోటీసులు పంపించారు. కేటీఆర్ కుటుంబం ఫోన్



ట్యాపింగ్ ద్వారా రూ.వేల కోట్లు సంపాదించిందని, సెలబ్రిటీల ఫోన్లు ట్యాప్ చేశారంటూ ఈనెల 23న నిర్వహించిన ప్రెస్ మీట్‌లో బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు పూర్తిగా అవాస్తవమని కేటీఆర్ పేర్కొన్నారు. ఇప్పటికే బండి సంజయ్‌పై సిటీ సివిల్ కోర్టులో పరువు నష్టం దావా నడుస్తున్నప్పటికీ, మళ్లీ అదే తరహాలో తప్పుడు ఆరోపణలు చేయడం దురుద్దేశపూర్వకమని మండిపడ్డారు. మరోవైపు ఎంపీ ధర్మపురి అర్వింద్‌కు పంపిన నోటీసులో ఆయన చేసిన వ్యక్తిగత దూషణలను తప్పుబట్టారు. డ్రగ్స్ సేవించడం, సరఫరా చేస్తున్నారంటూ అర్వింద్ చేసిన వ్యాఖ్యలు ఆక్షేపణీయమని పేర్కొన్నారు.

## మున్సిపల్ ఎన్నికలకు బీఆర్ఎస్ ఇన్‌ఛార్జ్‌లు

**మొదటిపేజీ తరువాయి..**

వ్యాప్తంగా ప్రతి మున్సిపాలిటీ, కార్పొరేషన్‌ను ఒక సీనియర్ నాయకుడికి ఇన్‌ఛార్జి బాధ్యతలు అప్పగించారు. క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణులను సమన్వయం చేయడం, స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ఎన్నికల వ్యూహాలను రూపొందించడం సమన్వయకర్తల ప్రధాన బాధ్యత అని కేటీఆర్ తెలిపారు. ఎన్నికల పక్రియ ప్రారంభం నుంచి ముగిసే వరకు నిరంతరం ఆయా మున్సిపాలిటీల్లో అందుబాటులో ఉంటారని చెప్పారు. ఎన్నికల్లో అత్యంత కీలకమైన అభ్యర్థుల ఎంపిక పక్రియలో ఇన్‌ఛార్జిలు కీలక పాత్ర పోషిస్తారన్న ఆయన... స్థానిక నాయకత్వంతో చర్చించి, గెలుపు గుర్రాలను గుర్తించి, నివేదికలను ఎప్పటికప్పుడు పార్టీ అధిష్ఠానానికి సమర్పిస్తారని పేర్కొన్నారు. పార్టీ రూపొందించిన ప్రచార కార్యక్రమాలను ప్రజల్లోకి సమర్థంగా తీసుకెళ్లడం, బూత్ లెవల్ ఏజెంట్లను సమన్వయం చేయడం వంటి అంశాలను పర్యవేక్షిస్తారని కేటీఆర్ తెలిపారు. ఎన్నికల సరళి, క్షేత్రస్థాయి పరిస్థితిని ఎప్పటికప్పుడు పార్టీ కేంద్ర కార్యాలయానికి నివేదించేలా ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రజల మద్దతుతో మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.

## నాంపల్లి ఫర్నీచర్ షాపులో అగ్నిప్రమాదం

**మొదటిపేజీ తరువాయి..**

అంతస్తుల వరకు వ్యాపించాయి. దట్టమైన పొగలు పరిసర ప్రాంతాలను కమ్మేయడంతో జనం పరుగులు తీశారు. ప్రమాద సమయంలో భవనంలో ఇద్దరు నుండి నలుగురు పిల్లలు చిక్కుకున్నట్లు వార్తలు రావడంతో ఒక్కసారిగా ఆందోళన నెలకొంది. అయితే, అగ్నిమాపక సిబ్బంది రాకముందే స్థానిక యువకులు సాహసించి భవనంలోకి వెళ్లి పిల్లలను సురక్షితంగా బయటకు తీసుకువచ్చారు. భవనంలోని మిగిలిన కుటుంబాలను , పక్కనే ఉన్న రెసిడెన్షియల్ కాంప్లెక్స్‌లోని నివాసితులను అధికారులు వెంటనే ఖాళీ చేయించారు. మంటలను అదుపు చేసేందుకు నాలుగు ఫైర్ ఇంజన్లు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. అయితే, భవనం ఇరుకైన సందులో



ఉండటం , చుట్టూ సెట్‌బ్యాక్స్ లేకపోవడంతో అగ్నిమాపక యంత్రాలు లోపలికి వెళ్లడానికి వీలు పడలేదు. దీంతో సిబ్బంది పక్కనే ఉన్న భవనాల గోడలపైకి ఎక్కి ప్రాణాలకు తెగించి మంటలను అదుపు చేసే ప్రయత్నం చేశారు. ప్రధాన రహదారిపైనే ఈ ప్రమాదం జరగడంతో నాంపల్లి నుంచి అబిడ్స్ వెళ్లే మార్గంలో భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. పరిస్థితిని గమనించిన ట్రాఫిక్ పోలీసులు వెంటనే వాహనాల రాకపోకలను ఇతర మార్గాల్లోకి మళ్లించారు. గంటల తరబడి శ్రమించిన అనంతరం అగ్నిమాపక సిబ్బంది మంటలను ప్రాథమికంగా అదుపులోకి తీసుకువచ్చారు. ఈ ఘటనలో ఆస్తి నష్టం భారీగానే ఉన్నప్పటికీ, ఎటువంటి ప్రాణనష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. నగరంలోని ఇరుకైన ప్రాంతాల్లో అగ్నిమాపక నిబంధనలు పాటించకపోవడం వల్ల ఇలాంటి ఇబ్బందులు ఎదురవుతున్నాయని అధికారులు అభిప్రాయపడుతున్నారు. సందర్శకులు వాయిదా వేసుకోవాలని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్ సూచించారు. అగ్నిప్రమాదం కారణంగా ఘటనా ప్రాంతంలో ట్రాఫిక్ స్తంభించిందని, ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకుని, సందర్శకులు తమ ఎగ్జిబిషన్ పర్యటనను ఆదివారానికి వాయిదా వేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. నాంపల్లిలో బచ్చా క్రిస్టల్ ఫర్నిచర్ దుకాణంలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. నాలుగు అంతస్తుల భవనంలో ఇద్దరు చిన్నారులతో సహా ఆరుగురు చిక్కుకున్నట్లు సమాచారం . ఫైరిరజన్లు రంగంలోకి దిగి రెస్క్యూ ఆపరేషన్ చేపట్టాయి. అగ్ని ప్రమాదానికి షార్ట్ సర్క్యూట్ కారణమై ఉండొచ్చని అనుమానిస్తున్నారు. గ్రౌండ్ ఫలోర్ నుంచి దట్టమైన పొగలు రావడంతో వారు బయటకు రాలేక పై అంతస్తుల్లోనే ఉండిపోయారు. జేసీబీలు, భారీ క్రేన్ల సహాయంతో భవనం పైభాగంలో ఉన్న వారిని క్షేమంగా బయటకు తీసుకువచ్చేందుకు రెస్క్యూ టీమ్ తీవ్రంగా శ్రమించింది.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967